# ముందుమాట

ఈ కరదీపిక మీ వాహనంలో ఒక ముఖ్యమైన భాగం. మీరు ఈ వాహనాన్ని ఒక క్రొత్త యజమానికి లేదా నడిపేవారికి అమ్మేటప్పుడు లేదా వేరేవిధంగా బదిలీ చేసేటప్పుడు ఇది వాహనంతో పాటు ఉండాలి. మీ క్రొత్త మారుతి సుజుకీని నడిపే ముందు దయచేసి ఈ కరదీపికని చదవండి, ఇంకా అప్పుడప్పుడు ఈ కరదీపికని సమీక్షిస్తుండండి. దీనిలో సురక్షత, నడపటం మరియు నిర్వహణల గురించి ముఖ్యమైన సమాచారం ఉంది. ఈ కరదీపికలో పేర్కొన్న విధంగా నాలుగు ఉచిత తనిఖీ సర్వీసులకు మీరు ఆహ్వానించబడ్డారు. ఈ కరదీపికకి నాలుగు ఉచిత తనిఖీ కూపన్లు జతచేయబడ్డాయి. మీరు మారుతి సుజుకీని సర్వీసు కోసం డీలరు దగ్గరకి తీసుకెళ్ళినప్పుడు ఈ కరదీపికని చూపించండి.

మీ వాహనపు జీవితకాలం పొడిగించటానికి మరియు నిర్వహణా ఖర్చులు తగ్గించటానికి, ఈ కరదీపికలోని "తనిఖీ మరియు నిర్వహణ" విభాగంలో పేర్కొన్న "ఆవర్తిత నిర్వహణ ప్రణాళిక" ప్రకారం క్రమమైన కాలవ్యవధుల్లో నిర్వహణ చేసితీరాలి. ఇబ్బందులు రాకుండా ఉండటానికి మరియు మీకు తగిన సంతృప్తి మరియు సురక్షతలకై ఇది తప్పనిసరి. మీ వాహనపు జీవితకాలం పొడిగించటానికి మరియు సురక్షితంగా నడపగలగటానికి, ఈ కరదీపికలోని "తనిఖీ మరియు నిర్వహణ" విభాగంలో పేర్కొన్న "రోజూ తనిఖీ చేసుకోవలసిన వాటి జాబితా" ప్రకారం రోజువారీ తనిఖీ మరియు సంరక్షణ చేయాలి.

మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ భూమి యొక్క సహజ వనరులను పరిరక్షించటం మరియు కాపాడటాన్ని నమ్ముతుంది.
దానికి అనుగుణంగా మేము ప్రతి వాహన యజమానిని, వారు వాడేసిన ఇంజన్ ఆయిల్, కూలెంట్ ఇంకా ఇతర ద్రవాలు, బ్యాటరీలు మరియు టైర్లు మొదలైనవాటిని తగినవిధంగా రీసైకిల్ చేయటం, తిరిగి అమ్మటం లేదా సరైనపద్ధతిలో పారవేసే విషయాలలో ప్రోత్సహిస్తాము.

**మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్**

**ఈ కరదీపికలోని సమాచారమంతా దీనిని ముద్రించే సమయానికి అందుబాటులో ఉన్న అధునాతన ఉత్పత్తి సమాచారం ఆధారంగా ఇవ్వబడింది. మెరుగుపరచటం లేదా ఇతర మార్పుల వల్ల, ఈ కరదీపికలోని సమాచారం మరియు మీ వాహనానికి మధ్య తేడాలుండవచ్చు. ముందుగా తెలియచేయకుండా ఏసమయంలోనైనా ఉత్పత్తిలో మార్పు చేసే అధికారం మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ వారికి ఉంది. అంతకుముందే నిర్మించిబడిన లేదా అమ్మబడిన వాహనాలకు అదే లేదా అటువంటి మార్పునే చేయమని కోరటానికి అవకాశం లేదు.**

**ఈ వాహనం ఇతర దేశాల ప్రమాణాలు లేదా నిబంధనలకు అనుగుణంగా ఉండకపోవచ్చు. ఈ వాహనాన్ని ఇతర దేశాల్లో రిజిస్టర్ చేయించటానికి ప్రయత్నించే ముందు వర్తించే నిబంధనలన్నింటినీ పరిశీలించి మార్పులు అవసరమైతే చేయించాలి.**

## ముఖ్యమైన విషయం

**హెచ్చరిక / జాగ్రత్త / నోటీసు / గమనిక**
కరదీపికనీ జాగ్రత్తగా చదివి దానిలోని సూచనలను పాటించండి. ప్రత్యేకమైన సమాచారాన్ని నొక్కి చెప్పటానికై గుర్తు ఇంకా **హెచ్చరిక**, **జాగ్రత్త**, **నోటీసు** మరియు గమనిక లు ప్రత్యేక అర్థాలను కలిగిఉన్నాయి. ఇలా ప్రత్యేకార్థాన్నిచ్చే పదాల ద్వారా ప్రత్యేకంగా ఇవ్వబడిన సందేశాల పట్ల ప్రత్యేకంగా దృష్టి పెట్టండి.

**హెచ్చరిక**

**ఇది మరణం లేదా తీవ్రగాయాలయ్యే అవకాశమున్నటువంటి ప్రమాదాన్ని సూచిస్తుంది.**


**జాగ్రత్త**

**చిన్నది లేదా ఒక మాదిరి గాయాలయ్యే అవకాశమున్న ప్రమాదాన్ని సూచిస్తుంది.**

*నోటీసు*

**వాహనం దెబ్బతినే అవకాశమున్న ప్రమాదాలను సూచిస్తుంది.**

*గమనిక:*
*నిర్వహణ తేలికగా ఉండేలా లేదా సూచనలు స్పష్టంగా ఉండేలా చేయటానికి ఉపయోగపడే ప్రత్యేక సమాచారాన్ని సూచిస్తుంది.*



75F135

ఈ కరదీపికలో ఒక స్లాష్ తో కూడిన వృత్తం ఉంటే "అది చేయకూడదు" లేదా "అలా జరగనీయకూడదు" అని అర్థం.

## మార్పుల గురించి హెచ్చరిక

**హెచ్చరిక**

**మీ వాహనంలో మార్పులు చేయకండి. మార్పులు సురక్షత, నియంత్రణ, పనితీరు లేదా మన్నికలపై దుష్ప్రభావాన్ని చూపుతాయి మరియు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించవచ్చు కూడా. దీనికితోడు మార్పుల ఫలితంగా దెబ్బతినటం లేదా పనితీరులో సమస్యలు ఏర్పడితే వారంటీ పరిధిలోకి రాకపోవచ్చు.**

*నోటీసు*

**సెల్ఫోన్లు లేదా సిబి (సిటిజన్ బ్యాండ్) రేడియోలు వంటి మొబైల్ ప్రసార సామగ్రిని సరిగా బిగించకపోతే, అవి వాహనం యొక్క ఇగ్నిషన్ సిస్టమ్లో ఎలక్ట్రానిక్ ఇంటర్ఫెరన్స్ ఏర్పడి వాహనం పనితీరులో సమస్యలు ఏర్పడవచ్చు. అటువంటి మొబైల్ ప్రసార సామగ్రిని బిగించేటప్పుడు సలహా కోసం మీ అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ డీలర్ని సంప్రదించండి.**

*నోటీసు*

**తక్కువ నాణ్యత ఉన్న ఇంధనం మరియు/ లేదా మారుతి సుజుకీచే సిఫారసు చేయబడని లూబ్రికెంట్లను వాడటం వల్ల తీవ్రమైన నష్టం వాటిల్లవచ్చు.**

# విషయ సూచిక


ఇంధనం సిఫారసు 1

డ్రైవింగ్కి ముందు 2

మీ వాహనాన్ని నడపటం 3

నడపటానికై సూచనలు 4

ఇతర కంట్రోళ్ళు మరియు పరికరాలు 5

వాహనంలో సరుకు నింపటం మరియు లాక్కెళ్ళటం 6

తనిఖీ మరియు నిర్వహణ 7

అత్యవసర సర్వీసు 8

స్వరూపాన్ని సంరక్షించటం 9

సాధారణ సమాచారం 10

నిర్దేశాలు 11

బాడీని నిర్మించటానికి సూచనలు (ఛాసిస్ రకానికి) 12

# ఇంధన సిఫారసు

ఇంధన సిఫారసు ........................................................................ 1-1

## ఇంధనం సిఫారసు
### (రెండు ఇంధనాలతో పనిచేసే ఇంజన్ మోడల్ కొరకు)
### పెట్రోల్

మీరు ఆక్టేన్ నెంబర్ (ఆర్.ఒ.ఎన్.) 91 లేదా అంతకన్నా ఎక్కువగా ఉన్న సీసం లేని పెట్రోల్ని మాత్రమే ఉపయోగించాలి.

- **పెట్రోల్/ఇథనాల్ల మిశ్రమాలు**

  సీసం లేని పెట్రోల్ మరియు ఇథనాల్ల మిశ్రమాలు (గ్రెయిన్ ఆల్కహాల్), గాసోహాల్ అనికూడా అంటారు. ఇవి కొన్ని ప్రాంతాల్లో వాణిజ్యపరంగా అందుబాటులో ఉన్నాయి. ఈ రకం మిశ్రమాలలో ఇథనాల్ 10% కన్నా తక్కువ ఉంటే మీ వాహనంలో ఉపయోగించుకోవచ్చు. ఈ పెట్రోల్- ఇథనాల్ల మిశ్రమాల ఆక్టేన్ రేటింగులు పెట్రోలుకై సూచించబడిన దానికన్నా తక్కువగా ఉండకుండా చూసుకోండి.

- **పెట్రోల్/మిథనాల్ల మిశ్రమాలు**

  సీసం లేని పెట్రోల్ మరియు మిథనాల్(వుడ్ ఆల్కహాల్)ల మిశ్రమాలు కూడా కొన్ని ప్రాంతాల్లో వాణిజ్యపరంగా అందుబాటులో ఉంటున్నాయి. ఎట్టిపరిస్థితుల్లో కూడా 5% కన్నా ఎక్కువ మిథనాల్ ఉన్న ఇంధనాన్ని వాడకండి. అటువంటి ఇంధనాలు వాడటం వల్ల ఇంధన వ్యవస్థ దెబ్బతినటం లేదా వాహనపు పనితీరు సమస్యలు వస్తాయి. వాటికి మారుతి సుజుకీ ఎటువంటి భాధ్యత వహించదు మరియు క్రొత్త వాహనపు వారెంటీ కూడా వర్తించకపోవచ్చు.

  5% లేదా అంతకన్నా తక్కువ మిథనాల్‌ను కలిగిఉన్న ఇంధనాలు సహద్రావణిలను మరియు కోతను నిరోధించే పదార్థాలను కలిగిఉంటే మీవాహనానికి తగినవి కావచ్చు.

*గమనిక:*
*మీరు పెట్రోల్ ఆల్కహాల్ మిశ్రమాన్ని వాడుతున్నప్పుడు మీ వాహనం నడిచే సామర్థ్యం లేదా ఇంధన సామర్థ్యాల పట్ల మీకు తృప్తిగా లేకపోతే, మీరు ఆల్కహాల్ కలవని సీసంలేని పెట్రోల్కి మారండి.*

**నోటీసు**

**వాతావరణం వేడిగా ఉన్నప్పుడు ఇంధనం వ్యాకోచించటానికి వీలుగా ఇంధనపు ట్యాంకులో ఖాళీ ప్రదేశం ఉంటుంది. ఫిల్లర్ నాజిల్ దానంతటదే మూసుకుపోయిన తర్వాత లేదా కొద్దిగా ఇంధనం వెనుకకు వచ్చిన తర్వాత కూడా మీరు ఇంధనాన్ని నింపితే ఆ ఖాళీ ప్రదేశం కూడా మూసుకుపోతుంది. ఈ విధంగా పూర్తిగా నింపితే వేడికి గురయినప్పుడు ఇంధన వ్యాకోచం కారణంగా ఇంధనం బయటికి వస్తుంది. ఈ విధంగా ఇంధనం బయటికి రావటాన్ని అరికట్టాలంటే, ఫిల్లర్ నాజిల్ దానంతటదే మూసుకుపోయిన తర్వాత లేదా దానంతటదే మూసుకుపోయే వ్యవస్థలేని వ్యవస్థని ఉపయోగిస్తున్నప్పుడు కొద్దిగా ఇంధనం వెనుకకు వచ్చిన తర్వాత నింపటం ఆపివేయాలి.**

**నోటీసు**

**ఆల్కహాల్ను కలిగిఉన్న ఇంధనంతో ట్యాంకును నింపుతున్నప్పుడు జాగ్రత్తగా ఉండండి. వాహనంపైన ఇంధనం పడితే వెంటనే తుడిచిపేయండి. ఆల్కహాల్ని కలిగిఉన్న ఇంధనం రంగుకు నష్టం కలిగిస్తుంది. దీనికి కొత్త వాహనం పరిమిత బీమాలో పరిహారం లభించదు.**

**(బై-ఇంధన ఇంజిన్ మోడల్ కోసం)**
**సి.ఎస్.జి.**

సి.ఎన్.జి. (కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్) ప్రధానంగా మీథేన్తో ఏర్పడుతుంది. సి.ఎన్.జి. శుద్ధమైన మండే ఇంధనంగా పరిగణించబడుతుంది. సి.ఎన్.జి. తక్కువ సాంద్రతని కలిగిఉండటం వల్ల వాహనంలో నిల్వ సామర్థ్యాన్ని పెంచటానికి అది దాదాపుగా 200 బార్ల పీడనానికి సంకోచింపచేయబడుతుంది.

**⚠ జాగ్రత్త**

**సి.ఎస్.జి. లీకవుతున్నట్టు గుర్తులు కనిపించినా లేదా బయటకు వస్తున్నట్టు శబ్దం వచ్చినా లేదా సి.ఎస్.జి. పైపులకు బయట ఏదైనా నష్టం వాటిల్లినా, ఆందోళనకు గురికాకండి.**
- **వాహనాన్ని ఆపండి మరియు ఇంజన్ను కూడా ఆపివేసి, కిటికీలను క్రిందకి దింపి అన్ని తలుపులను తెరవండి**
- **మాన్యువల్ షట్ ఆఫ్ వాల్వ్ మూసి ఉండేలా చూడండి.**
- **మరింత సహకారం కోసం అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్షాప్ని వెంటనే సంప్రదించండి.**

**(డీజిల్ ఇంజిన్ మోడల్ కొరకు)**

సెటేన్ నెంబరు (సి.ఎన్.) 51 కన్నా ఎక్కువున్న ఇంకా గంధకం 50 పి.పి.ఎం. కన్నా తక్కువున్న డీజిల్ని మాత్రమే వాడాలి. ఇ.ఎన్. EN590 అనుగుణంగా ఉన్న డీజిల్ని మాత్రమే మారుతి సుజుకీ సిఫారసు చేస్తోంది. మెరైన్ డీజిల్ ఇంధనం, హీటింగ్ ఆయిల్ వంటివి వాడకండి.

***నోటీసు***

**వాతావరణం వేడిగా ఉన్నప్పుడు ఇంధనం వ్యాకోచించటానికి వీలుగా ఇంధనపు ట్యాంకులో ఖాళీ ప్రదేశం ఉంటుంది. ఫిల్లర్ నాజిల్ దానంతటదే మూసుకుపోయిన తర్వాత లేదా కొద్దిగా ఇంధనం వెనుకకు వచ్చిన తర్వాత కూడా మీరు ఇంధనాన్ని నింపితే ఆ ఖాళీ ప్రదేశం కూడా మూసుకుపోతుంది. ఈ విధంగా పూర్తిగా నింపితే వేడికి గురయినప్పుడు ఇంధన వ్యాకోచం కారణంగా ఇంధనం బయటికి వస్తుంది. ఈ విధంగా ఇంధనం బయటికి రావటాన్ని అరికట్టాలంటే, ఫిల్లర్ నాజిల్ దానంతటదే మూసుకుపోయిన తర్వాత లేదా దానంతటదే మూసుకుపోయే వ్యవస్థలేని వ్యవస్థని ఉపయోగిస్తున్నప్పుడు కొద్దిగా ఇంధనం వెనుకకు వచ్చిన తర్వాత నింపటం ఆపివేయాలి.**


***నోటీసు***

**ఆల్కహాల్ను కలిగిఉన్న ఇంధనంతో ట్యాంకును నింపుతున్నప్పుడు జాగ్రత్తగా ఉండండి. వాహనంపైన ఇంధనం పడితే వెంటనే తుడిచివేయండి. ఆల్కహాల్ని కలిగిఉన్న ఇంధనం రంగుకు నష్టం కలిగిస్తుంది. దీనికి కొత్త వాహనం పరిమిత బీమాలో పరిహారం లభించదు.**

# డ్రైవింగ్కి ముందు


తాళం చెవులు .......... 2-1
తలుపుల తాళాలు .......... 2-1
వెనుక తలుపు .......... 2-1
కిటికీలు .......... 2-3
అద్దాలు .......... 2-3
సీట్లు .......... 2-3
సీటు బెల్టులు .......... 2-4
ఇనుస్ట్రుమెంట్ క్లస్టర్ .......... 2-8
స్పీడోమీటర్ .......... 2-9
ఫ్యూయల్ గేజ్ .......... 2-9
ఇన్ఫర్మేషన్ డిస్ప్లే .......... 2-9
హెచ్చరిక మరియు సూచిక లైట్లు .......... 2-13
లైటింగ్ కంట్రోల్ లీవర్ .......... 2-16
హెడ్లైట్ లెవలింగ్ స్విచ్ .......... 2-17
సిగ్నల్ కంట్రోల్ లీవర్ తిప్పటం .......... 2-18
అపాయ హెచ్చరిక స్విచ్ .......... 2-19
విండ్షీల్డ్ వైపర్ మరియు వాషర్ లీవర్ .......... 2-19
హారన్ .......... 2-20
సి.ఎన్.జి. సిలెండర్ హెచ్చరిక లేబుల్ (ఉంటే) .......... 2-21
సి.ఎన్.జి. హెచ్చరిక లేబుల్ (ఉంటే) .......... 2-21
సి.ఎన్.జి. మాన్యువల్ షట్ ఆఫ్ వాల్వ్ (ఉంటే) .......... 2-21

## తాళం చెవులు




51KM024

మీ వాహనంతో పాటు ఒక జత తాళపు చెవులు ఇస్తారు. తాళంచెవి (తాళంచెవులు) మోడల్ రకం ఆధారంగా ట్రాన్స్మిటర్తో రావచ్చు లేదా రాకపోవచ్చు. రెండవ తాళంచెవిని సురక్షితమైన ప్రదేశంలో ఉంచండి. ఒక్క తాళంచెవితోనే వాహనం యొక్క అన్ని తాళాలు తెరుచుకుంటాయి.


తాళంచెవులను గుర్తించే సంఖ్యని తాళంచెవులతో పాటు ఇచ్చే లోహపు బిళ్ళపైన లేదా తాళంచెవులపైన ముద్రిస్తారు. ఆ బిళ్ళని (ఒకవేళ ఇస్తే) సురక్షితంగా దాచిఉంచండి. మీ తాళంచెవులుపోతే కొత్త తాళంచెవులు తయారు చేయటానికి ఆ సంఖ్య అవసరం అవుతుంది. భవిష్యత్ అవసరాలకోసం ఆ సంఖ్యని దిగువ వ్రాసి ఉంచుకోండి.

| తాళంచెవి సంఖ్య: |
|---|
| |

## తలుపుల తాళాలు

### ప్రక్క తలుపు తాళాలు

#### డ్రైవరు తలుపు తాళాలు




76MH0A001


(1) తాళం వేయటం
(2) తాళం తీయటం
(3) ముందు
(4) వెనుక

డ్రైవరు వైపు తలుపుని బయటినుండి తాళం వేయటానికి:

- తాళం చెవిని లోపల ఉంచి దాని పైభాగాన్ని వాహనం ముందువైపుకు తిప్పండి, లేదా
- తాళం మీటని క్రిందకి నొక్కి, తలుపు హాండిల్ని మీరు తలుపు వేస్తున్నప్పటిలాగా లాగి పట్టుకోండి.

వాహనం బయటినుండి డ్రైవరువైపు తలుపు తెరవటానికి తాళం చెవిని లోపల ఉంచి దాని పైభాగాన్ని వాహనం వెనుకవైపుకు తిప్పండి.


ప్రయాణీకుల వైపు తలుపును బయటినుండి తాళం వేయటానికి, తాళం మీటని క్రిందకి నొక్కి, తలుపు హాండిల్ని మీరు తలుపు వేస్తున్నప్పటిలాగా లాగి పట్టుకోండి.




54G005


(1) తాళం వేయటం
(2) తాళం తీయటం

## వెనుక తలుపు




77PH025

తాళపు హ్యాండిల్స్ లాగటం ద్వారా వెనుక తలుపు తెరుచుకుంటుంది (1). మూసేటప్పుడు వాటికి గట్టిగా తాళం వేయండి.





77PM201

వెనుక తలుపుకు ఉండే గొలుసు సహాయంతో దానిని మధ్య పొజిషనులో కూడా తాళం వేయవచ్చు(2).

| నోటీసు |
| --- |
| ఉపయోగించనప్పుడు వెనుక తలుపు గొలుసుకు (2) పిన్తో (3) తాళం వేయండి. |

**⚠ హెచ్చరిక**

- వెనుక తలుపును తెరచి / సగం మూసి వాహనాన్ని నడపటం వల్ల అది ఊగి ఇతరులకు తగిలి గాయాలకి లేదా మరణానికి కూడా కారణం కావచ్చు.
- తెరచి ఉన్న / సగం మూసి ఉన్న వెనుక తలుపు వల్ల వెనుక వచ్చే వాహనాల డ్రైవర్లకి వెనుకవైపు లైట్లు కనిపించక ప్రమాదాలకి కారణం కావచ్చు. వాహనం నడపటానికి ముందు వెనుక తలుపు గట్టిగా మూసిఉందని మరియు తాళం వేసి ఉందని నిర్ధారించుకోండి.
- ప్రమాదం సంభవించినప్పుడు వాహనం లోని సరుకు బయటికి పడిపోకుండా ఉండటానికి వెనుక తలుపు ఎల్లప్పుడూ మూసి, తాళం వేసి ఉందనిఉందని నిర్ధారించుకోండి.
- వెనుక తలుపును సగం మూసి ఉంచినప్పుడు దానిమీద నిలబడటం, బరువులను లేదా సరుకులను ఉంచటం చేయరాదు.
- వెనుక తలుపు పూర్తిగా తెరచి ఉన్నప్పుడు, వాహనం పొజిషన్ లాంప్, టర్న్ సిగ్నల్ ఇండికేటర్ మరియు స్టాప లాంప్లు వంటి వెనుకవైపుండే లైట్లు కనబడవు.





77PM202

**⚠ హెచ్చరిక**

- **వెనుక తలుపు (1) పూర్తిగా తెరచి ఉన్న పరిస్థితిలో సరుకులు ఎత్తేటప్పుడు, దించేటప్పుడు వాహనం అక్కడ ఆగి ఉన్నదన్న సంగతి ఇతరులకు తెలియటానికై ఒక త్రిభుజాకారపు హెచ్చరికను (2) ఇతర వినియోగదారులకు కనబడేటట్లు ఉంచవలెను.**

## కిటికీలు


### సాధారణ కిటికీ నియంత్రణ




60G010

తలుపు పానెల్పై ఉన్న హాండిల్ని తిప్పటం ద్వారా తలుపు కిటికీలను పైకి లేదా కిందకి జరపవచ్చు.

### వెనుక కిటికీ





77PH073

ఈ కిటికీని తెరవటానికి తాళాన్ని (1) నెట్టి కిటికీని జరపండి.

## అద్దాలు

### లోపల ఉండే రియర్‌వ్యూ మిర్రర్

మీ వాహనపు వెనుకవైపును అద్దంలో చూడటానికి వీలుగా లోపల ఉండే రియర్వ్యూ మిర్రర్ని చేతితో సరిచేసుకోవచ్చు.





74LHT0235

### బయట ఉన్న రియర్‌వ్యూ మిర్రర్స్

బయట ఉన్న రియర్వ్యూ మిర్రర్ (మిర్రర్ల)ను సరిచేయటం ద్వారా వాహనం యొక్క పక్క భాగాన్ని అద్దంలో (అద్దాలలో) చూడవచ్చు.

**⚠ హెచ్చరిక**

**పక్కన ఉండే కుంభాకార దర్పణంలో కనబడే వాహనం లేదా ఇతర వస్తువు యొక్క పరిమాణాన్ని లేదా దూరాన్ని అంచనా వేయటంలో జాగ్రత్తగా ఉండండి. మామూలు అద్దంలో చూసిన దానికన్నా దీనిలో ప్రతిబింబాలు చిన్నవిగా మరియు దూరంగా కనబడతాయి.**




64P0190

# సీట్లు


## సీటు సర్దుబాటు (డ్రైవర్ సీటు)

**⚠ హెచ్చరిక**

**డ్రైవింగ్ చేసేటప్పుడు డ్రైవర్ సీటును సర్దుబాటు చేయటానికి ఎప్పుడూ ప్రయత్నించకండి. సీటు అనుకోకుండా కదిలి నియంత్రణ కోల్పోవచ్చు. మీరు డ్రైవింగ్ ప్రారంభించటానికి ముందే డ్రైవర్ సీటు సర్దుబాటు చేసి సరిచూసుకోండి.**

**⚠ హెచ్చరిక**

**ఎక్కువ వదులుగా ఉండే సీటుబెల్టు, పూర్తి స్థాయిలో రక్షణని కలిగించలేదు. సీటు బెల్టులు వదులుగా లేకుండా ఉండటానికై బెల్టు కట్టుకునే ముందే సీట్లను సరిచేసుకోండి.**




77PH087


**సీటు స్థితిని సరిచేసుకునే లీవర్ (1)**
లీవర్ని పైకి లాగి సీటును జరపండి.

సరిచేసుకున్న తర్వాత సీటును ముందుకు వెనుకకు జరిపి సురక్షితంగా బిగించబడిందని నిర్ధారించుకోండి.

**⚠ జాగ్రత్త**

**సీటును సరిచేసుకునేటప్పుడు మీ చేతులు నలగకుండా, లేదా మీకు తగలకుండా జాగ్రత్త వహించండి.**

## సీటు బెల్టులు





65D231S

**⚠ హెచ్చరిక**

**ఎల్లవేళలా సీటుబెల్టులను ధరించండి.**

**⚠ హెచ్చరిక**

డ్రైవరు, ప్రయాణికుడు ఇద్దరూ ఎల్లవేళలా సీటుబెల్టులను ధరించి సరిగా కూర్చోండి. ప్రమాదం సంభవించినప్పుడు తీవ్రగాయాలు లేక మరణపు అవకాశాన్ని తగ్గించటానికై, ఎయిర్బ్యాగ్ ఉన్నా లేకున్నా, మరణానికి గల అవకాశాలను తగ్గించటానికై వారు కూర్చున్న స్థితి ప్రమాద తీవ్రతను తగ్గించేలా ఉండాలి.





65D606

**⚠ హెచ్చరిక**

- వాహనంలో సరుకులను ఉంచే చోట మనుష్యులు ప్రయాణించటానికి అనుమతించవద్దు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సీటులో సురక్షితంగా సీటుబెల్టు బిగించుకోకుండా ఉన్నవారికి గాయం కలిగే అవకాశం ఎక్కువ.
- సీటుబెల్టును ఎల్లప్పుడూ క్రింద తెలిపిన విధంగా సరిచేసుకోవాలి:
  - మన ముందువైపుకు వచ్చే బెల్టు యొక్క భాగాన్ని కటిభాగానికి క్రిందుగా ఉండాలి, నడుముకు అడ్డంగా కాదు.
  - భుజాలపైకి వచ్చే భాగం భుజం బయటి భాగంపైనే ధరించాలి కానీ చేతుల క్రిందుగా కాదు.
  - భుజాలపైకి వచ్చే భాగం ముఖానికి, మెడకి దూరంగా ఉండాలి, కానీ భుజం పైనుండి జారిపోకూడదు.

(సశేషం)





65D201

**⚠ హెచ్చరిక**

(సశేషం)

- సీటుబెల్టు మెలికలు వేసి పెట్టుకోరాదు. సీటుబెల్టుల ఉద్దేశమైన రక్షణని అందించటానికి తగినంత సౌకర్యంగా ఉండేటట్లు బిగుతుగా పెట్టుకోవాలి. వంటికి హత్తుకుని ఉన్న బెల్టు వదులుగా ఉన్న బెల్టుకన్నా ఎక్కువ రక్షణనిస్తుంది.
- ప్రతి సీటుబెల్టు దానికై ఉద్దేశించబడిన బకెల్కాళ్లో ఉంచబడిందని నిర్ధారించుకోండి.

(సశేషం)




65D199

**⚠ హెచ్చరిక**

(సశేషం)

- **డ్రైవింగ్ విషయంలో స్త్రీల వైద్య నిపుణుల సలహా తీసుకున్నప్పటికీ, గర్భిణీలు సీటుబెల్టును ఉపయోగించితీరాలి. ముందువైపుకు వచ్చే బెల్టు భాగాన్ని తుంటిమీదుగా వీలైనంత క్రిందకి పటంలో చూపిన విధంగా ధరించాలి.**
- **మీ సీటుబెల్టును జేబుల్లో లేదా బట్టల్లో ఉన్న గట్టి లేదా పగిలే వస్తువుల పైన ధరించరాదు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు సీటుబెల్టు క్రింద ఉన్న కళ్ళజోళ్ళు, పెన్నులు మొదలైనవి గాయాలకి కారణమవుతాయి.**

(సశేషం)

**⚠ హెచ్చరిక**

(సశేషం)

- **ఒకే సీటుబెల్టును ఒకరికన్నా ఎక్కువ మంది ధరించరాదు. కూర్చుని ఉన్నవారి ఒడిలో ఉన్న శిశువు లేదా చిన్నపిల్లల మీదుగా సీటుబెల్టును బిగించరాదు. ఆవిధంగా సీటుబెల్టును బిగించటం ప్రమాదం సంభవించినప్పుడు తీవ్రగాయాలకి కారణమవ్వచ్చు.**
- **క్రమమైన కాలవ్యవధుల్లో సీటుబెల్టు సాగిపోవటం లేదా దెబ్బతినటం జరిగిందేమోనని పరిశీలిస్తూండాలి. సాగిపోయిన, మురికిపట్టిన లేదా దెబ్బతిన్న సీటుబెల్టులను మార్చివేయాలి. సీటుబెల్టు ఏదైనా తీవ్రమైన ఘాతానికి గురైనప్పుడు దాని అసెంబ్లీ దెబ్బతిన్నట్లు కనిపించకపోయినా మొత్తం సీటుబెల్టును మార్చివేయాలి.**
- **శిశువులు లేదా చిన్నపిల్లలను స్థిరంగా కూర్చోబెట్టకుండా ప్రయాణం చేయకూడదు.**
- **చిన్నపిల్లలకి, భుజంపైకి వచ్చే బెల్టు భాగం మెడ లేదా ముఖానికి ఇబ్బంది కలిగిస్తుంటే వాళ్ళని వాహనం మధ్యలోకి జరపండి.**
- **సీటుబెల్టులకి పాలిష్ పెట్టడం, నూనెలు, రసాయనాలు ఇంకా ప్రత్యేకించి బ్యాటరీ యాసిడ్ వంటివాటితో మురికి కాకుండా చూడండి. తేలికపాటి సబ్బు, నీటిని ఉపయోగించి సురక్షితంగా శుభ్రం చేయవచ్చు.**

(సశేషం)

**⚠ హెచ్చరిక**

(సశేషం)


- **సీటుబెల్టు బకిల్స్‌కి నాణేలు, క్లిప్పులు మొదలైనవి దూర్చకండి ఇంకా వీటిలోకి ద్రవపదార్థాలు పోకుండా జాగ్రత్త వహించండి. సీటుబెల్టు బకిల్ లోనికి బయటి వస్తువులు వెళితే సీటు బెల్టు సరిగా పనిచేయకపోవచ్చు.**

### వళ్ళోనుంచి భుజంపైకి వచ్చే బెల్టు


**ఎమర్జెన్సీ లాకింగ్ రిట్రాక్టర్ (ఇ.ఎల్.ఆర్.)**

సీటుబెల్టుకి ఎమర్జెన్సీ లాకింగ్ రిట్రాక్టర్ (ఇ.ఎల్.ఆర్.) ఉంటుంది. ఇది వాహనం అకస్మాత్తుగా ఆగినప్పుడు లేదా అభిఘాతానికి గురయినప్పుడు మాత్రమే పనిచేసేలా రూపొందించబడింది. మీరు బెల్టును మీ శరీరం మీదుగా వేగంగా లాక్కున్నప్పుడు కూడా ఇది లాక్ అవుతుంది. ఇలా జరిగినప్పుడు బెల్టును వెనుకకు పంపించి మరింత నెమ్మదిగా మీ శరీరం మీదుగా లాగండి.

## సేఫ్టీ రిమైండర్





60A038





60A040

ప్రమాదం జరిగినప్పుడు బెల్టుక్రిందనుంచి జారిపోయే అవకాశాన్ని తగ్గించటానికి మీ ఒడిలోకి వచ్చే బెల్టు యొక్క భాగాన్ని కటినుండి వీలైనంత క్రిందకు ధరించండి. దానినీ బిగుతుగా ఉండేటట్లు చేయటానికై భుజంపైకి వచ్చే భాగాన్ని పైకి లాచ్ప్లేట్వైపుకి లాగండి. మూలగా ఉండే భుజంపైకి వచ్చే భాగం యొక్క పొడవు స్వేఛ్ఛగా కదలికనిచ్చేటట్లుగా అది సర్దుబాటు చేసుకుంటుంది.




60A036


సీటుబెల్టును కట్టుకోవటానికి, సీటులో నిటారుగా వెనక్కి ఆనుకుని కూర్చుని సీటుబెల్టుకున్న కొక్కేన్ని మీ శరీరంమీదుగా లాగి దాని బకెల్లో ఉంచి క్లిక్మనే శబ్దం వచ్చేదాకా నొక్కండి.




60A039

సీట్ బెల్టును ఊడదీయటానికి బకెల్ మీద ఉన్న మీటను నొక్కి, బెల్టు లేదా/మరియు లాచ్ప్లేట్ను చేతితో పట్టుకుని నెమ్మదిగా వెనక్కి తీయండి.

## డ్రైవర్ సీటు బెల్ట్ వార్నింగ్ లైటు/ఫ్రంట్ ప్యాసింజర్ సీటు బెల్ట్ వార్నింగ్ లైటు (ఉంటే)



77PM02017

(1) డ్రైవర్ సీటు బెల్ట్ రిమైండర్ లైటు/ఫ్రంట్ ప్యాసింజర్ సీటు బెల్ట్ రిమైండర్ లైటు

డ్రైవర్ మరియు/లేదా ఫ్రంట్ ప్యాసింజర్ వారి సీటు బెల్టను బిగించుకోకపోయినట్లయితే, సీటు బెల్ట్ రిమైండర్ లైటు వెలుగుతుంది మరియు తమ సీటు బెల్టు పెట్టుకోవాలని డ్రైవర్ మరియు/లేదా ప్యాసింజర్కి గుర్తు చేయడానికి ఒక బజర్ మోగుతుంది. మరిన్ని వివరాల కొరకు దిగువన ఇవ్వబడ్డ వివరణ చదవండి.

**⚠ హెచ్చరిక**

**డ్రైవర్ మరియు ప్యాసింజర్లు అన్ని వేళలా కూడా సీటు బెల్టు పెట్టుకోవడం అనేది పూర్తిగా అత్యావశ్యకం. సీటు బెల్టు పెట్టుకొని వ్యక్తులు ప్రమాదం జరిగినప్పుడు అధికంగా గాయాలబారిన పడే ప్రమాదం ఉంటుంది. ఇగ్నీషన్ స్విచ్లో కీ పెట్టడానికి ముందు మీ సీటు బెల్టు పెట్టుకోవడాన్ని ఒక రెగ్యులర్ అలవాటుగా చేయండి.**

*గమనిక:*
*డ్రైవర్ సీటు బెల్ట్ వార్నింగ్ లైటు/ఫ్రంట్ ప్యాసింజర్ సీటు బెల్ట్ వార్నింగ్ లైటు డ్రైవర్ మరియు ఫ్రంట్ ప్యాసింజర్ ఇద్దరికి.*

### డ్రైవర్ సీటు బెల్ట్ రిమైండర్

ఇగ్నీషన్ స్విచ్ ''ఆన్'' (ON) చేయబడినప్పుడు డ్రైవర్ సీటు బెల్ట్ పెట్టుకోనట్లయితే, దిగువ పేర్కొన్నవిధంగా రిమైండర్ పనిచేస్తుంది:

1) డ్రైవర్ సీటు బెల్ట్ రిమైండర్ లైటు వెలుగుతుంది.

2) వాహనం స్పీడ్ గంటకు 15 కిలోమీటర్లు చేరుకున్న తరువాత, డ్రైవర్ సీటు బెల్ట్ రిమైండర్ లైటు వెలుగుతుంది మరియు బజర్ 95 సెకండ్లు పాటు వెలుగుతుంది.


3) డ్రైవర్ సీటు బెల్ట్ పెట్టుకునేంత వరకు కూడా రిమైండర్ లైటు వెలుగుతూనే ఉంటుంది.

ఒకవేళ డ్రైవర్ అతడి లేదా ఆమె సీటు బెల్ట్ని పెట్టుకొని తరువాత సీటు బెల్ట్ని తీసివేసినట్లయితే, వేహికల్ స్పీడ్ని బట్టి దశ 1) లేదా దశ 2) నుంచి రిమైండర్ సిస్టమ్ యాక్టివేట్ అవుతుంది. వాహనం వేగం గంటకు 15 కిలోమీటర్లు కంటే తక్కువగా ఉన్నట్లయితే, రిమైండర్ దశ 1) నుంచి ప్రారంభం అవుతుంది. వాహనం వేగం గంటకు 15 కిలోమీటర్లు కంటే ఎక్కువగా ఉన్నట్లయితే, రిమైండర్ దశ 2) నుంచి ప్రారంభం అవుతుంది.

డ్రైవర్ సీటు బెల్ట్ పెట్టుకున్నప్పుడు లేదా ఇగ్నీషన్ స్విచ్ ఆఫ్ చేయబడినప్పుడు రిమైండర్ ఆటోమేటిక్గా క్యాన్సిల్ చేయబడుతుంది.

### ఫ్రంట్ ప్యాసింజర్ సీటు బెల్ట్ రిమైండర్

ఒకవేళ ఒక వ్యక్తి ఫ్రంట్ ప్యాసింజర్ సీటులో కూర్చుండి మరియు ఇగ్నీషన్ స్విచ్ ''ఆన్'' (ON) పొజిషన్లో ఉన్నప్పుడు ఫ్రంట్ ప్యాసింజర్ సీటు బెల్టు పెట్టుకోనట్లయితే, ఫ్రంట్ ప్యాసింజర్ సీట్ బెల్ట్ రిమైండర్ యాక్టివేట్ అవుతుంది.



69RH203

(2) ప్యాసింజర్ సీటు బెల్ట్ రిమైండర్ యొక్క సెన్సార్

ఒక వ్యక్తి ముందు సీటులో కూర్చున్నాడా అని సీటు బెల్ట్ రిమైండర్ సెన్సార్ (2) గుర్తిస్తుంది. ఫ్రంట్ ప్యాసింజర్ సీటు బెల్ట్ రిమైండర్ యొక్క సెన్సార్ సీటు కుషన్లో ఉంటుంది.
డ్రైవర్ సీటు బెల్ట్ రిమైండర్ వలేసే ఫ్రంట్ ప్యాసింజర్ సీటు బెల్ట్ రిమైండర్ పనిచేస్తుంది.

**నోటీసు**

- **ఫ్రంట్ ప్యాసింజర్ సీటు బెల్ట్ రిమైండర్ యొక్క సెన్సార్ సీటు కుషన్లో ఉంటుంది ఒకవేళ సీటు కుషన్ మీద బరువైన లేదా పదునైన వస్తువులను ఉంచినా లేదా పాసింజర్ సీటును తొలగించడం, విప్పదీయడం మరియు సవరించినా సెన్సార్ సరిగ్గా పనిచేయకపోవచ్చు లేదా పాడైపోవచ్చు.**
- **సీటు కుషన్ మీద బరువైన లేదా పదునైన వస్తువులను ఉంచవద్దు. పాసింజర్ సీటును తొలగించడం, విప్పదీయడం మరియు సవరించడం చేయవద్దు.**
- **సీటు కవర్ యొక్క రకాన్ని బట్టి, సెన్సార్ యొక్క ఆపరేషన్ తీవ్రంగా ప్రభావితం కావొచ్చు. ఈ వేహికల్ కొరకు మారుతి సుజికి ద్వారా ప్రత్యేకంగా రూపొందించబడ్డ అసలైన సీటు కవర్ ఉపయోగించాలని మారుతి సుజికి గణనీయంగా సిఫారసు చేస్తోంది.**
- **ఒకవేళ మీరు ఫ్రంట్ ప్యాసింజర్ సీటు కుషన్ మీద లిక్విడ్ ఆరోమాటిక్స్, సాఫ్ట్ డ్రింక్లు లేదా జ్యూస్లను ఒలకపోయినట్లయితే, సీటు కుషన్లో ఉండే ఫ్రంట్ ప్యాసింజర్ సీటు బెల్ట్ రిమైండర్ యొక్క సెన్సార్ పాడైపోవచ్చు. ఒలికిపోయినప్పుడు వెంటనే మృదువైన బట్టతో తుడిచి దానిని ఎండబెట్టాలి.**

(సశేషం)

**నోటీసు**


(సశేషం)

- **ఫ్రంట్ ప్యాసింజర్ సీటులో కూర్చునేటప్పుడు, సీట్ బెల్ట్ రిమైండర్ సిస్టమ్ సమర్థవతంగా పనిచేయడానికి ప్యాసింజర్ తిన్నగా కూర్చుని, సీటు బ్యాక్రెస్ట్కు విరుద్ధంగా వాలి సీటు మధ్యలో కూర్చుకోవడం ముఖ్యం. సీటు సరిగ్గా కూర్చోకపోవడం (జారగిలపడటం, పక్కకు తిరగడం, తిన్నగా లేదా పక్కకు కూర్చోవడం) వల్ల ఈ సిస్టమ్ పనితీరుకు విఘాతం కలగవచ్చు మరియు సీటులో ఉన్న వ్యక్తిని గుర్తించకపోవచ్చు.**

*గమనిక:*
- *ఒకవేళ మీరు ప్యాసింజర్ సీటుపై ఏదైనా వస్తువును ఉంచినట్లయితే, వస్తువు యొక్క బరువు సెన్సార్ ద్వారా గుర్తించబడుతుంది మరియు ఫ్రంట్ ప్యాసింజర్ సీటు బెల్ట్ రిమైండర్ లైటు వెలుగుతుంది మరియు తరువాత అంతర్గత బజర్ బీప్ అవ్వవచ్చు.*
- *ఒకవేళ పిల్లవాడు లేదా పొట్టిగా ఉండే వ్యక్తి ఫ్రంట్ ప్యాసింజర్ సీటులో కూర్చున్నా లేదా ఫ్రంట్ ప్యాసింజర్ సీటుపై కుషన్ ఉంచినా, సెన్సార్ ద్వారా బరువు గుర్తించబడదు మరియు ఇంటర్నల్ బజర్ బీప్ అవ్వకపోవచ్చు.*

*గమనిక:*
*''సీటు బెల్ట్'' యొక్క మారుతి సుజికి అసలైన యాక్సరీలు ఉపయోగించేందుకు మారుతి సుజికి సిఫారసు చేస్తుంది.*

## సీటుబెల్టును తనిఖీ చేయటం




65D209S


సీటుబెల్టులు సరిగా పనిచేస్తున్నాయని ఇంకా దెబ్బతినలేదని నిర్ధారించుకునేందుకు క్రమమైన కాల వ్యవధుల్లో తనిఖీ చేస్తుండాలి. వెబ్బింగ్, బకెల్స్, లాచ్ప్లేట్స్, రిట్రాక్టర్స్, యాంకరేజ్స్, గైడ్లూప్స్లను తనిఖీ చేయాలి. సరిగా పనిచేయని లేదా దెబ్బతిన్న సీటుబెల్టులను మార్చివేయాలి.

**⚠ హెచ్చరిక**

**ఏదైనా అభిఘాతం జరిగిన తర్వాత సీట్బెల్టు అసెంబ్లీలను తనిఖీ చేసి సరిచూసుకోండి. ఒక అభిఘాతంలో (మరీ చిన్న అభిఘాతమైతే తప్ప) ఉపయోగించబడిన సీటుబెల్టు అసెంబ్లీ దెబ్బతిన్నట్టు కనిపించకపోయినా దానిని మార్చివేయాలి. ఏదైనా సీటుబెల్టు అసెంబ్లీని అభిఘాతర సమయంలో ఉపయోగించకపోయినప్పటికీ, అది సరిగా పనిచేయకపోయినా లేదా ఏరకంగానైనా దెబ్బతిన్నా దానిని మార్చివేయాలి.**

## ఇనుస్ట్రుమెంట్ క్లస్టర్

1. స్పీడోమీటరు
2. ఇన్ఫర్మేషన్ డిస్ ప్లే
3. ట్రిప్ మీటర్ సెలక్టర్ నాబ్
4. వార్నింగ్ మరియు ఇండికేటర్ లైట్లు




77PM02001


## స్పీడోమీటర్

స్పీడోమీటర్ వాహనపు వేగాన్ని తెలియచేస్తుంది.

## ఫ్యూయల్ గేజ్


**(పెట్రోల్ మరియు రెండు ఇంధనాలతో పనిచేసే ఇంజన్ మోడల్ కొరకు)**

**పెట్రోల్**





77PM07020

**సి.ఎన్.జి.**




77PM07019

**(డీజిల్ ఇంజిన్ మోడల్ కొరకు)**




77PH006

ఇగ్నిషన్ స్విచ్ "ON" లో ఉన్నప్పుడు ఈ గేజ్ ఇంధనపు ట్యాంకులో ఉన్న ఇంధన పరిమాణాన్ని సుమారుగా తెలుపుతుంది. "F" అనేది నిండుగా ఉండటాన్ని సూచిస్తే, "E" ఖాళీగా ఉండటాన్ని సూచిస్తుంది.


ఫ్యూయల్ మీటర్ సూచిక "E"కి కేవలం ఒక విభాగం దూరంలో ఉన్నప్పుడు వీలైనంత త్వరగా టాంకులో ఇంధనాన్ని నింపాలి.

*గమనిక:*
*చివరి విభాగం వెలుగుతూ, ఆరుతూ ఉంటే ఇంధనం దాదాపుగా ఖాళీ అయినట్లే.*

ఈ సూచిక (1) ఇంధనాన్ని నింపటానికి ఉపయోగించే ఫిల్లర్ మూత వాహనానికి కుడివైపున ఉన్నదని సూచిస్తుంది.


## ఇన్ఫర్మేషన్ డిస్ ప్లే

**(పెట్రోల్ మరియు రెండు ఇంధనాలతో పనిచేసే ఇంజన్ మోడల్ కొరకు)**




77PM07029

**(డీజిల్ ఇంజిన్ మోడల్ కొరకు)**




77PH109

(1) ట్రిప్ మీటర్ను ఎంచుకునే మీట
(2) ఇన్ఫర్మేషన్ డిస్ప్లే

ఇగ్నిషన్ స్విచ్ "ON" చేసి ఉన్నప్పుడు ఇన్ఫర్మేషన్ డిస్ప్లే ఈ క్రింది సమాచారాన్ని చూపుతుంది.

**డిస్ప్లే (ఎ)**

ఫ్యూయల్ గేజ్

**డిస్ప్లే (బి)**

ఓడోమీటర్ / ట్రిప్ మీటర్ / గడియారం / బ్రైట్నెస్ కంట్రోల్

**డిస్ప్లే (సి)**

ఇంధనపు మోడ్లు (ఉంటే)

**ఫ్యూయల్ గేజ్**

ఇగ్నిషన్ స్విచ్ని "ON" లో ఉన్నప్పుడు డిస్ప్లే (ఎ) ఫ్యూయల్ గేజ్ని చూపిస్తుంది.


ఈ విభాగంలో ఉన్న "ఫ్యూయల్ గేజ్"ని చూడండి.

**ఓడోమీటర్ / ట్రిప్ మీటర్ / గడియారం / బ్రైట్నెస్ కంట్రోల్**

ఇగ్నిషన్ స్విచ్ని "ON" చేసి ఉన్నప్పుడు, డిస్ప్లే (బి) ఈక్రింది వాటిని చూపుతుంది. ఓడో మీటర్, ట్రిప్ మీటర్ A, ట్రిప్ మీటర్ B లేదా గడియారం.


డిస్ప్లే సూచిక (బి)ని మార్చటానికి ట్రిప్ మీటర్ను ఎంచుకునే మీట (1) ని ఒక్కసారి నొక్కి వదలండి.

**(పెట్రోల్ మరియు రెండు ఇంధనాలతో పనిచేసే ఇంజన్ మోడల్ కొరకు)**




77PH007

**(డీజిల్ ఇంజిన్ మోడల్ కొరకు)**




77PH007

(ఎ) ఓడోమీటర్
(బి) ట్రిప్ మీటర్ A
(సి) ట్రిప్ మీటర్ B
(డి) గడియారం
(ఇ) \బ్రైట్నెస్ కంట్రోల్*

* పొజిషన్ లైట్లు మరియు/లేదా హెడ్లైట్లు ఆన్లో ఉన్నప్పుడు బ్రైట్నెస్ కంట్రోల్ కనిపిస్తుంది.

**⚠ హెచ్చరిక**

**మీరు వాహనం నడుపుతూ ఉండగా డిస్ప్లేని డిస్ప్లేని సరిచేయటానికి ప్రయత్నిస్తే వాహనం పైన నియంత్రణని కోల్పోవచ్చు.**
**వాహనం నడుపుతూండగా డిస్ప్లేని సరిచేయటానికి ప్రయత్నించకండి.**

*గమనిక:*
*మీరు మీటని నొక్కి వదిలినప్పుడు సూచనలు మారతాయి.*

**ఓడోమీటర్**
ఓడోమీటర్ వాహనం ప్రయాణించిన మొత్తం దూరాన్ని నమోదుచేస్తుంది.

**నోటీసు**

**మీ ఓడోమీటర్ రీడింగును చూసుకుంటూ సర్వీస్ చేయించటానికై నిర్వహణా ప్రణాళికను సరిచూసుకోండి.**
**సరైన మైలేజ్ అవధులలో అవసరమైన సర్వీసులను చేయించకపోతే కొన్ని విడిభాగాలు అరిగిపోవటం లేదా చెడిపోవటం జరగవచ్చు.**

**ట్రిప్ మీటర్**
చిన్న ప్రయాణాల దూరాలను లేదా ఇంధనం నింపే అవధుల మధ్య ప్రయాణించేసిన దూరాన్ని కొలవటానికి ట్రిప్ మీటర్ ఉపయోగపడుతుంది.
మీరు ట్రిప్ మీటర్ A లేదా ట్రిప్ మీటర్ B లను విడివిడిగా ఉపయోగించుకోవచ్చు.

ట్రిప్ మీటర్ను సున్నాకి తిరిగి తేవాలంటే, డిస్ప్లేలో ట్రిప్ మీటర్ కనిపించినప్పుడు ట్రిప్ మీటర్ను ఎంచుకునే మీట (1) ను నొక్కి కొద్దిసేపు అలాగే ఉంచాలి.

*గమనిక:*
*ట్రిప్ మీటర్ సూచించే గరిష్ట విలువ 9999.9. మీరు గరిష్టవిలువ కన్నా ఎక్కువ దూరం నడిపితే అది తిరిగి 0.0కి వస్తుంది.*

**గడియారం**
డిస్ప్లే సమయాన్ని చూపుతుంది.

సమయ సూచిని మార్చటానికి:

1) నిమిషాల సూచి ఆగి ఆగి కనపడేదాకా ట్రిప్ మీటర్ను ఎంచుకునే మీట (1) ను నొక్కి ఉంచండి.
2) నిమిషాల సూచిని మార్చాలంటే, ట్రిప్ మీటర్ను ఎంచుకునే మీట (1) ని నిమిషాల సూచి కనపడుతూ పోతూ ఉండేదాకా మరల మరల నొక్కుతూ ఉండాలి. నిమిషాల సూచిని త్వరగా మార్చాలంటే ట్రిప్ మీటర్ను ఎంచుకునే మీట (1) ను నొక్కి ఉంచాలి. నిమిషాల సూచిని స్థిరపరచటానికి గంటల సూచి కనపడుతూ పోతూ ఉండేదాకా 5 సెకన్లు ఆగాలి.
3) గంటల సూచిని మార్చాలంటే, ట్రిప్ మీటర్ను ఎంచుకునే మీట (1) ని నిమిషాల సూచి కనపడుతూ పోతూ ఉండేదాకా మరల మరల నొక్కుతూ ఉండాలి. గంటల సూచి కనపడుతూ పోతూ ఉండేదాకా 5 సెకన్లు ఆగాలి. గంటల సూచిని మార్చటానికి ట్రిప్ మీటర్ను ఎంచుకునే మీట (1) ని త్వరగా నొక్కి ఉంచాలి. గంటల సూచిని స్థిరపరచటానికి 5 సెకన్లు ఆగాలి.

**⚠ హెచ్చరిక**

**మీరు వాహనం నడుపుతూ ఉండగా డిస్ప్లేని సరిచేయటానికి ప్రయత్నిస్తే వాహనం పైన నియంత్రణని కోల్పోవచ్చు.**
**వాహనం నడుపుతూండగా డిస్ప్లేని సరిచేయటానికి ప్రయత్నించకండి.**

*గమనిక:*
*మీరు ఋణ (–) ధృవాన్ని తిరిగి బ్యాటరీకి కలిపినప్పుడు, గడియారం సూచి తిరిగి ప్రారంభమవుతుంది. మీ ప్రాధాన్యతకి అనుగుణంగా సూచిని మార్చుకోండి.*

**బ్రైట్నెస్ కంట్రోల్**
పొజిషన్ లైట్లు మరియు/లేదా హెడ్లైట్లు ఆన్లో ఉన్నప్పుడు, మీరు మీటరు యొక్క వెలుగు తీవ్రతను నియంత్రించవచ్చు.


ఇనుస్టుమెంట్ పానెల్ లైట్ల కాంతి తీవ్రతని మార్చటానికి ట్రిప్ మీటర్ను ఎంచుకునే మీట (1) ని నొక్కి ఉంచండి.

**⚠ హెచ్చరిక**

**మీరు వాహనం నడుపుతూ ఉండగా డిస్ప్లేని సరిచేయటానికి ప్రయత్నిస్తే వాహనం పైన నియంత్రణని కోల్పోవచ్చు.**
**వాహనం నడుపుతుండగా డిస్ప్లేని సరిచేయటానికి ప్రయత్నించకండి.**


*గమనిక:*
- *బ్రైట్నెస్ కంట్రోల్ డిస్ప్లే క్రియాశీలకం అయిన తర్వాత దాదాపుగా 10 సెకన్లలోపు మీరు ట్రిప్ మీటర్ను ఎంచుకునే మీటను నొక్కకపోతే బ్రైట్నెస్ కంట్రోల్ డిస్ప్లే అనియంత్రితంగా రద్దుచేయబడుతుంది.*
- *మీరు బ్యాటరీని తిరిగి కలిపినప్పుడు ఇన్ప్రుమెంట్ పానెల్ లైట్ల కాంతి తీవ్రత తిరిగి మొదటికి వస్తుంది. మీ ప్రాధాన్యతల కనుగుణంగా కాంతి తీవ్రతని తిరిగి సరిచేసుకోండి.*

**ఇంధనపు మోడ్లు (ఉంటే)**
వాహనంలో పెట్రోల్, ఆటో మరియు తప్పనిసరి అయిన సి.ఎన్.జి. అనే మూడు ఇంధనపు మోడ్లు ఉన్నాయి. వీటిని డ్రైవర్డైపన స్టీరింగు వీల్కి కుడిచేతి వైపున ఉన్న ఎంచుకునే మీట(1)ని నొక్కటం ద్వారా వాటిని ఎంచుకోవచ్చు.



77PM02005


**పెట్రోల్ మోడ్**



77PM02002

ఈ మోడ్లో వాహనం పెట్రోల్తో స్టార్ట్ అయి పెట్రోల్ మోడ్లోనే పనిచేస్తుంటుంది. ఈ మోడ్లో పెట్రోల్ సూచిక నిరంతరాయంగా కనిపిస్తూంటుంది మరియు సి.ఎన్.జి. సూచిక "ఆఫ్ చేయు" చేయబడి ఉంటుంది.

**ఆటో మోడ్**



77PM02003


ఈ మోడ్లో ఇంజన్ పెట్రోల్ మోడ్లో స్టార్ట అయి, నిర్దేశించబడిన వేడికి చేరగానే అనియంత్రితంగా సి.ఎన్.జి.కి మారుతుంది. ఇగ్నిషన్ స్విచ్చి ON చేసినప్పుడు, వాహనం "ఆటోమోడ్"లో వాహనం స్టార్ట అయితే డిస్ప్లే పైన సి.ఎన్.జి. సూచిక వెలుగుతూ, ఆరుతూ ఉంటుంది, పెట్రోల్ సూచిక కనిపిస్తూ ఉంటుంది. సి.ఎన్.జి.కి మారిన తర్వాత సి.ఎన్.జి సూచిక కనిపిస్తూ ఉంటుంది మరియు పెట్రోల్ సూచిక అనియంత్రితంగా ఆఫ్ అవుతుంది.

*గమనిక:*
- *ఇంజన్ యొక్క జీవితకాలం పెంచటానికై వాహనాన్ని ఎల్లప్పుడూ ఆటోమోడ్ లేదా పెట్రోల్ మోడ్లో స్టార్ట చేయటం సిఫారసు చేయబడుతుంది.*
- *వాహనం స్టార్ట చేసినప్పుడు పరిసరాలు/ ఇంజన్ ఉష్ణోగ్రత సున్న డిగ్రీల సెల్సియస్ కన్నా తక్కువ ఉంటే ఇంధనం సి.ఎన్.జి.కి మారకపోవచ్చు. అటువంటి సందర్భంలో, ఇంజన్ వేడెక్కే వరకు పెట్రోల్ మోడ్లో నడిపి,*

*సి.ఎన్.జి.కి మారటానికి రీస్టార్ట చేయటానికి ప్రయత్నించండి.*

**తప్పనిసరిఅయిన సి.ఎస్.జి. మోడ్**

ఉదాహరణ




77PM02004

ఇది అత్యవసర పరిస్థితుల్లో, మరియు పెట్రోల్ టాంకులో పెట్రోల్ లేనప్పుడు ఉపయోగించే మోడ్. ఈ మోడ్లో వాహనం సి.ఎన్.జి. మోడ్లో స్టార్ట అయి సి.ఎన్.జి. మోడ్లోనే నడుస్తుంది. ఇగ్నిషన్ “ON” చేసి ఇంజన్ పనిచేయకుండా ఉన్నప్పుడు సి.ఎన్.జి. సూచిక కనబడే వరకు మార్చుకునే మీటని నొక్కి ఉంచండి. ఈ మోడ్లో సి.ఎన్.జి సూచిక కనబడుతూ ఉండి, పెట్రోల్ సూచిక “ఆఫ్ చేయు” చేయబడి ఉంటుంది.

*గమనిక:*

- *పెట్రోల్ టాంకులో తగినంత పెట్రోల్ ఉంచాలని సిఫారసు చేయబడింది.*
- *పరిసరాలు ఇంజన్ ఉష్ణోగ్రత సున్నా డిగ్రీల సెల్సియస్ కన్నా తక్కువగా ఉంటే వాహనం తప్పనిసరి అయిన సి.ఎన్.జి. మోడ్లో స్టార్ట కాకపోవచ్చు. అప్పుడు వాహనాన్ని ఆటో మోడ్లో స్టార్ట చేయటం సిఫారసు చేయబడింది.*

**సి.ఎస్.జి. మోడ్నుంచి పెట్రోల్ మోడ్కి అనియంత్రితంగా మారటం**

ఇంజన్ పనిచేస్తూ ఉన్నప్పుడు సి.ఎన్.జి. అయిపోతే వాహనం అనియంత్రితంగా సి.ఎన్.జి. మోడ్ నుంచి పెట్రోల్ మోడ్కి మారుతుంది మరియు సి.ఎన్.జి. పనిచేయటంలేదని సూచించే హెచ్చరిక లైటు వెలుగుతూ ఆరుతూ ఉంటుంది. పెట్రోల్ సూచిక నిరంతరాయంగా వెలిగే ఉంటుంది మరియు సి.ఎన్.జి. సూచిక అనియంత్రితంగా ఆఫ్ అయిపోతుంది.


ఈ సమాచారాన్ని గుర్తించటానికి మార్చుకునే మీటని ఒకసారి నొక్కండి. మార్చుకునే మీటని నొక్కిన తర్వాత సి.ఎన్.జి. పనిచేయటంలేదనే హెచ్చరిక లైటు వెలుగుతూ ఆరుతూ ఉండటం ఆగిపోయి, పెట్రోల్ సూచిక నిరంతరాయంగా వెలుగుతూ ఉంటుంది. అయితే సి.ఎన్.జి.ని తిరిగి నింపేవరకు ఇగ్నిషన్ ఆన్ - ఇగ్నిషన్ ఆఫ్ చేసిన ప్రతిసారీ సి.ఎన్.జి. పనిచేయటంలేదని సూచించే లైటు వెలుగుతూ ఆరుతూ ఉంటుంది. సి.ఎన్.జి.ని నింపిన తర్వాత సి.ఎన్.జి.కి మారటానికి మార్చుకునే మీటని ఒకసారి నొక్కండి. అప్పుడు వాహనం సి.ఎన్.జి.తో నడవగలదు.

*గమనిక:*

- *సి.ఎన్.జి. మోడ్ నుంచి పెట్రోల్ మోడ్కి మోడ్కి అనియంత్రితంగా మారే స్థితిలో ఇంజన్ ఆగిపోవటాన్ని నివారించటానికి తగిన పరిమాణంలో పెట్రోల్ ఉంచాలని సిఫారసు చేయబడింది.*
- *మార్చుకునే మీటని ఒకసారి నొక్కిన తర్వాత కూడా సి.ఎన్.జి. పనిచేయటంలేదని హెచ్చరించే లైటు వెలుగుతూ ఆరుతూ ఉండటం ఆగకపోతే, వాహనాన్ని దగ్గరలో ఉన్న అధీకృత మారుతి సుజుకి కమర్షియల్ వర్కషాప్లో తనిఖీ చేయించండి.*

**హెచ్చరిక మరియు సూచిక లైట్లు**

**బ్రేక్ వ్యవస్థ వార్నింగ్ లైటు**



82K170

వాహనం యొక్క నిర్దేశకాలను బట్టి పనిచేసే విధానాలు నాలుగు రకాలుగా ఉన్నాయి.

1) ఇగ్నిషన్ స్విచ్చిని “ON” చేయగానే లైట్ తేలికగా వెలుగుతుంది.
2) ఇగ్నిషన్ స్విచ్చిని “ON” చేసి ఉంచి పార్కింగ్ బ్రేక్ వేసిఉన్నప్పుడు లైట్ వెలుగుతుంది.
3) పై పరిస్థితుల్లో ఒకటి లేదా రెండూ ఉన్నప్పుడు లైటు వెలుగుతుంది.
4) బ్రేక్ ఫ్లూయిడ్ రిజర్వాయర్లో బ్రేక్ ఫ్లూయిడ్ ఉండవలసినదానికన్నా తక్కువగా ఉన్నప్పుడు కూడా లైటు వెలుగుతుంది.

బ్రేక్ ఫ్లూయిడ్ రిజర్వాయర్లో బ్రేక్ ఫ్లూయిడ్ ఉండవలసినంత ఉన్నప్పుడు, ఇంజను స్టార్టచేసి పార్కింగ్ బ్రేక్ని పూర్తిగా తీసివేస్తే లైటు వెలగటం ఆగిపోవాలి.

మీరు వాహనాన్ని నడుపుతున్నప్పుడు బ్రేక్ వ్యవస్థ వార్నింగ్ లైటు వెలిగితే వాహనం బ్రేక్ వ్యవస్థలో ఏదో లోపం ఉన్నట్లు. ఇది జరిగితే మీరు:

1) రోడ్డు ప్రక్కగా వాహనాన్ని జాగ్రత్తగా నిలిపివేయాలి.

**⚠ హెచ్చరిక**

**గుర్తుంచుకోండి,ఆగటానికి ముందు ఎక్కువ దూరం ప్రయాణించవలసి రావచ్చు, పెడల్ని బలంగా నొక్కవలసి రావచ్చు, పెడల్ సాధారణం కన్నా క్రిందకి వెళ్ళచ్చు.**


2) రోడ్డుకి వారగా స్టార్ట చేసి, ఆపి, బ్రేకులను జాగ్రత్తగా పరీక్షించండి.
   – అది సురక్షితంగా ఉందనుకుంటే, బాగుచేయించటానికి దగ్గరలో ఉన్న డీలర్ దగ్గరికి తక్కువ వేగంతో వెళ్ళండి, లేదా
   – దగ్గరలో ఉన్న అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్షప్ దగ్గరకి బాగుచేయించటానికై వేరే వాహనం సహాయంతో లాక్కెళ్ళండి.

**⚠ హెచ్చరిక**

**ఈ క్రిందివాటిలో ఏదైనా పరిస్థితి తలెత్తితే, వెంటనే మీ అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్షప్ని మీ బ్రేకు వ్యవస్థని తనిఖీ చేయమని అడగండి.**
- **ఇంజన్ని స్టార్ట చేసినప్పటికీ మరియు ఇంజన్ని స్టార్ట చేసినప్పటికీ మరియు పార్కింగ్ బ్రేక్ పూర్తిగా తీసివేసినప్పటికీ బ్రేక్ వ్యవస్థ వార్నింగ్ లైటు ఆరిపోకపోతే.**
- **ఇగ్నిషన్ స్విచ్చి “ON” చేసినప్పుడు బ్రేక్ వ్యవస్థ వార్నింగ్ లైట్ వెలగకపోతే.**
- **వాహనం నడుపుతూ ఉన్నప్పుడు ఏ సమయంలోనైనా బ్రేక్ వ్యవస్థ వార్నింగ్ లైట్ వెలిగితే.**

*గమనిక:*
*బ్రేక్ వ్యవస్థ దానంతటదే సరిచేసుకునేది కావున, బ్రేక్ ప్యాడ్లు అరిగిపోతే ఫ్లూయిడ్ స్థాయి తగ్గిపోతుంది. బ్రేక్ ఫ్లూయిడ్ రిజర్వాయర్ని తిరిగి నింపటం సాధారణంగా చేసే నిర్వహణ కార్యక్రమంగా పరి గణించబడుతుంది.*

### లోపం ఉందని తెలిపే ఇండికేటర్ లైటు



63J031


మీ వాహనం కంప్యూటర్ నియంత్రిత ఉద్గార నియంత్రణ వ్యవస్థని కలిగిఉంది. ఉద్గార నియంత్రణ వ్యవస్థని సర్వీస్ చేయించవలసిన అవసరాన్ని సూచించటానికి ఇనుస్ట్రమెంట్ పానెల్ పైన ఒక లోపం తలెత్తినప్పుడు సూచించే లైటు ఉంటుంది. ఈ లోపంతలెత్తినప్పుడు సూచించే లైటు మీరు ఇగ్నిషన్ స్విచ్చిని “ON” చేయగానే పనిచేస్తోందని తెలియచేయటానికి వెలిగి, మీరు ఇంజన్ స్టార్ట చేయగానే ఆరిపోతుంది.

ఈ లోపంతలెత్తినప్పుడు సూచించే లైటు ఇంజన్ పనిచేస్తున్నప్పుడు ఆరిపోకపోతే ఉద్గార నియంత్రణ వ్యవస్థలో లోపం ఉన్నట్లు. ఆ లోపాన్ని సరిచేయటానికి దగ్గరలో ఉన్న

అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ని దగ్గరికి వాహనాన్ని తీసుకెళ్ళండి.

| నోటీసు |
| --- |
| **ఈ లోపం తలెత్తినప్పుడు సూచించే లైటు వెలుగుతున్నప్పుడు వాహనాన్ని నడపటం కొనసాగిస్తే వాహనం ఉద్గార నియంత్రణ వ్యవస్థకి శాశ్వత నష్టం కలగవచ్చు. అది వాహనం ఇంధన సామర్థ్యం ఇంకా నడిచే సామర్థ్యంపై ప్రభావం చూపవచ్చు.** |

**ఆయిల్ ప్రెజర్ లైట్**




50G051

ఈ లైటు ఇగ్నిషన్ స్విచ్చిని “ON” చేయగానే వెలిగి ఇంజన్ స్టార్ట అవగానే ఆరిపోతుంది. లైటు వెలిగి అలాగే ఉండిపోతే ఆయిల్ పీడనం తగినంతగా లేనట్లు. నడుపుతున్నప్పుడు ఈ లైటు వెలిగితే వీలైనంత త్వరగా వాహనాన్ని రోడ్డు పక్కకి తీసి ఇంజను ఆపివేయండి.

ఆయిల్ స్థాయిని తనిఖీ చేసి అవసరమైతే సిఫారసు చేయబడిన ఇంజన్ ఆయిల్ని పోయండి. తగినంత ఆయిల్ ఉంటే వాహనాన్ని తిరిగి నడిపే ముందు లూబ్రికెంట్ వ్యవస్థని అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ని చేత తనిఖీ చేయించాలి.

| నోటీసు |
| --- |
| **• ఈ లైటు వెలిగి ఉండగా మీరు ఇంజను పనిచేయిస్తే అది తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది.<br>• ఆయిల్ పోసే అవసరాన్ని తెలుసుకోవటానికి ఆయిల్ ప్రెజర్ లైట్ సూచికపై ఆధారపడకండి. ఇంజన్ ఆయిల్ స్థాయిని క్రమమైన కాలవ్యవధుల్లో తనిఖీ చేయండి.** |

**ఛార్జింగ్ లైట్**



50G052

ఈ లైటు ఇగ్నిషన్ స్విచ్ని “ON” చేయగానే వెలిగి, ఇంజను స్టార్ట చేయగానే ఆరిపోతుంది. ఈ లైటు వెలిగి అలాగే ఉంటే బ్యాటరీ ఛార్జింగ్ వ్యవస్థలో ఏదో లోపం తలెత్తినట్లు. ఇంజను పనిచేస్తున్నప్పుడు ఈ లైటు వెలిగితే ఛార్జింగ్ వ్యవస్థని మీ మారుతి సుజుకీ కమర్షియల్ డీలర్చేత తనిఖీ చెయించాలి.

**డ్రైవర్ సీటు బెల్ట్ వార్నింగ్ లైటు/ఫ్రంట్ ప్యాసింజర్ సీటు బెల్ట్ వార్నింగ్ లైటు** (ఉంటే)




60G049

డ్రైవర్ లేదా ఫ్రంట్ ప్యాసింజర్ అతడి లేదా ఆమె సీటు బెల్టుని పెట్టుకోకపోతే, లైటు ఆన్/ఆఫ్ అవుతూ వెలుగుతుంది.

సీటు బెల్ట్ రిమైండర్ యొక్క వివరాల కొరకు, ఈ సెక్షన్లోని ‘‘సీటు బెల్టులు మరియు పిల్లల నిరోధక వ్యవస్థలు’’ రిఫర్ చేయండి.

### అధిక ఇంజన్ కూలెంట్ ఉష్ణోగ్రత హెచ్చరిక లైట్ (ఎరుపు రంగు)




54G344

ఇగ్నిషన్ స్విచ్ని "ON" చేయగానే ఈ లైటు పనిచేస్తోందని తెలుసుకోవటం కోసమై ఒకసారి వెలుగుతుంది. నడుపుతున్నప్పుడు ఈ లైటు వెలుగుతూ, ఆరుతూ ఉంటే ఇంజన్ వేడెక్కుతున్నట్లు. అధికంగా వేడెక్కటానికి దారితీసే డ్రైవింగ్ పరిస్థితులకు దూరంగా ఉండండి. ఈ లైటు వెలుగుతూ ఆరుతూ కాకుండా వెలిగే ఉంటే ఇంజన్ అధికంగా వెడెక్కినట్లు. "అత్యవసర సర్వీసు" విభాగంలోని "ఇంజన్ అధికంగా వెడెక్కితే"లో సూచనలను పాటించండి.

| *నోటీసు* |
|---|
| **ఇంజన్ అధిక వేడికి గురయినట్లు సూచించే లైటు వెలిగినప్పటికీ మీరు వాహనాన్ని నడిపితే ఇంజన్ తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది.** |


### టర్న్ సిగ్నల్ ఇండికేటర్స్



50G055

మీరు ఎడమ లేదా కుడి టర్న్ సిగ్నల్స్ని ఆన్ చేస్తే, ఇనుస్టమెంట్ పానెల్ పైన దానికి సంబంధించిన ఆకుపచ్చ రంగు బాణం గుర్తు టర్న్ సిగ్నల్ లైట్లతో పాటు వెలుగుతూ ఆరుతూ ఉంటుంది. మీరు అడ్డంకిని గురించి హెచ్చరించే స్విచ్ని ఆన్ చేసినప్పుడు అన్ని టర్న్ సిగ్నల్ లైట్లతో పాటు రెండు బాణం గుర్తులూ వెలుగుతూ ఆరుతూ ఉంటాయి.

### మెయిన్ బీమ్ (హై బీమ్) ఇండికేటర్ లైట్



50G056

హెడ్లైట్ మెయిన్ బీమ్స్ (హై బీమ్స్) ఆన్ చేయబడినప్పుడు ఈ ఇండికేటర్ ఆన్ అవుతుంది.

### ఫ్యూయల్ ఫిల్టర్ వార్నింగ్ లైట్ (ఉంటే)




60A541

ఈ లైటు ఇగ్నిషన్ స్విచ్ని "ON" చేయగానే కొన్ని సెకన్ల పాటు వెలగటం వల్ల అది పనిచేస్తోందనీ మనం తెలుసుకోవచ్చు.

నడుపుతున్నప్పుడు ఈ లైటు వెలిగితే ఫ్యూయల్ ఫిల్టర్లోకి నీరు చేరే ఉండే అవకాశం ఉంది. వీలైనంత త్వరగా నీటిని తీసివేయాలి. నీటిని తీసివేసే వివరాలకోసం "తనిఖీ మరియు నిర్వహణ" విభాగంలో "ఇంధనపు ఫిల్టర్" విభాగాన్ని చూడండి.


### గ్లో ప్లగ్ ఇండికేటర్ లైట్ (ఉంటే)



60A543

కూలెంట్ ఉష్ణోగ్రత తగినంత చల్లగా ఉన్నప్పుడు, ఇగ్నిషన్ స్విచ్చిని “ON” చేస్తే ఈ లైటు వెలుగుతుంది. గ్లో ప్లగ్ ఇంజన్ స్టార్ట్ అవటానికి తగినంత వేడిని పొందగానే ఈ లైటు ఆరిపోతుంది.

### సి.ఎస్.జి. పనిచేయట్లేదని హెచ్చరించే లైటు (ఉంటే)





77PMC015

ఇగ్నిషన్ స్విచ్చిని “ON” చేసినప్పుడు, ఈ సి.ఎన్.జి. పనిచేయటంలేదని హెచ్చరించే లైటు, లైటులో ఎటువంటి లోపం లేదని సరిచూసుకోవటానికై ఒకసారి వెలుగుతుంది.

- సి.ఎన్.జి. పనిచేయటంలేదని హెచ్చరించే లైటు ఇగ్నిషన్ "ON" చేసినప్పుడు వెలిగి అలాగే ఉంటే, సి.ఎన్.జి. వ్యవస్థలో ఏదో లోపం తలెత్తినట్లు. మీ వాహనాన్ని వెంటనే అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్లో పరీక్ష చేయించండి.
- ఇంజన్ పనిచేస్తున్నప్పుడు సి.ఎన్.జి. పనిచేయటంలేదని హెచ్చరించే లైటు వెలుగుతూ ఆరుతూ ఉంటే, సి.ఎన్.జి. వ్యవస్థలో ఏదో లోపం తలెత్తినట్లు. దానివల్ల వాహనం సి.ఎన్.జి. మోడ్లో నిరంతరాయంగా నడవలేకపోవచ్చు మరియు అనియంత్రితంగా పెట్రోల్ మోడ్లోకి మారవచ్చు. అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్లో మీ వాహనాన్ని పరీక్ష చేయించండి.

*గమనిక:*
*ఇగ్నిషన్ స్విచ్చి "ON" లో ఉండి ఇంజన్ పనిచేయనప్పుడు సి.ఎన్.జి. లైటు వెలుగుతూ ఆరుతూ ఉండటం ఇంధనపు మూత తెరచి ఉండటాన్ని సూచిస్తుంది. ఈ పరిస్థితిలో వాహనం స్టార్ట్ కాదు. వాహనాన్ని స్టార్ట్ చేయటానికి మూతను మూసి ఉంచండి.*

### లైటింగ్ కంట్రోల్ లివర్





65D611

**⚠ హెచ్చరిక**

**గాయాలయ్యే అవకాశాల్ని తగ్గించుకోవటానికి, స్టీరింగ్ వీల్లోకుండా కంట్రోల్లను వాడకండి.**

## లైటింగ్ ఆపరేషన్

ఉదాహరణ




77PH110

లైట్లను ఆన్ చేయటానికి లేదా ఆఫ్ చేయటానికి, ఈ లివర్ చివరన ఉన్న మీటని తిప్పండి. మూడు స్థితులు ఉన్నాయి:

**OFF (ఆఫ్)**
అన్ని లైట్లు ఆఫ్ చేయబడ్డాయి.




ముందువైపు పొజిషన్ లైట్లు, వెనుక లైట్లు, లైసెన్స్ ప్లేట్ లైట్లు ఇంకా ఇనుస్టమెంట్ లైట్లు వెలుగుతాయి కానీ హెడ్ లైట్లు ఆఫ్ చేయబడి ఉంటాయి.



ముందువైపు పొజిషన్ లైట్లు, వెనుక లైట్లు, లైసెన్స్ ప్లేట్ లైట్లు ఇంకా ఇనుస్టమెంట్ లైట్లు మరియు హెడ్ లైట్లు ఆన్ చేయబడతాయి.

ఉదాహరణ




77PH111

హెడ్ లైట్లు ఆన్ చేసినప్పుడు హై బీమ్స్ (మెయిన్ బీమ్స్) వెలగటానికి లివర్ని ముందుకు నెట్టండి లేదా లో బీమ్స్ వెలగటానికి లివర్ని మీ వైపుకు లాక్కోండి. హై బీమ్స్ (మెయిన్ బీమ్స్) వెలుగుతున్నప్పుడు, ఇనుస్టమెంట్ పానెల్ పైన మెయిన్ బీమ్ (హై బీమ్) ఇండికేటర్ లాంప్ వెలుగుతుంది. పాసింగ్ సిగ్నల్లా కొద్దిసేపు హై బీమ్స్ (మెయిన్ బీమ్స్)ని ఆన్ చేయాలనుకున్నప్పుడు లివర్ని కొద్దిగా మీవైపు లాక్కుని సిగ్నల్ పూర్తికాగానే వదిలివేయండి.

## హెడ్లైట్ లెవలింగ్ స్విచ్

ఉదాహరణ




77PH010

ఈ స్విచ్చిని తిప్పటం ద్వారా మీ వాహనంలోని లోడు పరిస్థితిని బట్టి హెడ్లైట్ బీమ్ని సరిచేసుకోవచ్చు. ఈ క్రింద ఉన్న ఛార్టు వేర్వేరు లోడు పరిస్థితులకు తగిన స్విచ్ స్థితిని తెలుపుతుంది.


**(రెండు ఇంధనాలతో పనిచేసే ఇంజన్ మోడల్ కొరకు)**

| వాహనం లోడు స్థితి | స్విచ్చి స్థితి |
|---|---|
| డ్రైవర్ మాత్రమే | 0 |
| డ్రైవర్ + పూర్తిగా సరుకు (లోడు ప్లా ట్ఫారంపై లోడు ఉంచే చోట సమానంగా సర్దబడింది). | 2 |

**(డీజిల్ ఇంజిన్ మోడల్ కొరకు)**

| వాహనం లోడు స్థితి | స్విచ్చి స్థితి |
|---|---|
| డ్రైవర్ మాత్రమే | 0 |
| డ్రైవర్ + పూర్తిగా సరుకు (లోడు ప్లాట్ఫారంపై లోడు ఉంచే చోట సమానంగా సర్దబడింది). | 3 |

లైటింగ్ కంట్రోల్ లివర్





65D611

> **⚠ హెచ్చరిక**
>
> **గాయాలయ్యే అవకాశాల్ని తగ్గించుకోవటానికి, స్టీరింగ్ వీల్లో కుండా కంట్రోల్లను వాడకండి.**

**టర్న్ సిగ్నల్ని పనిచేయించటం**


ఇగ్నిషన్ స్విచ్చి "ON" చేసినప్పుడు ఈ లివర్ని పైకి క్రిందకి కదల్చటం ద్వారా కుడి లేదా ఎడమ టర్న్ సిగ్నల్ని పనిచేయించవచ్చు.




77PH112

సిగ్నల్ ఇవ్వటానికి లివర్ని పైకి లేదా క్రిందకి కదల్చండి. తిరగటం పూర్తవగానే సిగ్నల్ ఆగిపోయి లివర్ సాధారణ స్థితికి తిరిగివస్తుంది.

**అపాయ హెచ్చరిక స్విచ్చి**




77PH028


(1) ఆన్
(2) ఆఫ్

అడ్డంకిని హెచ్చరించే లైట్లను వెలిగించటానికి, అడ్డంకిని హెచ్చరించే స్విచ్చిని పైకి లాగండి. అన్ని టర్న్ సిగ్నల్ లైట్లు ఇంకా రెండు టర్న్ సిగ్నల్ సూచికలు ఒకేసారి వెలుగుతూ ఆరుతూ ఉంటాయి. ఈ లైట్లను ఆఫ్ చేయటానికి స్విచ్చి క్రిందకి నొక్కండి.

అత్యవసర పార్కింగ్ సమయంలో ఇతర వాహనాలను హెచ్చరించటానికి లేదా ఇతరత్రా మీ వాహనం మిగిలిన వాహనాలకి అడ్డంకిగా ఉన్నపుడు అడ్డంకిని హెచ్చరించే లైట్లను ఉపయోగించండి.

## విండ్షీల్డ్ వైపర్ మరియు వాషర్ లీవర్

ఉదాహరణ



65D611

**⚠ హెచ్చరిక**


**గాయాలయ్యే అవకాశాల్ని తగ్గించుకోవటానికి, స్టీరింగ్ వీల్లో కుండా కంట్రోల్లను వాడకండి.**

### వైపర్ని పనిచేయించటం

ఇగ్నిషన్ స్విచ్ని "ON" చేసి ఉన్నప్పుడు మీరు వైపర్ లివర్ని ఉపయోగించవచ్చు.

## విండ్షీల్డ్ వైపర్స్

ఉదాహరణ





77PM02015

విండ్షీల్డ్ వైపర్స్ని ఆన్ చేయటానికై లివర్ చివర ఉన్న మీటని ఏదోఒక స్థాయికి తిప్పండి. "LO" స్థాయిలో వైపర్లు స్థిరమైన తక్కువ వేగంతో పనిచేస్తుంటాయి. "HI" స్థాయిలో వైపర్లు స్థిరమైన ఎక్కువ వేగంతో పనిచేస్తుంటాయి. వైపర్లను ఆపివేయటానికి లివర్ని వెనక్కి "OFF" స్థాయికి తిప్పండి.

## విండ్షీల్డ్ వాషర్ అమర్చబడి ఉన్నప్పుడు (ఉంటే)

ఉదాహరణ




77PM02016

విండ్షీల్డ్ ద్రావణాన్ని స్ప్రే చేయటానికి లీవర్ని మీవైపుకు లాగండి.

**⚠ హెచ్చరిక**


**విండ్షీల్డ్ శుభ్రంచేసే ద్రావణాన్నుంచే రిజర్వాయర్లో రేడియేటర్ యాంటీఫ్రీజ్ని ఉపయోగించకండి. అది విండ్షీల్డ్పైన స్ప్రేచేసినప్పుడు మీ దృగ్గోచరతని తీవ్రంగా దెబ్బతీస్తుంది, మరియు మీ వాహనపుపెయింట్ని కూడా పాడుచేస్తుంది.**

**నోటీసు**

విండ్షీల్డ్ వాషర్ మరియు వాషర్ వ్యవస్థ భాగాలను చెడిపోకుండా కాపాడటానికై మీరు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి:

- విండ్షీల్డ్ని శుభ్రపరిచే ద్రావణం స్ప్రే చేయబడనప్పుడు లీవర్ని పట్టుకుని ఉండకండి. దీనివల్ల వాషర్ మోటార్ చెడిపోవచ్చు.
- పొడిగా ఉన్న విండ్షీల్డ్నుండి మురికిని తొలగించటానికి ప్రయత్నించకండి. దీనివల్ల విండ్షీల్డ్ మరియు వైపర్ బ్లేడ్లు చెడిపోవచ్చు. వైపర్ని వాడటానికి ముందు ఎల్లప్పుడూ విండ్షీల్డ్ని శుభ్రపరిచే ద్రావణంతో తడపండి.
- వైపర్లను ఉపయోగించే ముందు వైపర్ బ్లేడ్లనుండి మంచు లేదా గడ్డకట్టిన మంచును తొలగించండి.
- క్రమం తప్పకుండా శుభ్రపరిచే ద్రావణాన్ని తనిఖీచేస్తూ ఉండండి. వాతావరణం బాగుండనప్పుడు తరచుగా తనిఖీ చేస్తూ ఉండండి.
- వాతావరణం చల్లగా ఉన్నప్పుడు ద్రావణం గడ్డకట్టేంతగా ఉష్ణోగ్రత తగ్గినప్పుడు, వ్యాకోచించటానికి తగినంత ఖాళీని ఉంచటానికై శుభ్రపరిచే ద్రావణాన్ని రిజర్వాయర్లో 3/4 వంతు వరకు మాత్రమే నింపండి.


## హారన్




77PH029

హారన్ని మోగించటానికి స్టీరింగ్ వీల్ యొక్క హారన్ మీటని నొక్కండి. ఇగ్నిషన్ స్విచ్ ఏ స్థాయిలో ఉన్నప్పటికీ హారన్ మోగుతుంది.

## సి.ఎస్.జి. సిలెండర్ హెచ్చరిక లేబుల్ (ఉంటే)





77PM02006

ఈ లేబుల్ని సి.ఎన్.జి. సిలెండర్ పైన మీరు చూడవచ్చు.

## సి.ఎస్.జి. హెచ్చరిక లేబుల్ (ఉంటే)

### ముందు డ్రైవర్ డోర్

ఉదాహరణ





77PM02007

సి.ఎన్.జి. హెచ్చరిక లేబుల్ ముందు కుడిచేతి తలుపుపై ఉటుంది.


## సి.ఎస్.జి. మాన్యువల్ షట్ ఆఫ్ వాల్వ్ (ఉంటే)

ఉదాహరణ




77PM02011


ఉదాహరణ




77PM02014


## కుడిచేతి వైపు (ఆర్.హెచ్.ఎస్.)

ఉదాహరణ




77PM02012

## ఎడమచేతి వైపు (ఎల్.హెచ్.ఎస్.)



77PM02013

మాన్యువల్ షట్ ఆఫ్ వాల్వ్ వాహనపు బాడీ క్రింద ఇవ్వబడిన సి.ఎన్.జి. సిలెండర్లైపన ఉంటుంది.
వాహనపు బాడీ క్రింద రెండు సి.ఎన్.జి. సిలెండర్లు ఉంటాయి, ప్రతిదానికి ఒక మాన్యువల్ షట్ ఆఫ్ వాల్వ్ ఉంటుంది.
ఈ మాన్యువల్ షట్ ఆప్ వాల్వ్ 1 మరియు వాల్వ్ 2లు వరుసగా కుడిచేతి వైపునుండి (ఆర్.హెచ్.ఎస్.) మరియు ఎడమచేతి వైపు (ఎల్.హెచ్.ఎస్.) నుండి ఉపయోగించవచ్చు.
రెండు సి.ఎన్.జి. సిలెండర్ల పై ఉన్న ఈ మాన్యువల్ షట్ - ఆఫ్ వాల్వ్‌ను మూయటం ద్వారా సి.ఎన్.జి. సరఫరాని ఆపివేయవచ్చు.

**వాల్వ్‌ను మూయటం:** ఇంజన్కు సి.ఎన్.జి. సరఫరాను మూసివేయటానికి మీటను పూర్తిగా సవ్యదిశలో (వీక్షణం A నుండి) తిప్పండి.

**వాల్వ్‌ను తెరవటం:** ఇంజన్కు సి.ఎన్.జి. సరఫరాను మూసివేయటానికి మీటను పూర్తిగా అపసవ్యదిశలో (వీక్షణం A నుండి) తిప్పండి.

**⚠ జాగ్రత్త**

**మీరు మాన్యువల్ షట్ ఆఫ్ వాల్వ్ 2 (ఎల్.హెచ్.ఎస్.)ను ఉపయోగించేటప్పుడు మీ చేయి బయటికి పంపే గొట్టానికి తగలకుండా జాగ్రత్త పడండి. వాహనం నడిపిన తర్వాత బయటికి పంపే గొట్టాం మీ చేతిని కాల్చేంత వేడిగా ఉంటుంది..**

*గమనిక:*
- *మాన్యువల్ షట్-ఆఫ్ వాల్వ్‌ను పూర్తిగా తెరవకపోతే ఇంజన్ సరిగా పనిచేయకపోవచ్చు.*
- *మాన్యువల్ షట్-ఆఫ్ వాల్వ్ మూసి ఉన్నప్పుడు సిలెండరులోకి సి.ఎన్.జి.ని నింపటం సాధ్యంకాదు.*

*గమనిక:*
- *నిబంధనల ప్రకారం, సి.ఎన్.జి. సిలెండరు గుర్తింపు ప్లేటుపై పేర్కొన్నట్లుగా మొదటిసారి పరీక్షించిన తేదీనుండి ప్రతి మూడు (3) సంవత్సరాలకొకసారి సి.ఎన్.జి. సిలెండరును పరీక్ష చేయించి ధృవపత్రాన్ని తీసుకోవాలి.*
- *వినియోగదారుడు వాహనాన్ని ప్రభుత్వంచే అనుమతి పొందిన పరీక్షించే సంస్థ వద్దకు తీసుకువెళ్ళాలి.*
- *సిలెండరును పరీక్షచేయించకపోతే సి.ఎన్.జి. సరఫరా చేసే స్టేటషన్లలో సి.ఎన్.జి.ని నింపటానికి నిరాకరించవచ్చు, లేదా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వాహనాన్ని స్వాధీనపరచుకోవచ్చు.*
- *సి.ఎన్.జి. సిలెండరును పరీక్షించటానికయ్యే ఖర్చులన్నింటినీ వినియోగదారుడే భరించాలి.*
- *ప్రభుత్వ నిబంధన ప్రకారం సి.ఎన్.జి. సిలెండరు గుర్తింపు ప్లేటుపై పేర్కొన్నట్లుగా మొదటిసారి పరీక్షించిన తేదీనుండి 20 సంవత్సరాలకి సి.ఎన్.జి. సిలెండరును వదిలివేయాలి.*
- *వినియోగదారులు వారి సొంత ఖర్చులతోనే సిలెండరును ప్రభుత్వ అనుమతి పొందిన తుక్కు సామానుల సంస్థ వద్ద వదిలివేయాలి.*
- *ఎవ్వరూ కూడా, సబ్రూలు (2) ప్రకారం సిలిండరును మరమ్మత్తు చేసినప్పుడు, దాని మరమ్మత్తు గురించిన పూర్తి వివరాలు తెలిపి, మరమ్మత్తు చేసినవారినుండి తీసుకున్న పరీక్షల, మరమ్మత్తుల వివరాలతో కూడిన ధృవపత్రాన్ని ముఖ్య పర్యవేక్షణాధికారికి*

*సమర్పించి వారి అనుమతి తీసుకోకుండా ఏ గ్యాసుతోనూ నింపరాదు.*

**⚠ హెచ్చరిక**


- **సిలెండర్ అసెంబ్లీ నుండి సిలెండర్ వాల్వును ఎప్పుడూ వేరుచేయకండి. ఏదైనా సహాయం కావలసివస్తే అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ని సంప్రదించండి.**
- **సిలెండర్ని శుభ్రం చేయటానికి ఎప్పుడూ ప్రయత్నించకండి. ఏదైనా సమస్య ఉంటే, అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ని సంప్రదించండి.**
- **ఒకసారి మార్చిన / సిలెండర్ అసెంబ్లీనుండి తొలగించిన సిలెండర్ వాల్వుని తిరిగి ఉపయోగించకండి.**
- **ఇంజన్ ఆగిపోయేవరకు సిలెండర్లోని సి.ఎస్.జి.ని ఉపయోగించినప్పటికీ, టాంకులో వత్తిడితో ఉన్న కొద్ది పరిమాణంలో సి.ఎస్.జి. మిగిలి ఉంటుంది.**

# మీ వాహనాన్ని నడపటం

విడుదలయ్యే వాయువుల గురించి హెచ్చరిక ................................ 3-1
రోజు తనిఖీ చేసుకోవలసిన వాటి జాబితా.................................... 3-1
ఇంజన్ ఆయిల్ వినియోగం........................................................ 3-2
ఇగ్నిషన్ స్విచ్చి ....................................................................... 3-2
పార్కింగ్ బ్రేక్ లీవర్ ................................................................ 3-4
పెడల్ ...................................................................................... 3-5
ఇంజన్ను స్టార్ట చేయటం............................................................ 3-5
గేర్లు మార్చడం ........................................................................ 3-7
బ్రేక్లు వేయటం ......................................................................... 3-8

## విడుదలయ్యే వాయువుల గురించి హెచ్చరిక

ఉదాహరణ



82DY03

**⚠ హెచ్చరిక**

**విడుదలయ్యే వాయువులను పీల్చకండి. విడుదలయ్యే వాయువుల్లో కార్బన్ మోనాక్సైడ్ ఉంటుంది. ఇది విషపూరితమైనది, దీనికి రంగు, వాసన ఉండదు. కార్బన్ మోనాక్సైడ్ని గుర్తించటం కష్టం కాబట్టి, ఆ వాయువు మీ వాహనంలోకి ప్రవేశించకుండా ఉండటానికి ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోండి.**

- **గారేజ్లో లేదా ఇతర మూసిఉన్న ప్రదేశాల్లో ఉన్నప్పుడు ఇంజన్ను పనిచేయిస్తూ ఉంచకండి.**

**(సశేషం)**

**⚠ హెచ్చరిక**


(సశేషం)

- **బహిరంగ ప్రదేశాల్లో కూడా ఎక్కువసేపు ఇంజన్ను పనిచేయిస్తూ నిలిపి ఉంచకండి.**
- **మీ వాహనానికి సరైన వెంటిలేషన్ వ్యవస్థ ఉండటానికై గాలి లోపలికి వచ్చే ముందువైపు గ్రిల్ని, మంచు, ఆకులు లేదా ఇతర అడ్డంకులు లేకుండా శుభ్రంగా ఉంచండి.**
- **విడుదలయ్యే వాయువులు వాహనం క్రిందకి చేరకుండా చూడటానికి వాయువులు విడుదలయ్యే గొట్టపు ప్రాంతాన్ని మంచు లేదా ఇతర పదార్థాలనుండి శుభ్రంగా ఉంచండి.**
- **మంచు పడే ప్రాంతాల్లో వాహనాన్ని నిలిపి ఉంచినపడు ఇది ముఖ్యంగా గమనించవలసిన విషయం. బయటికి విడుదలయ్యే వాయువుల వ్యవస్థని క్రమమైన కాలవ్యవధుల్లో పాడవటం లేదా లీకులకై తనిఖీ చేస్తుండాలి. ఏదైనా పాడవటం లేదా లీకవటం కనిపిస్తే వెంటనే మరమ్మత్తు చేయించాలి.**

## రోజు తనిఖీ చేసుకోవలసిన వాటి జాబితా

### డ్రైవింగ్కి ముందు

ఉదాహరణ



77PM03001

1) కిటికీలు, అద్దాలు, లైట్లు ఇంకా రిఫ్లెక్టర్లు శుభ్రంగా ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉండేలా సరిచూసుకోండి.
2) టైర్లను ఈ క్రింది అంశాలను సరిచూడటానికై తనిఖీ చేయండి:
   - టైర్ల గాళ్ళు నేలలో క్రుంగి ఉన్న లోతు
   - అసాధారణంగా అరగటం, పగుళ్ళివ్వటం ఇంకా దెబ్బతినటం
   - వదులుగా ఉన్న చక్రాల నట్లు
   - మేకులు, రాళ్ళు వంటి ఇతర పదార్థాలు ఉండటం

వివరాల కోసం “తనిఖీ మరియు నిర్వహణ” విభాగంలో “టైర్ల”ను పరిశీలించండి.

3) ఫ్లూయిడ్లు మరియు ఆయిల్ కారుతున్నాయోమో చూడండి.

4) ఇంజన్ కంపార్ట్మెంట్ పూర్తిగా మూసి, గట్టిగా బిగించబడి ఉందని నిర్ధారించుకోండి.
5) హెడ్లైట్లు, టర్న్ సిగ్నల్ లైట్లు, బ్రేక్ లైట్లు ఇంకా హారన్ సరిగా పనిచేసేలా సరిచూసుకోండి.
6) డ్రైవర్ సీటును సరిచేసుకోండి.
7) బ్రేక్ పెడల్ మరియు పార్కింగ్ బ్రేక్ లివర్ని పరిశీలించండి.
8) అద్దాలను సరిచేసుకోండి.
9) మీరు, ప్రయాణికుడు సీటు బెల్టులు సరిగా పెట్టుకున్నారని నిర్ధారించుకోండి.
10) తాళంచెవిని "ON" చేయగానే వార్నింగ్ లైట్లన్నీ వెలిగాయని నిర్ధారించుకోండి.
11) అన్ని గేజ్లని సరిచూసుకోండి.
12) పార్కింగ్ బ్రేక్ను విడుదల చేయగానే బ్రేక్ వ్యవస్థ వార్నింగ్ లైట్ ఆరిపోయిందని నిర్ధారించుకోండి.

వారానికి ఒకసారి, లేదా ఇంధనం నింపినప్పుడల్లా సరిచూసుకోవాల్సిన అంశాలు:

1) ఇంజన్ ఆయిల్ స్థాయి
2) కూలెంట్ స్థాయి
3) బ్రేక్ ఫ్లూయిడ్ స్థాయి
4) విండ్షీల్డ్ శుభ్రపరిచే ద్రావణపు (అమర్చబడి ఉన్నప్పుడు) స్థాయి
5) బ్యాటరీ ఎలక్ట్రోలైట్ స్థాయి
6) గొళ్ళెం పనితీరు

లూబ్రికేషన్ చేయవలసిన సమయపు వివరాల కోసం "తనిఖీ మరియు నిర్వహణ" విభాగంలో "ఆవర్తిత నిర్వహణ ప్రణాళిక"లో ఉన్న "ఛాసిస్ మరియు బాడీ" యొక్క అన్ని "గొళ్ళాలు, బందులు & తాళాలు" ను చూడండి.

నెలకి ఒకసారి, లేదా ఇంధనం నింపినప్పుడల్లా టైరు ప్రెజర్ గేజ్నుపయోగించి టైరు ప్రెజర్ని సరిచూడండి. ప్రత్యామ్నాయపు టైరు ప్రెజర్ని కూడా సరిచూడండి.


## ఇంజన్ ఆయిల్ వినియోగం

సాధారణంగా వాహనాన్ని వాడుతున్నప్పుడు కొంత ఇంజన్ ఆయిల్ని ఇంజన్ వినియోగించుకోవటం సాధారణం.
ఈ ఇంజన్ ఆయిల్ వినియోగించుకునే పరిమాణం ఆయిల్ యొక్క స్నిగ్ధత, ఆయిల్ యొక్క నాణ్యత మరియు వాహనం నడిపే పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.
ఎక్కువ వేగంతో వాహనం నడిపినప్పుడు మరియు వేగాన్ని తరచుగా పెంచటం లేదా తగ్గించటం చేసినప్పుడు ఎక్కువ ఆయిల్ వినియోగించబడుతుంది. లోడ్ ఎక్కువయినప్పుడు కూడా మీ ఇంజన్ ఎక్కువ ఆయిల్ని వినియోగించుకుటుంది.
కొత్త ఇంజన్ పిస్టన్లు, పిస్టన్ రింగులు మరియు సిలిండర్ గోడలు పూర్తిగా సరైన స్థితిలోకి రానందున ఎక్కువ ఆయిల్ని వినియోగించుకుంటుంది. కొత్త ఇంజన్లు దాదాపుగా 5000 కి.మీ.లు (3000 మైళ్ళు) తిరిగిన తర్వాతే సాధారణ స్థాయిలో ఆయిల్ని వినియోగించుకుంటాయి.

**ఆయిల్ వినియోగం:**
**గరిష్ఠంగా 1000 కి.మీ.లకి 1.0 లీ.**
**(600 మైళ్ళకి 1క్వార్ట్)**

ఆయిల్ వినియోగించుకునే పరిమాణాన్ని నిర్ణయించేటప్పుడు, ఆయిల్ పల్చగా మారటం వలన అసలైన ఆయిల్ స్థాయిని ఖచ్చితంగా నిర్ణయించటం కష్టమని గమనించండి.
ఉదాహరణకి, ఒక వాహనం దగ్గర దగ్గరగా ఎక్కువసార్లు తిరిగినప్పుడు సాధారణ పరిమాణంలో ఆయిల్ని వినియోగించుకున్నప్పటికీ 1000 కి.మీ.లు (600 మైళ్ళు) లేదా అంతకన్నా ఎక్కువ తిరిగినప్పుడు డిప్స్టిక్ ఆయిల్ స్థాయిలో ఎటువంటి తగ్గుదలని చూపించదు. ఎందుకంటే ఆయిల్ క్రమంగా ఇంధనం లేదా తేమవల్ల పల్చగా మారి, ఆయిల్ స్థాయి మారనట్లుగా కనబడుతుంది.
వాహనం ఎక్స్ప్రెస్ మార్గాలవంటి వాటిపైన అధిక వేగంతో నడపబడినప్పుడు ఇలా పల్చగా చేసిన పదార్థాలు ఆవిరయిపోయి ఆయిల్ ఎక్కువగా వినియోగించుకున్నట్లుగా కనబడే అవకాశం ఉంది.


# ఇగ్నిషన్ స్విచ్




65D611

**⚠ హెచ్చరిక**

**గాయాలయ్యే అవకాశాలని దూరంచేయటానికి స్టీరింగ్ వీల్ గుండా కంట్రోల్లని ఉపయోగించకండి.**




77PH002

ఇగ్నిషన్ స్విచ్చికి ఈ క్రింది నాలుగు స్థానాలుంటాయి:

## LOCK (తాళం వేయటం)

ఇది సాధారణంగా పార్కింగ్ చేసేటప్పుడు ఉంచే స్థానం. ఈ ఒక్క స్థానంలో మాత్రమే తాళంచెవి బయటకు వస్తుంది.

స్టీరింగ్ తాళం తీయటానికి తాళంచెవిని ఉంచి ఇతరస్థానాల్లో ఒకదానిలోకి సవ్యంగా తిప్పండి. స్టీరింగ్ వీల్ తాళం తీయటానికి తాళంచెవిని తిప్పటంలో ఇబ్బందిని ఎదుర్కొంటే, తాళంచెవిని తిప్పేటప్పుడు స్టీరింగ్ని కుడి లేదా ఎడమకి కొద్దిగా తిప్పండి

## ACC (ఎ.సి.సి.)


ఉపకరణాలుంచే సాకెట్ వంటి ఉపకరణాలు పనిచేస్తాయి కానీ ఇంజన్ ఆఫ్లోనే ఉంటుంది.

## ON (ఆన్)

ఇది సాధారణంగా పనిచేసే స్థితి. అన్ని విద్యుత్ వ్యవస్థలు పనిచేస్తాయి.

## START (స్టార్ట్)

ఇది స్టార్ట్ మోటారును ఉపయోగించి ఇంజన్ను స్టార్ట్ చేసే స్థితి. ఇంజన్ స్టార్ట్ అయిన తర్వాత వీలైనంత త్వరగా తాళంచెవిని వదిలేయాలి.




82DY04


**⚠ హెచ్చరిక**

- వాహనం నడుస్తుండగా ఇగ్నిషన్ కీని తీయకండి. స్టీరింగ్ వీల్ తాళం వేయబడి మీరు వాహనాన్ని నియంత్రించలేరు.
- కొద్దిసేపయినా గాని మీరు వాహనాన్ని వదిలి వెళ్ళే ప్రతిసారీ ఇగ్నిషన్ కీని తీసివేయండి. అలాగే ఆపి ఉన్న వాహనంలో పిల్లలని ఒంటరిగా వదిలి వెళ్ళకండి. వెచ్చగా లేదా వేడిగా ఉన్న వాతావరణంలో వారు వడదెబ్బకు గురికావచ్చు. ఇది తీవ్రమైన అనారోగ్యం లేదా మరణానికి కూడా దారితీయవచ్చు.

***నోటీసు***

- ఒకసారి స్టార్ట్ మోటార్ని 30 సెకన్ల కన్నా ఎక్కువసేపు ఉపయోగించకండి. ఇంజన్ స్టార్ట్ కాకపోతే మరోసారి ప్రయత్నించటానికి ముందు 15 సెకన్లు వేచి ఉండండి. చాలాసార్లు ప్రయత్నించినా ఇంజన్ స్టార్ట్ కాకపోతే ఇంధనం మరియు ఇగ్నిషన్ వ్యవస్థని తనిఖీ చేయండి. లేదా మీ అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్‌ని సంప్రదించండి.
- ఇంజను పనిచేయనప్పుడు ఇగ్నిషన్ స్విచ్చిని "ON" స్థితిలో ఉంచితే బ్యాటరీ డిస్చార్జి అవుతుంది కాబట్టి అలా ఉంచకండి.

## పార్కింగ్ బ్రేక్ లివర్




77PH030

(1) బ్రేక్ వేయటానికి
(2) బ్రేక్ వదిలేయటానికి
(3) బ్రేక్ వదిలేయటానికి

పార్కింగ్ బ్రేక్ లివర్ సీట్ల మధ్యలో ఉంటుంది. పార్కింగ్ బ్రేక్ వేయటానికి, బ్రేక్ పెడల్ని క్రిందకి నొక్కి ఉంచి పార్కింగ్ బ్రేక్ లివర్ని పైకి లాగాలి. పార్కింగ్ బ్రేక్ వదిలేయటానికి బ్రేక్ పెడల్ని క్రిందకి నొక్కి ఉంచి, పార్కింగ్ బ్రేక్ లివర్ని కొద్దిగా పైకి లాగి లివర్ చివరన ఉన్న మీటని మీ బొటనవ్రేలితో నొక్కి లివర్ని దాని పూర్వ స్థానానికి క్రిందకి నెట్టండి.

**⚠ హెచ్చరిక**

- పార్కింగ్ బ్రేక్ వేసి ఉండగా వాహనాన్ని నడపకండి: బాగా వేడెక్కటం వలన వెనుక బ్రేక్ల పనితీరు తగ్గిపోవచ్చు, బ్రేక్ జీవితకాలం తగ్గిపోవచ్చు, లేదా శాశ్వతంగా బ్రేక్ దెబ్బతినవచ్చు.
- పార్కింగ్ బ్రేక్ మీ వాహనాన్ని సురక్షితంగా ఆపిఉంచకపోయినా లేదా పూర్తిగా వదిలేయకపోయినా, మీ వాహనాన్ని వెంటనే అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ చేత తనిఖీ చేయించండి.

**⚠ హెచ్చరిక**


మీ వాహనాన్ని వదిలి వెళ్ళేటప్పుడు పార్కింగ్ బ్రేక్ని పూర్తిగా వేసి వెళ్ళండి లేకపోతే అది కదిలి గాయాలకి లేదా దెబ్బతినటానికి కారణం కావచ్చు. పార్కింగ్ చేసేటప్పుడు గేర్లను మార్చే లీవర్, రివర్స్ లేదా మొదటి గేర్లో ఉండేలా చూసుకోండి. గేర్లో మార్పిడి చేసినప్పటికీ పార్కింగ్ బ్రేక్ని తప్పనిసరిగా వేయాలని గుర్తుంచుకోండి.

**⚠ హెచ్చరిక**

**తీవ్రంగా చలిగా ఉన్న ప్రదేశాల్లో వాహనాన్ని పార్క్ చేసేటప్పుడు ఈ క్రింది విధాన్నాన్ని అనుసరించండి:**
**1) పార్కింగ్ బ్రేక్ వేయండి.**
**2) ఇంజన్ను ఆపివేసి, రివర్స్ లేదా మొదటి గేరులోకి మార్చండి.**
**3) వాహనంలోనుంచి దిగి చక్రాల క్రింద అడ్డంకులనుంచండి.**
**4) పార్కింగ్ బ్రేక్ని వదిలివేయండి.**
**మీరు వాహనం దగ్గరకి తిరిగివచ్చినప్పుడు, ముందు పార్కింగ్ బ్రేక్ వేసిన తర్వాతే చక్రాలకి పెట్టిన అడ్డంకులను తీసివేయాలని గుర్తుంచుకోండి.**

# పెడల్

ఉదాహరణ




80J2121

## క్లచ్ పెడల్ (1)

క్లచ్ పెడల్, ఇంజన్ స్టార్ట్ చేసేటప్పుడు, ఆపేటప్పుడు, లేదా గేర్ షిఫ్ట్ లివర్ని మార్చేటప్పుడు చక్రాలను ఇంజన్నుంచి వేరుచేయటానికి ఉపయోగిస్తుంది. పెడల్ని నొక్కటం వల్ల క్లచ్ వేరుపడుతుంది.

**⚠ హెచ్చరిక**

**క్లచ్ పెడల్పై మీ పాదాన్నుంచి వాహనాన్ని నడపకండి. దానివల్ల క్లచ్ ఎక్కువగా అరిగిపోతుంది, క్లచ్ చెడిపోతుంది, లేదా అనుకోకుండా ఇంజన్ బ్రేకింగ్కు నష్టం జరుగుతుంది.**

## బ్రేక్ పెడల్ (2)

మీ వాహనానికి ముందువైపు డిస్క్ బ్రేకులు మరియు వెనుకవైపు డ్రమ్ బ్రేకులు ఉంటాయి. బ్రేక్ పెడల్ని నొక్కగానే రెండు బ్రేకులూ పనిచేస్తాయి.

మీరు బ్రేకు వేసినప్పుడు, అప్పుడప్పుడు కీచుమనే శబ్దం రావచ్చు. ఇది చలి, తేమ, మంచు మొదలైన వాతావరణ పరిస్థితుల వల్ల వచ్చే సాధారణ పరిస్థితి.

**⚠ హెచ్చరిక**

**బ్రేక్ వేసినప్పుడు వచ్చే మోత ఎక్కువగా, బ్రేకు వేసిన ప్రతిసారీ వస్తుంటే, మీరు బ్రేకులను మీ అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ దగ్గర సరిచేయించండి.**


**⚠ హెచ్చరిక**

**బ్రేకులను వేస్తూ లేదా పాదాన్ని బ్రేక్ పెడల్పై ఉంచి వాహనాన్ని నడపకండి. దానివల్ల బ్రేకులు వేడెక్కి ఊహించని విధంగా బ్రేకులు పనిచేయటం, ఆపటానికి ఎక్కువ దూరం అవసరమవటం లేదా శాశ్వతంగా బ్రేక్లు దెబ్బతినటం జరగవచ్చు.**

**యాక్సిలరేటర్ పెడల్ (3)**
ఈ పెడల్ ఇంజన్ వేగాన్ని పెంచుతుంది. యాక్సిలరేటర్ పెడల్ని నొక్కటం వలన వెలువడే శక్తి పెరిగి వేగం పెరుగుతుంది.

## ఇంజన్ను స్టార్ట్ చేయటం

### ఇంజన్ను స్టార్ట్ చేయటానికి ముందు



ఉదాహరణ

77PH014

1) పార్కింగ్ బ్రేక్ వేసి ఉందని నిర్ధారించుకోండి.
2) "N" (న్యూట్రల్) లోకి మార్చి క్లచ్ పెడల్ అడుగువైపుకి పూర్తిగా నొక్కి ఉంచండి. ఇంజన్ను స్టార్ట చేసేటప్పుడు క్లచ్ పెడల్ని నొక్కి ఉంచండి.

**⚠ హెచ్చరిక**

**ఇంజన్ స్టార్ట్ చేసేటప్పుడు పార్కింగ్ బ్రేక్ పూర్తిగా వేసిఉందని, మరియు గేరు న్యూట్రల్లో ఉందని నిర్ధారించుకోండి.**

**(పెట్రోల్ మరియు రెండు ఇంధనాలతో పనిచేసే ఇంజన్ మోడల్ కొరకు)**

**చల్లగా మరియు వెచ్చగా ఉన్న ఇంజన్ని స్టార్ట్ చేయటం**

యాక్సిలరేటర్ పెడల్పైనుండి మీ పాదాన్ని తీసి, ఇగ్నిషన్ తాళంచెవిని "START" కి తిప్పటం ద్వారా ఇంజన్ను తిప్పండి. ఇంజన్ స్టార్ట్ కాగానే తాళంచెవిని వదిలివేయండి.

**నోటీసు**

- **ఇంజన్ స్టార్ట్ అయిన వెంటనే స్టార్టర్ తిప్పడం ఆపివేయండి లేదా స్టార్ట్ర వ్యవస్థ దెబ్బతింటుంది.**
- **ఇంజన్ స్టార్ట్ చేయటానికి ఒకసారి 12 సెకన్లకన్నా ఎక్కువసేపు ప్రయత్నించవద్దు. మొదటి ప్రయత్నంలో ఇంజన్ స్టార్ట్ అవకపోతే, మరలా ప్రయత్నించటానికి ముందు 15 సెకన్లు వేచిఉండండి.**

12 సెకన్లు తిప్పటానికి ప్రయత్నించిన తర్వాత కూడా ఇంజన్ స్టార్ట్ కాకపోతే, 15 సెకన్లు వేచిఉండి యాక్సిలరేటర్ పెడల్ అది ప్రయాణించే దూరంలో 1/3 వంతు వరకు నొక్కి మరల ఇంజన్ను తిప్పటానికి ప్రయత్నించండి. ఇంజన్ స్టార్ట్ కాగానే తాళంచెవిని మరియు యాక్సిలరేటర్ పెడల్ని వదిలేయండి.

ఇప్పటికీ ఇంజన్ స్టార్ట్ కాకపోతే, ఇంజన్ తిప్పటానికి ప్రయత్నించేటప్పుడు యాక్సిలరేటర్ పెడల్ని అడుగువరకు తొక్కండి. ఇంజన్లోకి అయిల్ ఎక్కువగా వెళితే ఇది పరిష్కరిస్తుంది.

*గమనిక:*
- *పెట్రోల్ నుంచి సి.ఎన్.జి.మోడ్కి మారేటప్పుడు యాక్సిలరేటర్ పెడల్ని నొక్కకండి.*
- *ఇగ్నిషన్ స్విచ్చి "ON" లో ఉండి, ఇంజన్ పనిచేయనప్పుడు, సి.ఎన్.జి. పనితీరులో లోపాన్ని సూచించే లైటు వెలుగుతూ ఆరుతూ ఉంటే ఇంధనపు మూత తెరచి ఉన్నట్లు. ఈ స్థితిలో వాహనం స్టార్ట్ అవదు.*
- *ఇంజన్ జీవితకాలాన్ని పెంచటానికి ఆటోమోడ్ లేదా పెట్రోల్ మోడ్లోనే వాహనాన్ని స్టార్ట్ చేయటం ఎల్లప్పుడూ మంచిది.*
- *పరిసరాలు/ఇంజన్ ఉష్ణోగ్రత సున్నా డిగ్రీల సెల్సియస్ కన్నా తక్కువ ఉన్నప్పుడు వాహనం స్టార్ట్ చేస్తే ఇంధనం సి.ఎన్.జి.కి మారకపోవచ్చు. అటువంటి సందర్భంలో ఇంజన్ వేడెక్కే దాకా పెట్రోల్ మోడ్లో పనిచేయించి, సి.ఎన్.జి.కి మారటానికి ఇంజన్ని తిరిగి స్టార్ట్ చేయండి.*
- *పెట్రోల్ టాంకులో తగినంత పెట్రోల్ ఉంచటం సిఫారసు చేయడమైనది.*
- *పరిసరాలు ఇంజన్ ఉష్ణోగ్రత సున్నా డిగ్రీల సెల్సియస్ కన్నా తక్కువగా ఉంటే వాహనం తప్పనిసరి అయిన సి.ఎన్.జి. మోడ్లో స్టార్ట్*

*కాకపోవచ్చు. అప్పుడు వాహనాన్ని ఆటో మోడ్లో స్టార్ట్ చేయటం సిఫారసు చేయబడింది.*
- *సి.ఎన్.జి. మోడ్ నుండి పెట్రోల్ మోడ్కి అనియంత్రితంగా మారే స్థితిలో ఇంజన్ ఆగిపోకుండా నివారించటానికి పెట్రోల్ టాంకులో తగినంత పెట్రోల్ ఉంచాలని సిఫారసు చేయబడింది.*
- *మార్చుకునే మీటని ఒకసారి నొక్కిన తర్వాత కూడా సి.ఎన్.జి. పనిచేయటంలేదని హెచ్చరించే లైటు వెలుగుతూ ఆరుతూ ఉండటం ఆగకపోతే, వాహనాన్ని దగ్గరలో ఉన్న అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్లో తనిఖీ చేయించండి.*

**(డీజిల్ ఇంజిన్ మోడల్ కొరకు)**

**చల్లగా ఉన్న ఇంజన్**

ఇగ్నిషన్ స్విచ్ని "ON" స్థితిలోకి మార్చి గ్లోప్లగ్ సూచిక వెలిగినట్లయితే ఆరిపోయేదాకా వేచిఉండండి. ఇగ్నిషన్ తాళంచెవిని "START" కి తిప్పి ఇంజన్ను స్టార్ట్ చేయండి. ఇంజన్ స్టార్ట్ అవగానే తాళంచెవిని వదిలేయండి.

| నోటీసు |
|---|
| • **ఇంజన్ స్టార్ట్ అయిన వెంటనే స్టార్టర్ తిప్పడం ఆపివేయండి లేదా స్టార్ట్ర్ వ్యవస్థ దెబ్బతింటుంది.**<br>• **ఇంజన్ స్టార్ట్ చేయటానికి ఒకసారి 30 సెకన్లకన్నా ఎక్కువసేపు ప్రయత్నించవద్దు. మొదటి ప్రయత్నంలో ఇంజన్ స్టార్ట్ అవకపోతే, మరలా ప్రయత్నించటానికి ముందు 15 సెకన్లు వేచిఉండండి.** |

**వెచ్చగా ఉన్న ఇంజన్**

ఇగ్నిషన్ తాళంచెవిని "START" కి తిప్పి ఇంజన్ని స్టార్ట్ చేయండి. ఇంజన్ స్టార్ట్ అయిన తర్వాత తాళంచెవిని వదిలేయండి.

**ఇంజన్ని టర్బోఛార్జర్తో ఆపేటప్పుడు హెచ్చరిక**

ఎత్తు ఎక్కిన లేదా అధిక వేగంతో నడిపిన తర్వాత ఇంజన్ని ఆపేటప్పుడు, టర్బోఛార్జర్ మరియు ఇంజన్ ఆయిల్ చల్లబడటానికై ఇంజన్ను ఒక నిమిషం లేదా ఎక్కువసేపు (నిషేధం లేకపోతే) సాధారణ స్థితిలో (ఐడల్గా) పనిచేయించాలి. ఇది ఇంజన్ ఆయిల్ ఎక్కువగా క్షీణించకుండా చూస్తుంది. ఇంజన్ ఆయిల్ క్షీణించటం వల్ల టర్బోఛార్జర్ బేరింగ్లు దెబ్బతింటాయి.

**ఇంధనం పూర్తిగా అయిపోయి ఇంజన్ ఆగిపోయినప్పుడు మరల స్టార్ట్ చేయటం**

ఇంజన్ ఆగిపోయి, ఇంధనం తక్కువగా ఉందని హెచ్చరించే లైటు మరియు సరిగా పనిచేయటంలేదని సూచించే లైటు వెలిగితే, ఈ క్రింది పద్ధతిని అవలంబించండి:


1) ఇంధనం ట్యాంకును నింపండి.
2) ఇంధనాన్ని అందించటానికి ఇగ్నిషన్ తాళంచెవిని "ON" స్థితిలో 5-10 సెకన్లు ఉంచండి.
3) ఇంజన్ని స్టార్ట్ చేయటానికి పైన పేర్కొన్న స్టార్ట్ చేసే పద్ధతి పాటించండి.

ఇంజన్ స్టార్ట్ అయినప్పటికీ సరిగా పనిచేయటంలేదని సూచించే లైటు ఇంకా వెలుగుతుంటే ఇంజన్లో ఏదైనా సమస్య తలెత్తి ఉండవచ్చు. మీ అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ని మీ ఇంజన్ తనిఖీ చేయమని కోరండి.

# గేర్లు మార్చడం

## మాన్యువల్గా మార్చటం

ఉదాహరణ




65D038

**స్టార్ట్ చేయటం**
స్టార్ట్ చేయటానికి క్లచ్ పెడల్ని పూర్తిగా నేలపైకి క్రిందకి నొక్కి 1 లేదా 2 వ గేర్లోకి మార్చండి. పార్కింగ్ బ్రేక్ను తీసివేసిన తర్వాత క్లచ్ నెమ్మదిగా వదలండి. మీరు ఇంజన్ మోతలో తేడా వినగానే క్లచ్ను నెమ్మదిగా వదులుతూ యాక్సిలరేటర్ని మెల్లిగా నొక్కండి.

*గమనిక:*

- సాధారణంగా వాహనాన్ని నడపటాన్ని ప్రారంభించటానికి 2 వ గేర్ సిఫారసు చేయబడింది.
- క్రాస్ కంట్రీ డ్రైవింగ్, నెమ్మదిగా నడపటం లేదా లోడ్తో నడపటానికి ఎక్కువ డ్రైవింగ్ శక్తి అవసరం కాబట్టి 1 వ గేర్ సిఫారసు చేయబడింది.

**బదిలీ చేయటం**
ముందుకు కదిలే గేర్లన్నీ ఒకదానికొకటి అనుసంధానమై ఉండటం వల్ల మృదువుగా మరియు తేలికగా మారతాయి. గేర్లను మార్చటానికి ముందు క్లచ్ పెడల్ని పూర్తిగా నొక్కండి.

**గేర్లను తగ్గించేటప్పుడు గరిష్టంగా అనుమతించబడిన వేగాలు**
**(రెండు ఇంధనాలతో పనిచేసే ఇంజన్ మోడల్ కొరకు)**

| తగ్గించటం | కి.మీ./ గం.. |
|---|---|
| 2 నుండి 1కి | 20 |
| 3 నుండి 2కి | 70 |
| 4 నుండి 3కి | 100 |
| 5 నుండి 4కి | 130 |

**(డీజిల్ ఇంజిన్ మోడల్ కొరకు)**

| తగ్గించటం | కి.మీ./ గం. |
|---|---|
| 2 నుండి 1కి | 15 |
| 3 నుండి 2కి | 40 |
| 4 నుండి 3కి | 60 |
| 5 నుండి 4కి | 85 |

**గమనిక:*
*నడిపే పరిస్థితి మరియు/ లేదా వాహనపు స్థితిని బట్టి మీరు గరిష్టంగా అనుమతించబడే వేగాన్ని అందుకోలేకపోవచ్చు.*

**నోటీసు**

**తక్కువ గేరుకి క్రిందకి వచ్చేటప్పుడు గరిష్టంగా అనుమతించబడిన వేగం కన్నా ఎక్కువ వేగంతో నడపకుండా ఉండేలా చూసుకోండి లేదా ఇంజన్ తీవ్రంగా దెబ్బతింటుంది.**

**⚠ హెచ్చరిక**

- **నిలువుగా లేదా ఏటవాలుగా కొండపైనుండి దిగుతున్నప్పుడు వేగాన్ని తగ్గించుకుని తక్కువ గేర్లోకి మారండి. తక్కువ గేరు ఇంజన్కు బ్రేక్ శక్తిని ఇస్తుంది. బ్రేక్పైన కాలు ఉంచకండి లేదా అవి ఎక్కువ వేడికి గురవచ్చు, తద్వారా బ్రేక్ విఫలమవ్వచ్చు.**
- **జారుడుగా ఉన్న రోడ్లపై నడిపేటప్పుడు, గేర్ను తగ్గించేముందు వేగాన్ని తగ్గించారని నిర్ధారించుకోండి. అధికంగా లేదా అకస్మాత్తుగా ఇంజన్ వేగాన్ని మారిస్తే ఘర్షణని కోల్పోవటానికి కారణం కావచ్చు. అది వాహనం నడపటంపై నియంత్రణ కోల్పోయేలా చేస్తుంది.**

**నోటీసు**

మీరు రివర్స్ గేరులోకి మారేముందు వాహనం పూర్తిగా నిలిచి ఉందని నిర్ధారించుకోండి.

**నోటీసు**

- క్లచ్ చెడిపోకుండా ఉండటానికై వాహనం నడిపేటప్పుడు క్లచ్ పెడల్ని ఫుట్రెస్టా వాడటం, లేదా ఏటవాలు ప్రదేశంలో వాహనాన్ని నిలకడగా ఉంచటానికి క్లచ్ని వాడటం చేయకండి. గేర్ మార్చేటప్పుడు క్లచ్ని పూర్తిగా నొక్కండి.
- గేర్ మార్చేటప్పుడు లేదా స్టార్ట్ చేసేటప్పుడు, ఇంజన్ వేగాన్ని తీవ్రంగా ఉంచవద్దు. ఇంజన్ వేగాన్ని తీవ్రంగా పెంచటం వల్ల ఇంజన్ జీవితకాలం తగ్గవచ్చు మరియు మృదువుగా గేరు మారకపోవచ్చు.

## పార్కింగ్ సెన్సార్లు

- రియర్ బంపర్కు దగ్గరల్లో ఉండే అడ్డంకులను గుర్తించడానికి పార్కింగ్ సెన్సార్ సిస్టమ్ ఆల్ట్రాసోనిక్ సెన్సార్లను ఉపయోగిస్తుంది. మీరు వాహనాన్ని నెమ్మదిగా పార్క్ చేసేటప్పుడు లేదా కదిలించేటప్పుడు అడ్డంకులను గుర్తించినట్లయితే, బజర్ సౌండ్ చేయడం ద్వారా సిస్టమ్ మిమ్మల్ని హెచ్చరిస్తుంది.
- సిస్టమ్ ఆల్ట్రాసోనిక్ తరంగాన్ని ఉద్గారిస్తుంది మరియు సంబంధిత సెన్సార్ అడ్డంకి ద్వారా పరావర్తనం చెందించబడ్డ తరంగం తిరిగి రావడాన్ని గుర్తిస్తుంది.
ఆల్ట్రాసోనిక్ తరంగాలు అడ్డంకిని చేరుకొని, తిరిగి వచ్చేందుకు పట్టిన సమయాన్ని సిస్టమ్ లెక్కిస్తుంది, దీని నుంచి అడ్డంకుల పొజిషన్ని తెలుసుకోవచ్చు.
- మీరు ఇగ్నిషన్ స్విచ్ని "ఆన్" పొజిషన్లోనికి మరియు గేర్షిఫ్ట్ లీవర్ని "R" పొజిషన్లో ఉంచినప్పుడు మాత్రమే పార్కింగ్ సెన్సార్ విధిని ఉపయోగించవచ్చు. ఈ విధి దిగువ పేర్కొన్న సందర్భాల్లో సాయపడుతుంది: కర్బ్కు లాగేటప్పుడు, వాహనాన్ని సమాంతరంగా పార్కింగ్ చేయడం; వాహనాన్ని గ్యారేజీకి స్టీరింగ్ చేయడం, ఆలేతోపాటుగా డ్రైవింగ్ చేయడం, మరియు అడ్డంకులతో ఉన్న ప్రదేశంలోనికి నెమ్మదిగా తరలించడం.

**⚠ హెచ్చరిక**

- **పార్కింగ్ సెన్సార్ బజర్లతో అడ్డంకుల గురించి మిమ్మల్ని హెచ్చరిస్తుంది. అయితే, మీరు నిర్ధిష్ట జాగ్రత్తతో వాహనాన్ని డ్రైవ్ చేయాల్సి ఉంటుంది.**
- **సెన్సార్లు కేవలం పరిమిత ప్రాంతంలోపే మరియు పరిమితమైన వేగ పరిధిలోపే వాహనం కదులుతున్నప్పుడే అడ్డంకులను గుర్తించవచ్చు. అందువల్ల, ట్రిక్కీగా ఉండే ప్రాంతాల్లో మీ డైరెక్ట్ విజన్ లేదా రియర్ వ్యూ మిర్రర్లను ఉపయోగించి మీరు వాహనాన్ని నెమ్మదిగా తరలించాల్సి ఉంటుంది. పార్కింగ్ సెన్సార్పై మాత్రమే ఆధారపడి వేహికల్ని మీరు కంట్రోల్ చేసినట్లయితే ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.**


*గమనిక:*
*గేర్ షిఫ్ట్ లీవర్ని "R" పొజిషన్కు తరలించినప్పుడు, బజర్ ఒక్కసారి మోగుతుంది.*

**నోటీసు**

**పార్కింగ్ సెన్సార్లు కేవలం డ్రైవర్ సాయం కొరకు ఉన్నాయి.**

## సెన్సార్ లొకేషన్లు (ఉంటే)

**రియర్ బంపర్ మీద**




77PM03002

(1) రియర్ సెన్సార్లు (2 ప్రదేశాలు)

**నోటీసు**

- **సెన్సార్లు ఉండే ప్రాంతాన్ని కొట్టవద్దు లేదా హై ప్రెజర్ కారు వాషర్ యొక్క నాజిల్ని సెన్సార్ ప్రాంతం వైపుకు డైరెక్ట్ చేయవద్దు. లేనట్లయితే, సెన్సార్లు పాడైపోవచ్చు.**
- **ఒకవేళ బంపర్ ఏదైనా గట్టి వస్తువును తాకినట్లయితే, దానిపై ఉండే సెన్సార్లు సరిగ్గా పనిచేయకపోవచ్చు. ఒకవేళ ఇది జరిగినట్లయితే, మారుతి సుజికి ఆథరైజ్డ్ వర్క్షాప్ ద్వారా సెన్సార్లు తనిఖీ చేయబడ్డాయా.**


### పార్కింగ్ సెన్సార్లు

దిగువ పేర్కొన్న విధంగా గేర్ షిఫ్ట్ లీవర్ యొక్క పొజిషన్పై సెన్సార్ల పనితీరు ఆధారపడి ఉంటుంది.

| గేర్ షిఫ్ట్ లీవర్ పొజిషన్ | R | N, 1- 5 |
|---|---|---|
| రియర్ సెన్సార్లు | ఆన్ | ఆఫ్ |

### అడ్డంకులను గుర్తించగల సుమారు దూరాలు

ఉదాహరణ



78MM05003

- సెన్సార్కు దిగువన 20 సెంమీ (8 అంగుళాలు) లోపు ఉండే అడ్డంకులను సెన్సార్ గుర్తించలేదు
- సెన్సార్లు వాహనం వెనక నుంచి 1.5 మీటర్లు (5 అడుగులు) ఎత్తు ఉండే గోడలు వంటి అడ్డంకులను గుర్తించగలదు.

**⚠ హెచ్చరిక**

**దిగువ పేర్కొన్న పరిస్థితుల్లో, పార్కింగ్ సెన్సార్ సిస్టమ్ సరిగ్గా పనిచేయకపోవచ్చు ఎందుకంటే సెన్సార్‌లు అడ్డంకులను సరిగ్గా గుర్తించలేవు.**
- **సెన్సార్‌లు బురద, ఐస్ లేదా ఇతర మెటీరియల్ ద్వారా కవర్ చేయబడింది. (అటువంటి మెటీరియల్స్‌ని సాధారణ ఆపరేషన్ నుంచి విధిగా తొలగించాలి.)**
- **నీటి చుక్కలు లేదా భారీ వర్షం వల్ల సెన్సార్‌లు తడిగా ఉన్నాయి.**
- **సెన్సార్‌లు తల, స్టిక్కర్, యాక్సెసరీస్ మొదలైన వాటి ద్వారా కవర్ చేయబడ్డాయి.**
- **యాక్సెసరీ లేదా ఇతర వస్తువులు సెన్సార్ యొక్క సెన్సింగ్ ప్రాంతంలోపు జతచేయబడ్డాయి.**
- **టో హుక్కులు, వాణిజ్యపరంగా లభ్యమయ్యే కార్నర్ పోల్‌లు, రేడియో యాంటెనా వంటి ఐటమ్‌లు బంపర్‌కు ఇన్‌స్టాల్ చేయబడ్డాయి.**
- **సస్పెన్షన్‌ని మార్చడం లేదా ఇతర కారణాల వల్ల బంపర్ యొక్క ఎత్తు మార్చబడింది**
- **సెన్సార్ ప్రాంతాలు నేరుగా సూర్యకాంతి పడటం వల్ల తీవ్రంగా వేడిగా ఉండటం లేదా ఫ్రీజింగ్ వాతావరణం వల్ల చల్లగా ఉంది**
- **వాహనం గరుకైన ఉపరితలం, వాలు, గ్రావెల్ రోడ్డులేదా గడ్డి మైదానంలో ఉంది.**
- **వాహనం తీక్షణమైన కోణాన్ని కలిగి ఉంది.**

**(సశేషం)**

**⚠ హెచ్చరిక**

**(సశేషం)**
- **ఇతర వాహనాల హారన్, ఇంజిన్, ఎయిర్ బ్రేకింగ్ సిస్టమ్ (పెద్ద వాహనాలు), లేదా పార్కింగ్ సెన్సార్ నుంచి వచ్చే అల్ట్రా సోనిక చప్పుళ్లు సెన్సార్‌లకు అంతరాయం కలిగించాయి.**
- **అడ్డంకులు సెన్సార్‌కు మరింత దగ్గరగా ఉన్నాయి.**
- **సెన్సార్‌లు గ్లాసు వంటి అధిక రిఫ్లెక్టివ్ కోణాన్ని కలిగి ఉన్నాయి. (అడ్డంకి నుంచి అల్ట్రాసోనిక్ తరంగాలు తిరిగి పరావర్తనం చెందించలేకపోయాయి)**

- **సెన్సార్‌లు దిగువ పేర్కొన్న అడ్డంకులను సరిగ్గా గుర్తించలేకపోయాయి:**
  - **వైర్ నెట్టింగ్ మరియు తాళ్లు వంటి సన్నటి మెటీరియల్‌తో తయారు చేయబడ్డ వస్తువులు**
  - **చతురస్రం ఆకారంలో ఉండే కర్బ్ స్టోన్‌లు లేదా పదునైన అంచులు కలిగిన ఇతర వస్తువులు**
  - **రోడ్ సైన్ వంటి పై భాగం పొడవుగా ఉండే పొడవైన వస్తువులు**
  - **కర్బ్ స్టోన్‌లు వంటి లో ప్రొఫైల్ వస్తువులు**
  - **కాటన్ మరియు స్నో వంటి సౌండ్‌ని శోషించుకునే వస్తువులు**

*గమనిక:*
- *అధిక దూరాల నుంచి వాటిని గుర్తించినప్పటికీ వస్తువు వాటికి దగ్గరగా కదిలినప్పుడు సెన్సార్లకు దిగువన ఉండే సన్నటి పోల్స్ లేదా అడ్డంకులను గుర్తించలేం.*
- *సిస్టమ్ రోడ్డు సైన్ లేదా అదేవిధమైన అడ్డంకి ఉండే దూరాన్ని వాస్తవ దూరం కంటే తక్కువ దూరంగా లెక్కించవచ్చు.*

**పార్కింగ్ సెన్సార్ ద్వారా అడ్డంకులను సూచించడం**

అడ్డంకిని గుర్తించిన తరువాత, పార్కింగ్ సెన్సార్ యొక్క అంతర్గత సెన్సార్ మోగడం ప్రారంభిస్తుంది.
- వెనక ఉండే సెన్సార్ అడ్డంకిని గుర్తించినప్పుడు రియర్ సీటు వెనక ఉండే బజర్ మోగడం మొదలు పెడుతుంది.
- సెన్సార్‌ల ద్వారా గోడలు వంటి అడ్డంకులను గుర్తించినప్పుడు హెచ్చరిస్తుంది.

| దూరం<br>(సుమారు.) | బజర్ |
|---|---|
| 100 – 150 cm<br>(39 – 59 in) | తక్కువ విరామాల వద్ద షార్ట్ బీప్లు |
| 60 – 100 cm<br>(24 – 39 in) | అత్యంత తక్కువ విరామాల వద్ద షార్ట్ బీప్లు |
| కంటే తక్కువ 60 cm<br>(24 in) | నిరంతర బీపింగ్ |


**హెచ్చరిక మరియు ఇండికేటర్ సందేశాలు**

పార్కింగ్ సెన్సార్సిస్టమ్కు సంబంధించి ఏదైనా సమస్య లేదా హెచ్చరిక ఉన్నట్లయితే, ఒక బజర్ దానిని తెలియజేస్తుంది. దాని సూచనలను పాటించండి.

- బజర్ ఆగకుండా మోగుతూ ఉంటుంది సెన్సార్ పాడైపోయినట్లుగా ఇది తెలియజేస్తుంది మృదువైన, పొడి బట్టతో తుడవండి. తుడిచిన తరువాత కూడా బజర్ మోగడం ఆగకపోయినట్లయితే, పార్కింగ్ సెన్సార్ సిస్టమ్లో సమస్య ఉండవచ్చు. మారుతీ సుజికీ ఆథరైజ్డ్ వర్క్షపు ద్వారా మీ వాహనం తనిఖీ చేయబడిందా

## బ్రేక్లు వేయటం

ఉదాహరణ



60G165S

వాహనపు వేగంతో పాటు దానిని ఆపటానికి పట్టే దూరం కూడా పెరుగుతుంది. 30 కి.మీ./గం. (19మై/గం) వేగంతో ప్రయాణిస్తున్నప్పటికన్నా, 60 కి.మీ./గం. (37 మై/గం) వేగంతో ప్రయాణిస్తున్నప్పుడు బ్రేక్ వేసినప్పుడు ఆగటానికి పట్టే దూరం 4 రెట్లు పరుగుతుంది. మీ వాహానానికి, ఆగవలసిన ప్రదేశానికి తగినంత దూరం ఉన్నప్పుడే బ్రేక్ వేయటాన్ని మొదలుపెట్టండి, వేగాన్ని నెమ్మదిగా తగ్గించండి.

**⚠ హెచ్చరిక**

**బ్రేక్ డ్రమ్ముల్లోకి నీరు చేరితే, బ్రేక్ పనితీరు మందగిస్తుంది లేదా ఊహించని విధంగా ఉంటుంది. నీళ్ళలోకుండా వాహనాన్ని నడిపినప్పుడు, లేదా వాహనం క్రింది భాగాన్ని కడిగినప్పుడు, బ్రేకులు మామూలు పద్ధతిలో పనిచేస్తున్నాయో లేదో తెలుసుకోవటానికి నిదానంగా నడిపేటప్పుడు బ్రేకులు వేసి సరిచూసుకోండి. అవి మామూలు కన్నా తక్కువ పనితీరుతో పనిచేస్తుంటే, అవి మామూలు స్థితికి వచ్చేదాకా నిదానంగా నడుపుతూ మళ్ళీ మళ్ళీ బ్రేకులు ొవేస్తూ ఉండండి.**

**పవర్ అసిస్టెడ్ బ్రేకులు**


మీ వాహానానికి పవర్ అసిస్టెడ్ బ్రేకులు ఉన్నాయి. ఇంజన్ వాడకుండా ఉంచటం లేదా ఇతర లోపాల వల్ల పవర్ అసిస్టెన్స్ కోల్పోయినా ఈ వ్యవస్థ రిజర్వ్ పవర్ ఉపయోగించుకుని పూర్తిస్థాయిలో పనిచేస్తుంది మరియు బ్రేక్ పెడల్ని ఒకసారి నొక్కి ఉంచటం ద్వారా వాహానాన్ని పూర్తిగా ఆపివేయవచ్చు. మీరు బ్రేక్ పెడల్ని నొక్కినప్పుడల్లా రిజర్వ్ పవర్ పాక్షికంగా ఉపయోగించబడుతుంది మరియు బ్రేక్ పెడల్ని నొక్కినప్పుడల్లా తగ్గిపోతుంది. పెడల్ని మృదువుగా సమంగా నొక్కండి. పెడల్ని పదే పదే నొక్కకండి.

**⚠ హెచ్చరిక**

**బ్రేక్ సిస్టమ్లో రిజర్వ్ పవర్ లేకపోయినప్పటికీ, మీరు బ్రేక్ పెడల్ని అవసరమైనదానికన్నా ఎక్కువగా నొక్కటం ద్వారా వాహానాన్ని నిలిపివేయవచ్చు. అయితే ఆగటానికి ఎక్కువదూరం పట్టవచ్చు.**

# నడపటానికై సూచనలు


నడపటం .......... 4-1
కాటలిటిక్ కన్వర్టర్ .......... 4-1
ఇంధన సామర్ధ్యం పెంచటం .......... 4-2
హైవేలపై నడపటం .......... 4-3
కొండలపైన నడపటం .......... 4-3
జారుడు రోడ్లైపన నడపటం .......... 4-4
తడిగా ఉన్న రోడ్లైప నడపటం .......... 4-5
సురక్షితంగా నడపటానికై చేయదగినవి మరియు చేయదగనివి ..... 4-5
సురక్షత కొరకై అంతరం .......... 4-7




52D078S

**⚠ హెచ్చరిక**

- అన్ని వేళలా మీ సీటు బెల్టులను పెట్టుకోండి. డ్రైవరు మరియు ప్రయాణికుడు ఇద్దరూ, అన్ని వేళలా ఇచ్చిన సీటు బెల్టులను వాడి సరిగా కూర్చోండి. సీటు బెల్టులను సరిగా ఉపయోగించటానికి సూచనలకై "సీటు బెల్టులు" విభాగాన్ని చూడండి.
- ఆల్కహాల్ లేదా ఇతర మత్తుపదార్థాల ప్రభావంలో ఎప్పుడూ నడపకండి. మీ సురక్షితంగా నడిపే సామర్థ్యాన్ని ఆల్కహాల్ మరియు మత్తుపదార్థాలు తీవ్రంగా దెబ్బతీస్తాయి, మీకు మరియు ఇతరులకు గాయాలయ్యే ప్రమాదావకాశాలను పెంచుతాయి. మీరు అలసిపోయినప్పుడు, అనారోగ్యంతో ఉన్నప్పుడు, చిరాకుగా ఉన్నప్పుడు లేదా ఒత్తిడిలో ఉన్నప్పుడు వాహనం నడపకండి.


# నడపటం

***నోటీసు***

ఇంజన్ యొక్క భవిష్యత్ పనితీరు మరియు విశ్వసనీయతలు ఇంజన్ ప్రారంభదశలో తీసుకున్న సంరక్షణ మరియు సంయమంతో కూడిన వాడకంపై ఆధారపడి ఉంటుంది. వాహనాన్ని నడపటం మొదలుపెట్టిన తర్వాత మొదటి 960 కి.మీ.ల లోపు ఈ క్రింది ముందుజాగ్రత్తలను పాటించటం చాలా ముఖ్యం.

- స్టార్ట్ చేసిన తర్వాత ఇంజన్ వేగాన్ని పెంచకండి. నెమ్మదిగా వేడెక్కనియ్యండి.
- ఒకే వేగంతో ఎక్కువ దూరం వాహనం నడపకండి. మీరు వేగాన్ని మార్చుతూ ఉంటే కదిలే విడిభాగాలు చక్కగా వాడకానికి తయారవుతాయి.
- ఆగి ఉన్న వాహనాన్ని నెమ్మదిగా స్టార్ట్ చేయండి. పూర్తి వేగంతో స్టార్ట్ చేయకండి.
- ప్రత్యేకించి మొదటి 320 కి.మీ.ల డ్రైవింగ్లో గట్టిగా బ్రేక్ వేసే అవసరం రానీయకండి.
- ఎక్కువ గేర్లోకి మారి నిదానంగా నడపకండి.
- వాహనాన్ని నడిపేటప్పుడు ఇంజన్ వేగం ఒక మోస్తరుగా ఉండేటట్లు చూసూకోండి.
- ట్రెయిలర్ని లాక్కెళ్ళకండి.

# కాటలిటిక్ కన్వర్టర్




77PH201

మీ వాహనం వదిలే వాయువుల్లో హాని కలిగించే కలుషితాల పరిమాణాన్ని వీలైనంతగా తగ్గించటమే కాటలిటిక్ కన్వర్టర్ పని. సీసం కాటలిస్ట్ వ్యవస్థలోని కలుషితాలను తగ్గించే భాగాలను పనిచేయనీకుండా చేస్తుంది కాబట్టి కాటలిటిక్ కన్వర్టర్లను కలిగిఉన్న వాహనాల్లో సీసాన్ని కలిగిఉన్న ఇంధనపు వాడకం నిషేధం. కన్వర్టర్, వాహనాన్ని సాధారణంగా వినియోగిస్తూ, సీసం లేని ఇంధనాన్ని వినియోగిస్తున్నప్పుడు వాహనపు జీవితకాలానికి సరిపడేలా రూపొందించబడింది. కన్వర్టర్కి ప్రత్యేకమైన నిర్వహణ అవసరంలేదు. అయితే ఇంజన్ సరిగ్గా ట్యూన్ చేసి ఉండటం ఎంతో ముఖ్యం. ఇంజిన్ సరిగా ట్యూన్ అయి లేకపోతే ఇంజన్ మిస్ఫైరింగ్ అయి కాటలిస్ట్ ఎక్కువగా వేడెక్కటానికి కారణమవుతుంది. ఇది కాటలిస్ట్ మరియు ఇతర వాహన

విడిభాగాలకు శాశ్వతంగా వేడి వలన కలిగే నష్టానికి కారణమవుతుంది.

**నోటీసు**


**కాటలిస్ట్ లేదా మిగిలిన వాహనం దెబ్బతినకుండా ఉండటానికి:**

- **ఇంజన్ని సరియైన నడిపే స్థితిలో నిర్వహించండి.**
- **ఇంజన్ సరిగా పనిచేయకపోయినా, ప్రత్యేకించి ఇంజన్ మిస్ఫైర్ లేదా ఇతర స్పష్టమైన పనితీరు లోపమేదైనా తలెత్తినా వాహనాన్ని వెంటనే సర్వీస్ చేయించాలి.**
- **గేరులో ఉన్నప్పుడు మరియు వాహనం కదులుతున్నప్పుడు ఇంజన్ని ఆపకండి లేదా ఇగ్నిషన్కి అంతరాయం కలిగించకండి.**
- **వాహనాన్ని నెట్టడం లేదా లాగడం, లేదా కొండ పైనుండి క్రిందకి కదులుతున్నప్పుడు ఇంజన్ స్టార్ట చేయటానికి ప్రయత్నించకండి.**
- **లోప నిర్ధారణ పరీక్షల సందర్భంగా స్పార్క్ ప్లగ్ వైర్ల అనుసంధానం తొలగించి లేదా తీసివేసి ఇంజన్ని ఐడల్లో ఉంచకండి.**
- **వాహనాన్ని ఐడల్గా ఎక్కువసేపు ఉంచకండి, ఐడలింగ్ ముతకగా తయారవచ్చు లేదా ఇతర లోపాలు తలెత్తవచ్చు.**
- **ఇంధనపు ట్యాంకును దాదాపు పూర్తిగా ఖాళీ అయ్యే స్థితికి తీసుకురాకండి.**
- **అత్యధిక ఇంజన్ వేగంతో మీ వాహనాన్ని నడిపే ప్రయత్నం చేయకండి.**

**⚠ హెచ్చరిక**

**మీరు వాహనాన్ని నిలిపిఉంటే లేదా నడిపే ప్రదేశాల పట్ల జాగ్రత్తగా ఉండండి, కాటలిటిక్ కన్వర్టర్ మరియు ఇతర వాయువులను నిడుదలచేసే భాగాలు చాలా ఎక్కువగా వేడెక్కవచ్చు. ఇతర వాహనాల వలెనే, ఈ వాహనాన్ని మండే స్వభావం గల వస్తువులైన ఎండుగడ్డి లేదా ఆకులు వంటివి వాయువులను విడుదల చేసే వ్యవస్థలకు తాకుతూ ఉండేటట్లుగా నిలిపిఉంచకండి.**

ఉదాహరణ



82DY05

**ఇంధన సామర్థ్యం పెంచటం**
ఈ క్రింది సూచనలు ఇంధన సామర్థ్యం పెంచుకోవటంలో మీకు సహాయపడతాయి.


**ఎక్కువసేపు ఐడల్గా ఉంచటం మానండి**
మీరు ఆగి ఉన్నప్పుడు ఒక నిమిషంకన్నా ఎక్కువసేపు వేచిఉండవలసి వస్తే ఇంజన్ను ఆపి తర్వాత మళ్ళీ స్టార్ట చేయండి. చల్లగా ఉన్న ఇంజన్ను వేడెక్కించటానికి, నడిపే ఉష్ణోగ్రతను చేరుకునేదాకా ఇంజన్ను ఐడిల్గా ఉంచటం లేదా పూర్తి వేగంగా ఆడేటట్లు చేయకండి. నడిపేటప్పుడే ఇంజను వేడెక్కేటట్లు చేయండి.

**అకస్మాత్తుగా వేగాన్ని పెంచకండి**
ఆగిఉండి బయలుదేరేటప్పుడు లేదా నడుపుతున్నప్పుడు అకస్మాత్తుగా వేగం పెంచటం వల్ల అనవసరంగా ఇంధనం ఖర్చవుతుంది మరియు ఇంజన్ జీవితకాలం తగ్గిపోతుంది. నిదానంగా స్టార్ట చేయండి.

**అనవసరమైన చోట్ల ఆపకండి**
అనవసరంగా వేగం తగ్గించటం మరియు ఆపటం చేయకండి. నిదానంగా, స్థిరమైన వేగంతో నడపటానికి ప్రయత్నించండి. వేగాన్ని తగ్గించటం మరియు మరలా వేగాన్ని పెంచటం వల్ల అధికంగా ఇంధనం వినియోగించబడుతంది.

**స్థిరమైన అనుకూలమైన వేగంతో నడపండి**
రోడ్డు మరియు ట్రాఫిక్ పరిస్థితులకు అనుగుణంగా స్థిరమైన వేగంతో నడపండి.

### ఎయిర్ క్లీనర్ని శుభ్రంగా ఉంచండి




60A183S

ఎయిర్ క్లీనర్ దుమ్ముతో నిండిపోతే, గాలిని లోపలికి తీసుకోవటానికి అడ్డంకిగా మారుతుంది. ఫలితంగా వెలువడే శక్తి తగ్గుతుంది మరియు ఇంధన వినియోగం పెరుగుతుంది.

**బరువును తక్కువగా ఉంచండి**

బరువు ఎక్కువైన కొలదీ వాహనం వినియోగించుకునే ఇంధనం పెరుగుతుంది. ఏదైనా అవసరంలేని సామగ్రి లేదా సరుకులు ఉంటే తీసివేయండి.

**టైరు ఒత్తిడులు సరిగా ఉంచండి**

టైర్లలో గాలి తక్కువగా ఉండటం వల్ల, టైర్లు కదలటానికి నిరోధం ఎక్కువయి ఇంధనం వృధా అవుతుంది. డ్రైవరు వైపు తలుపు తాళం వేసేచోట ఉంచిన లేబుల్పైన చూపిన విధంగా టైర్లలో సరియైన వత్తిడిలో గాలి ఉండేటట్లు చూడండి.


### హైవేలపై నడపటం

హైవే వేగంతో నడుపుతున్నప్పుడు ఈ క్రింది అంశాలపట్ల శ్రద్ధ వహించండి:

- వాహన వేగంతో పాటు ఆగటానికి పట్టే దూరం కూడా పెరుగుతూ ఉంటుంది. ఆగటానికి పట్టే అదనపు దూరం ఉండేటట్లు చేయటానికై ఆగే ప్రదేశానికి తగినంత దూరంలో ఉండగానే బ్రేక్లు వేయండి.
- వర్షంపడుతున్నప్పుడు వాహనం జారిపోవచ్చు (హైడ్రోప్లానింగ్). రోడ్డు ఉపరితలానికి మరియు టైర్లకు మధ్యలో పలుచని నీటి పొర ఏర్పడటం వల్ల నేరుగా ఉండే స్పర్శ కోల్పోవటం వల్ల వాహనం జారుతుంది. జారుతున్నప్పుడు వాహనం నడపటం లేదా బ్రేక్ వేయటం చాలా కష్టం, నియంత్రణ కోల్పోవచ్చు. రోడ్డు ఉపరితలం తడిగా ఉన్నప్పుడు వేగాన్ని తక్కువలో ఉంచండి.
- అధిక వేగంతో ప్రయాణిస్తున్నప్పుడు, ప్రక్కలనుంచి వీచే గాలులు వాహనంపై ప్రభావం చూపవచ్చు. అందువల్ల సొరంగాలనుండి బయటికి రావటం, కొండలను తొలచివేసి దారుల్లో ప్రయాణించటం లేదా పెద్ద వాహనాలు దాటి వెళ్ళటం మొదలైనవి జరిగేటప్పుడు వేగాన్ని తగ్గించండి మరియు ఊహించని విధంగా సంభవించే కంపనాలకు సిద్ధంగా ఉండండి.

### కొండలపైన నడపటం

- వాలుగా ఉన్న కొండను ఎక్కేటప్పుడు, వాహన సామర్థ్యం తగ్గిపోయి వేగం మందగించటం ప్రారంభమవ్వచ్చు. ఇలా జరిగినప్పుడు మీరు వెంటనే తక్కువ గేరుకు మారటం వల్ల ఇంజన్ మరల సాధారణ సామర్థ్యం మేరకు పనిచేస్తుంది. వాహనం వేగగతిని కోల్పోకుండా ఉండటానికి వేగంగా గేరు మార్చండి.
- కొండపైనుండి దిగేటప్పుడు, తక్కువ గేర్లోకి మారి ఇంజన్ను బ్రేకింగ్కి వాడాలి.




77PH003

> **⚠ హెచ్చరిక**
>
> **వాలుగా ఉన్న లేదా ఎత్తుగా ఉన్న కొండపైనుండి దిగేటప్పుడు ఎక్కువ సేపు నొక్కి ఉంచటం లేదా ఎక్కువసార్లు నొక్కటానికి ప్రయత్నించకండి. అలా చేయటం వల్ల బ్రేకులు అధికంగా వేడెక్కి, బ్రేక్ పనిచేసే సామర్థ్యం తగ్గుతుంది. ఈ జాగ్రత్తలు తీసుకోవటంలో విఫలమైతే వాహనం పైన నియంత్రణని కోల్పోవచ్చు.**


**ఆగి ఉన్న స్థితినుండి కొండ/వాలుగా ఉన్న ప్రాంతం పైకి కదిలేటప్పుడు**

- పార్కింగ్ బ్రేక్ని గట్టిగా వేసి ఉంచండి. ఇందువల్ల వాహనం వెనక్కి దొర్లదు.
- క్లచ్ పెడల్ని నొక్కి గేర్ మార్చే లీవర్ని 1వ స్థానంలోకి మార్చండి.
- క్లచ్ని వదలకండి.
- బయలుదేరటానికి సిద్ధంకాగానే, ఒకేసారి యాక్సిలరేటర్ పెడల్ని నొక్కి క్లచ్ పెడల్ని నిదానంగా వదలండి. వాహనం కదలటం ప్రారంభించగానే నెమ్మదిగా పార్కింగ్ బ్రేక్ని తీసివేయండి.

**నోటీసు**

**కొండపైనుండి క్రిందకి దిగుతున్నప్పుడు, ఎప్పుడూ ఇగ్నిషన్ తాళంచెవిని "LOCK" స్థితిలోకి తిప్పకండి. దీనివల్ల ఉద్గార నియంత్రణ వ్యవస్థ దెబ్బతినవచ్చు.**

**జారుడు రోడ్లపైన నడపటం**



ఉదాహరణ

82DY06

తడిగా ఉన్న రోడ్లపై బ్రేకు వేసినప్పుడు టైర్లు జారిపోయే అవకాశం ఉన్నందువల్ల పొడిగాఉన్న రోడ్లపకంటే తడిగా ఉన్న రోడ్లపై తక్కువ వేగంతో నడపండి. మంచు గడ్డకట్టిన రోడ్లు, మంచు కప్పి ఉన్న రోడ్లు లేదా బురదతో ఉన్న రోడ్లపై వేగాన్ని తగ్గించండి మరియు అకస్మాత్తుగా వేగం పెంచటం, అర్థాంతరంగా బ్రేక్ వేయటం లేదా షార్ప్ స్టీరింగ్ కదలికలను చేయకండి.

**మీ వాహనం ఇరుక్కుపోతే**

మీ వాహనం మంచు, బురద, లేదా ఇసుకలో ఇరుక్కుపోతే ఈ క్రింది సూచనలను పాటించండి:

1) గేరును వెనక్కి మరియు ముందుకి మార్చి మొదటి గేరు మరియు రివర్స్ గేరులలోకి మార్చండి. ఇది వాహనానికి ఊగే కదలికనివ్వటం వల్ల వాహనం బయటికి రావటానికి అవసరమైన ద్రవ్యవేగాన్ని ఇవ్వవచ్చు. చక్రాలు కనీస ఆర్.పి.ఎం.తో తిరిగేటట్లుగా యాక్సిలరేటర్ని కొద్దిగా నొక్కండి. గేరు మార్చేటప్పుడు మీ పాదాన్ని యాక్సిలరేటర్పైనుండి తీసివేయండి. ఇంజన్ వేగాన్ని పెంచకండి. చక్రాలు వేగంగా తిరగటం వల్ల టైర్లు మరింత లోతుకు కూరుకుపోవచ్చు, వాహనాన్ని బయటకు తీసుకురావటం మరింత కష్టం అవుతుంది.
2) కొద్ది నిమిషాలు అటూ ఇటూ ఊగినప్పటికీ మీ వాహనం ఇరుక్కుపోయే ఉంటే, మీ వాహనాన్ని బయటికి లాగటానికి మరొక వాహనాన్ని ఉపయోగించండి.

**⚠ హెచ్చరిక**

**మీరు వాహనాన్ని ఊపేటప్పుడు వాహనం పక్కన ఎవరినీ నుంచోనీయకండి మరియు స్పీడోమీటర్లో 40 కి.మీ./గం కన్నా ఎక్కువ వేగాన్ని సూచించేటట్లుగా చక్రాన్ని తిప్పకండి. చక్రాలను ఎక్కువ వేగంగా తిప్పటం వల్ల మనుష్యులకు గాయమవటం మరియు/లేదా వాహనం దెబ్బతినటం జరగవచ్చు.**


**నోటీసు**

కొన్ని నిమిషాలకన్నా వాహనాన్ని ఎక్కువసేపు ఊపకండి. ఎక్కువసేపు ఊపటం వల్ల ఇంజన్ అధికంగా వేడెక్కవచ్చు లేదా గేరు బాగా దెబ్బతినవచ్చు.

## తడిగా ఉన్న రోడ్లపై నడపటం

**నోటీసు**

- తడిగా ఉన్న రోడ్లపై నడిపేటప్పుడు, ఎక్కువగా నీళ్ళు నిలబడి ఉన్న ప్రాంతాలకుండా నడపకండి. ఎక్కువ మొత్తంలో ఉన్న నీళ్ళు ఇంజన్ విభాగంలోకి వెళ్ళి ఇంజన్ మరియు లేదా ఎలక్ట్రిక్ భాగాలు చెడిపోవటానికి కారణం కావచ్చు.
- లోతుగా ఉన్న నీళ్ళలో ఇరుక్కుపోతే, నీటిమట్టం తగ్గేవరకు స్టార్ట్ చేయకండి.
- నీరు అసంకోచనీయ ద్రవము, ఇంజన్లోని నీరు ఇంజన్కి కీడు కలిగిస్తుంది.




82DY07

**⚠ హెచ్చరిక**

ఈ విభాగంలో ఉన్న డ్రైవింగు సూచనలను పాటించటంతో పాటు, ఈ క్రింద పేర్కొన్న జాగ్రత్తలు తీసుకోవటం కూడా ముఖ్యం.

- మీ టైర్లు మంచి స్థితిలో ఉన్నాయని నిర్ధారించుకోండి మరియు ఎప్పుడూ సూచించిన గాలి ఒత్తిడి ఉండేటట్లు నిర్వహించండి. వివరాల కోసం "తనిఖీ మరియు నిర్వహణ" విభాగంలో "టైర్లు"ను పరిశీలించండి.
- మారుతి సుజుకీ సూచించిన టైర్లను తప్ప ఇతర టైర్లను వాడకండి. ముందు మరియు వెనుక చక్రాలకి వేరు పరిమాణాలు లేదా రకాలకి చెందిన టైర్లను ఉపయోగించకండి. సూచించిన టైర్ల వివరాలకోసం, డ్రైవర్ తలుపు తాళం వేసే చోట ఉన్న లేబుల్ని పరిశీలించండి.
- మీ వాహనాన్ని పైకి లేపటానికి (జాక్ అప్) పెద్ద టైర్లు లేదా ప్రత్యేకమైన షాక్ అబ్జార్బర్లు మరియు స్ప్రింగులను ఉపయోగించకండి. ఇలా మార్చటం వల్ల నియంత్రించే స్వభావాలు మారతాయి. పెద్ద టైర్లు వాహనం బాడీకి రుద్దుకోవటం వల్ల వాహనం చెడిపోవటం లేదా టైర్లు దెబ్బతినటం కూడా జరగవచ్చు.
- నీళ్ళలోగుండా నడిపినప్పుడు, తక్కువ వేగంతో నడుపుతూ బ్రేకులు సాధారణ పనితీరును కనబరుస్తున్నాయో లేదో పరీక్షించండి. అవి సాధారణం కన్నా తక్కువ పనితీరును కనబరిస్తే, బ్రేకులు సాధారణ పనితీరు కనబరిచే వరకు నిదానంగా నడుపుతూ బ్రేకులు మళ్ళీ మళ్ళీ వేస్తూ అవి పొడిగా అయ్యేటట్లు చూడండి.


## సురక్షితంగా నడపటానికై చేయదగినవి మరియు చేయదగనివి

మీ వాహనాన్ని జాగ్రత్తగా వాడటం అలవాటు చేసుకోండి. మీ సురక్షిత గురించి మాత్రమే కాకుండా రోడ్డుపై ప్రయాణించే ఇతరుల సురక్షత విషయంలో కూడా శ్రద్ధ వహించండి, మరియు దానివల్ల ఉత్తమమైన మరియు అత్యంత సౌకర్యవంతమైన నడిపే అనుభవాన్ని పొందండి.

ఈ క్రింద ఉన్నవి సురక్షితంగా నడపటానికి ప్రాథమిక నియమాలు. విషయాన్ని బాగా అర్థం చేసుకోవటానికై వాటిని జాగ్రత్తగా చదవండి. దానివల్ల మీరు మీ వాహనంలో సురక్షితమైన మరియు ఆహ్లాదకరమైన నడిపే అనుభవాన్ని పొందగలుగుతారు.

## స్టార్ట చేయటం

1) నడిపేటప్పుడు సరిగా కూర్చోవటానికై డ్రైవర్ సీటును సరిచేసుకోండి.
2) వెనుక ఉండేవి వీలైనంత స్పష్టంగా కనబడటానికై రియర్ వ్యూ మిర్రర్ని సరిచేసుకోండి.





77PM04002

3) కదలటానికి ముందు సురక్షితంగా ఉందని నిర్ధారించుకోవటానికి చుట్టూ చూడండి.
4) ఒక్కసారిగా వేగాన్ని పెంచకండి, అది ప్రమాదకరం మరియు ఇంధనం వృధాచేస్తుంది.

**సాధారణంగా నడపటం**

1) ఒక సోటప లైట్ లేదా సోటప గుర్తు దగ్గర ఆపండి. ఏవిధమైన ట్రాఫిక్ లైట్లు లేదా గుర్తులు లేనిచోట కూడలిలోకి వెళ్ళేటప్పుడు సురక్షితంగా ఉండటానికై నిదానంగా నడపండి.
2) ముందు వెళ్ళే వాహనం అకస్మాత్తుగా అగినప్పుడు వెనుకవైపు నుండి గుద్దటాన్ని నివారించటం కొరకై ఇతర వాహనాలను సురక్షితమైన దూరాలలో అనుసరించండి.
3) వెనకనుండి గుద్దకుండా ఉండటానికై, మలుపు తిరగటానికి లేదా లైను మారేటప్పుడు 30 మీటర్ల ముందుగానే టర్న్ సిగ్నల్ని ఆన్ చేయండి.
4) ఒక మూలలోకి ప్రవేశించేటప్పుడు, వాహన్ని సురక్షితమైన వేగానికి తగ్గించండి. మూల తిరుగుతుండగా బ్రేకులను వేయకండి లేదా జారవచ్చు.
5) ఇతర వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు, ఎదురువచ్చే వాహనాలను చూసుకోండి మరియు సురక్షతకై జాగ్రత్తగా ఉండండి.
6) వాహనాన్ని మెలికలు తిప్పుతూ నడపకండి, దానివల్ల దానిపై నియంత్రణకి ఆటకం కలగవచ్చు. మరియు ప్రమాదానికి కూడా గురవచ్చు.
7) భాధ్యతా రహితమైన అధికవేగంతో నడపకండి మరియు రోడ్డు స్థితికి తగినవిధంగా సురక్షితమైన వేగంతో నడపటానికి ప్రయత్నించండి, అదేసమయంలో స్థిరమైన వేగంతో నడపండి.
8) వేగం పెరిగిన కొద్దీ, డ్రైవర్ యొక్క చూపు అవధి తగ్గిపోతుంది. ఆ స్థితిలో ఏదైనా ప్రమాదాన్ని ముందుగా గమనించటం కష్టం మరియు డ్రైవర్ అలసిపోతాడు.




77PM04001

9) అధికమైన వేగంతో నడుపుతున్నప్పుడు షార్ప్ హాండ్లింగ్ చేయటానికి ప్రయత్నించకండి. మీరు వాహనంపై ఉన్న నియంత్రణని కోల్పోవచ్చు.

10)అధికమైన వేగంతో నడుపుతున్నప్పుడు వాహనాన్ని ఓవర్టేక్ చేస్తున్నా లేదా లైన్లు మారుతున్నా వాహనానికి, వాహనానికి మధ్య తగినంత ఖాళీ ఉండేటట్లు చూసుకోండి.

**బ్రేక్ వేయటం**

1) సురక్షత దృష్ట్యా వాహనాన్ని పార్క్ చేసేటప్పుడు పార్కింగ్ బ్రేక్ను ఉపయోగించండి మరియు గేర్ షిఫ్ట్ లివర్ని మొదటి గేర్ లేదా రివర్స్ గేర్ లోకి మార్చండి.

2) తప్పని పరిస్థితి వస్తే తప్ప హాండ్బ్రేక్ వాడకండి. అది వాహనం జారటానికి కారణమవుతుంది మరియు గుద్దుకోవటం కూడా జరగవచ్చు. టైర్లు అరిగిపోయి ఉన్నప్పుడు ఎక్కువగా జారతాయి కాబట్టి ఎక్కువ ప్రమాదకరం.

**ఫుట్బ్రేక్ని మూడు దశలలో ఉపయోగించండి**

1. మీ వెనకాల వచ్చే వాహనాన్ని హెచ్చరించటానికి
2. బ్రేక్ని మెల్లగా ఉపయోగించటానికి.
3. వాహనాన్ని ఆగే స్థితికి తీసుకురావటానికి.

3) కొండపైనుండి దిగేటప్పుడు, బ్రేక్ వేయటానికి ప్రయత్నించకండి కానీ ఇంజన్ బ్రేక్ని సమర్థవంతంగా ఉపయోగించండి. ఫుట్ బ్రేక్ని ఎక్కువగా వాడటం వల్ల బ్రేక్ యొక్క పనితీరు తగ్గిపోవచ్చు.

**ఎక్కువ దూరాలు నడపటం**

1) ప్రయాణం ప్రారంభించేటప్పుడే సురక్షతా తనిఖీలను చేయండి.

2) నిద్రమత్తు లేదా అలసిపోవటం వల్ల సంభవించే ప్రమాదాలను నిరోధించటానికై తగిన కాలవ్యవధుల్లో విశ్రాంతి తీసుకోండి.

**రాత్రిపూట నడపటం**

1) రాత్రిపూట కనిపించే దూరం తక్కువగా ఉంటుంది కాబట్టి పగటిపూట కన్నా తక్కువ వేగంతో నడపండి.

2) రాత్రిపూట ఇతర వాహనాలను ఓవర్టేక్ చేయకండి. చీకటి వేగాన్ని తెలిపే జ్ఞానాన్ని తగ్గిస్తుంది మరియు వాహనానికి, వాహనానికి మధ్య దూరాన్ని అంచనావేయటానికి ఆటంకం కలిగిస్తుంది.

3) హైబీమ్ లైట్లను అవసరమైతే తప్ప వాడకండి. అవి ఎదురుకుండా వచ్చే వాహనం లేదా ముందు ఉన్న వాహనం డ్రైవర్ కంటికి ఇబ్బంది కలిగించటం ద్వారా ప్రమాదానికి దారితీయవచ్చు.

4) ఎల్లప్పుడూ కిటికీ గ్లాసులను శుభ్రంగా ఉంచండి. విండ్షీల్డ్ వైపర్ని పొడిగా ఉన్నప్పుడు ఉపయోగిస్తే వైపర్ బ్లేడ్ లేదా గ్లాస దెబ్బతినవచ్చు కాబట్టి పొడిగా ఉన్నప్పుడు ఉపయోగించకండి.

**సురక్షత కొరకై అంతరం**

నడిపేటప్పుడు సురక్షత కొరకు మీకై మీరే కొంత అంతరాన్ని పాటించడం ముఖ్యం. దానివల్ల ఇతర డ్రైవర్ల పొరపాట్లు లేదా అనూహ్యంగా నడపటాల నుండి కాపాడుకోవచ్చు. దానికోసం ఈ క్రిందివాటిని పాటించండి.

- సురక్షితమైన వేగంతో నడపండి.
- మీ వాహనానికి మరియు మీ ముందు ఉన్న వాహనానికి మధ్య తగినంత దూరం ఉండేటట్లు చూడండి.
- ఇతర వాహనాలను ఓవర్టేక్ చేయటానికి మిమ్మల్ని మీరు ప్రోత్సహించుకోవద్దు.
- అకస్మాత్తుగా వేగాన్ని పెంచటం, షార్ప్గా తిప్పటం లేదా అకస్మాత్తుగా ఆపటం చేయకండి.
- ప్రయాణ ప్రణాళికల మధ్య తగినంత అంతరం ఉడేటట్లు చూసుకోండి.
- ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించండి.

**ముగింపు**

ఉత్తమమైన డ్రైవర్ అంటూ ఉండరు. మోటారు వాహనం నడిపే ప్రతిఒక్కరూ పరిపూర్ణతకోసం ప్రయత్నిస్తుంటారు. సురక్షతా దృష్టి కేవలం మీ ఒక్కరి సురక్షత కోసం కాదు, రోడ్డుపై ప్రయాణించే ఇతరుల సురక్షత కోసం కూడా, అది మీ వాహనం అరుగుదల మరియు దెబ్బతినటాలను తగ్గిస్తుంది, దాని జీవితకాలాన్ని పెంచుతుంది, ఇంధన సామర్థ్యాన్ని పెంచుతుంది మరియు ఒక సౌకర్యవంతంగా నడిపిన అనుభవాన్ని కలిగిస్తుంది.
జాబితాలో ఇచ్చిన చేయదగినవి మరియు చేయదగని వాటిని పాటించండి, మరియు నడపటం అనేది ముందులా ఉండదు.

# ఇతర కంట్రోళ్ళు మరియు పరికరాలు


ఇంధనం నింపేదాని మూత ........................................................ 5-1
ఇంజన్ విభాగం .................................................................. 5-3
సన్ వైజర్ ........................................................................ 5-5
లోపలి లైటు ...................................................................... 5-5
యాక్సెసరీ సాకెట్ ............................................................... 5-5
గ్లోవ్బాక్స్........................................................................ 5-6
వస్తువులుంచే ప్రదేశం ........................................................... 5-6
ఎయిర్ వెంట్ ...................................................................... 5-7
ఫ్రేమ్ హుక్ ........................................................................ 5-7
అసిస్ట్ గ్రిప్ ....................................................................... 5-8

5

# ఇంధనం నింపటం


## (పెట్రోలు మరియు ండు ఇంధనాలతో పనిచేసే ఇంజన్ మోడల్ కొరకు)

### సి.ఎన్.జి. నింపే వాల్వు





77PM05003

సి.ఎన్.జి.ని నింపే వాల్వు వాహనానికి కుడివైపున ఉంటుంది.




77PM05001


సి.ఎన్.జి.ని నింపటానికై మూత (1)ని తీయటానికి తాళం చెవిని ఉంచి పైభాగాన్ని వాహనం ముందువైపుకు తిప్పండి.




77PM05005

సి.ఎన్.జి.ని నింపే వాల్వు మూతని తొలగించటానికి:

1) సి.ఎన్.జి. నింపే మూత (1)ని తెరవండి.
2) సి.ఎన్.జి.ని నింపే వాల్వు మూత (2)ని అపసవ్య దిశలో తిప్పి తొలగించండి.




77PM05006

*గమనిక:*
*ఇంధనాన్ని నింపే తలుపు పట్టుకోటానికి ఉపయోగించే పిడి (3)ని కలిగిఉంటుంది. ఇంధనాన్ని తిరిగి నింపేటప్పుడు ఆ పిడిని ఉపయోగించి ఇంధనాన్ని నింపే మూతని పట్టుకోండి.*

ఇంధనాన్ని నింపేదాని పీడనం, సిలెండర్ పీడనానికి సమానమైనప్పుడు నింపటం అనియంత్రితంగా ఆగిపోతుంది.


సి.ఎన్.జి.ని నింపే వాల్వు మూతని తిరిగి బిగించటం:

1) సి.ఎన్.జి.ని నింపే వాల్వు మూత (2)ని పూర్తిగా మూసుకునే వరకు అపసవ్యదిశలో తిప్పండి.
2) సి.ఎన్.జి.ని నింపేదాని తలుపు (1)ను మూయండి.

*గమనిక:*
- *సి.ఎన్.జి.ని నింపేదాని మూత (2)ని సరిగా బిగించకపోతే, మీరు వాహనాన్ని స్టార్ట చేయలేరు.*
- *వాహనం స్థిరంగా ఉన్నప్పుడు సి.ఎన్.జి. నింపేదానీ మూత (2) తెరవబడితే ఇంజన్ ఆగిపోతుంది.*


*గమనిక:*
*వాహనం తిరిగేటప్పుడు సి.ఎన్.జి. నింపే బాక్సులోనికి గులకరాళ్ళు చేరవచ్చు. గమనించిన వెంటనే వాటిని తొలగించండి.*

## పెట్రోలు నింపే మూత




77PM05002

ఇంధనం నింపేదాని మూత వాహనానికి కుడిచేతివైపున ఉంటుంది.




68KN048

ఇంధనం నింపేదాని మూతను తొలగించటానికి, దానిని అపసవ్యదిశలో తిప్పండి. ఇంధనం నింపేదాని మూతని తిరిగి బిగించటానికి కొన్ని క్లిక్లు వినబడేదాకా సవ్యంగా తిప్పండి.

**⚠ జాగ్రత్త**

**ఇంధనం నింపేదాని మూతని నిదానంగా తీయాలి. ఇంధనం ఒత్తిడితో ఉండవచ్చు మరియు బయటికి చిమ్మవచ్చు, గాయాలకు కారణం కావచ్చు.**


**⚠ హెచ్చరిక**

**ఇంధనం తొందరగా మండే స్వభావం కలది. ఇంధనం నింపేటప్పుడు పొగ తాగకండి మరియు ఆ ప్రదేశంలో మంటలు లేదా నిప్పురవ్వలు లేకుండా చూడండి.**

**⚠ హెచ్చరిక**


**ఇంధనం నింపేదాని మూతను మార్చవలసి వస్తే మారుతి అసలైన మూతనే ఉపయోగించండి. సరియైనది కాని మూతని ఉపయోగిస్తే ఇంధన వ్యవస్థ లేదా ఉద్గార నియంత్రణ వ్యవస్థలో లోపం తలెత్తవచ్చు. దానివల్ల ప్రమాదం జరిగినప్పుడు ఇంధనం బయటికి కారే అవకాశం కూడా ఉంది.**

## (ఇంధనం నింపేదాని మూత)
### పెట్రోలు నింపే మూత




77PH031

ఇంధనం నింపేదాని మూత వాహనానికి కుడిచేతివైపున ఉంటుంది.




68KN048

ఇంధనం నింపేదాని మూతను తొలగించటానికి, దానిని అపసవ్యదిశలో తిప్పండి. ఇంధనం నింపేదాని మూతని తిరిగి బిగించటానికి కొన్ని క్లిక్లువినబడేదాకా సవ్యంగా తిప్పండి.

**⚠ జాగ్రత్త**

**ఇంధనం నింపేదాని మూతని నిదానంగా తీయాలి. ఇంధనం ఒత్తిడితో ఉండవచ్చు మరియు బయటికి చిమ్మవచ్చు, గాయాలకు కారణం కావచ్చు.**


**⚠ హెచ్చరిక**

**ఇంధనం తొందరగా మండే స్వభావం కలది. ఇంధనం నింపేటప్పుడు పొగ తాగకండి మరియు ఆ ప్రదేశంలో మంటలు లేదా నిప్పురవ్వలు లేకుండా చూడండి.**

**⚠ హెచ్చరిక**

**ఇంధనం నింపేదాని మూతను మార్చవలసి వస్తే మారుతి అసలైన మూతనే ఉపయోగించండి. సరియైనది కాని మూతని ఉపయోగిస్తే ఇంధన వ్యవస్థ లేదా ఉద్గార నియంత్రణ వ్యవస్థలో లోపం తలెత్తవచ్చు. దానివల్ల ప్రమాదం జరిగినప్పుడు ఇంధనం బయటికి కారే అవకాశం కూడా ఉంది.**

## ఇంజన్ విభాగం





77PH094

ఇంజన్ విభాగాన్ని తెరవటానికి:

1) డ్రైవర్ సీటు బెల్టు బకెల్ను (1) పైకిలేపి సీట్బ్యాక్ స్థితిలో ఉంచాలి. ప్రయాణికుని సీటు బెల్టు బకెల్ను (2) అలాగే ఉంచాలి.
2) డ్రైవర్ సీటును వీలైనంత వెనక్కి జరపండి.

**⚠ జాగ్రత్త**

**డ్రైవర్ సీటును వెనక్కి జరిపేటప్పుడు, సీట్బ్యాక్ను పెట్టండి. మీ చేయి సీట్బ్యాక్ పైపైపు పట్టుకుని ఉంటే, మీ చేయి సీట్బ్యాక్ మరియు కాబిన్ వెనుకభాగం మధ్యలో నలిగిపోవచ్చు, దీనివల్ల మీరు గాయపడవచ్చు.**





77PH093

3) డ్రైవర్ సీటుకి, సీట్బ్యాక్ను ముందుకు వంచటానికై లాక్ లివర్ (3) ని లాగండి.

*గమనిక:*
*సీట్బ్యాక్ను స్టీరింగ్ వీల్ని తాకే వరకు మాత్రమే ముందుకు వంగుతుంది.*


4) ప్రతి సీటుకి ముందువైపు చివరన ఉన్న లాక్ హాండిల్స్ (4) ని అన్లుక్ చేయండి.




77PH081


- లాక్ హాండిల్ని అన్లుక్ చేయటానికి, “PULL” భాగాన్ని (5) లాగి రింగు (7) ను హుక్ (8) నుండి తీసివేయండి.
- లాక్ హాండిల్ని లాక్ చేయటానికి, రింగు (7) ని హుక్ (8) పై ఉంచి “PUSH” భాగాన్ని (6) నొక్కండి.

### డ్రైవర్ వైపు




77PH102

### ప్రయాణీకుని వైపు





77PH103

*గమనిక:*
*స్ట్రాప్స్ (11) ప్రయాణీకుని సీటు యొక్క సీట్బ్యాక్ వెనుక ఉన్నాయి.*

5) సీటును పైకి లేపి, స్ట్రాప్ (11) ని హుక్ (9) కి తగిలించండి. ఈ హుక్ (10) సీట్ స్ట్రాప్ తగిలించటానికి వాడబడదు.

| నోటీసు |
|---|
| **స్ట్రాప్ని డ్రైవర్ సీటు సరిచేసుకునే లీవర్కి తగిలించకండి లేదా స్ట్రాప్స్ తగిలించేటప్పుడు సీట్లపై అనవసరంగా బలాన్ని ప్రయోగించకండి. అలా చేస్తే స్ట్రాప్స్, హుక్స్ మరియు/లేదా డ్రైవర్ సీటును సరిచేసుకునే లీవర్ విరిగిపోవచ్చు.** |

- ఇంజన్ విభాగాన్ని మూసివేయటానికై, మీరు తెరిచేటప్పుడు చేసిన పనులనే తలక్రిందులుగా చేసుకురండి.
- మూసివేసిన తర్వాత, సీట్లు సురక్షితంగా బిగించబడ్డాయని నిర్ధారించుకోవటానికై కదిలించటానికి ప్రయత్నించండి.
- చిత్రంలో చూపిన విధంగా స్ట్రాప్స్ని ప్రయాణీకుని సీటు వెనకాల భద్రపరచండి.





77PH097

| ⚠ హెచ్చరిక |
|---|
| **స్ట్రాప్స్ని ప్రయాణీకుని సీటు వెనకాల భద్రపరచండి. సీట్లో కూర్చున్న వారి శరీరం స్ట్రాప్లో ఇరుక్కుపోతే ఊపిరాడకపోవటం వంటి తీవ్రమైన ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉంది. ఒకవేళ అలా జరిగితే స్ట్రాప్స్ని కత్తెరతో కత్తిరించండి.** |

**⚠ జాగ్రత్త**

**ఇంజన్ విభాగాన్ని మూసివేసేటప్పుడు, మీ సీట్లు మీ చేతులను లేదా డ్రైవర్ సీటు బెల్టు బకెల్ని నలగ్గొట్టకుండా లేదా మీ శరీరానికి తగలకుండా జాగ్రత్త వహించండి.**

## సన్ వైజర్





77PH004

వాహనంలో డ్రైవర్ వైపున సన్వైజర్ అందుబాటులో ఉంటుంది. విండ్షీల్డ్నుండి వచ్చి కళ్ళను ఇబ్బంది పెట్టే కాంతిని సన్వైజర్ని క్రిందికి లాగటం ద్వారా అడ్డుకోవచ్చు, లేదా దానిని హుక్ నుండి తీసి పక్కకు తిప్పటం ద్వారా పక్కన ఉండే కిటికీలోనుంచి వచ్చే కాంతిని అడ్డుకోవచ్చు.

***నోటీసు***

**సన్వైజర్ని హుక్నుండి తొలగించేటప్పుడు మరియు హుక్కి తగిలించేటప్పుడు, దానిని బొమ్మలో చూపినట్లుగా ఒక ప్రక్కనే పట్టుకోండి. లేకపోతే సన్వైజర్ దెబ్బతింటుంది.**

## లోపలి లైటు





77PH074

ఈ లైటు స్విచ్కి రెండు స్థానాలుంటాయి. ఈ స్థానాలను మీటను (3) ఉపయోగించి ఎంచుకోవచ్చు. రెండు స్థానాల పనితీరులు ఈ విధంగా ఉంటాయి:

**ఆన్ (1)**
లైటు వెలిగి అలాగే ఉంటుంది.

**ఆఫ్ (2)**
లైటు ఆరిపోతుంది.

## యాక్సెసరీ సాకెట్





77PH044

ఇగ్నిషన్ స్విచ్ "ACC" లేదా "ON" లో ఉన్నప్పుడు యాక్సెసరీ సాకెట్ పనిచేస్తుంది. ఈ సాకెట్ ఎలక్ట్రికల్ ఉపకరణాలకోసం 12 వోల్టులు 120 వాట్ల శక్తినందించేందుకు ఉపయోగించవచ్చు.

**నోటీసు**

**తగని ఎలక్ట్రిక్ ఉపకరణాలను ఉపయోగించటం వల్ల వాహనం యొక్క ఎలక్ట్రికల్ వ్యవస్థ దెబ్బతింటుంది. మీరు ఉపయోగించే ఏటువంటి ఎలక్ట్రికల్ ఉపకరణమైనా ఇటువంటి సాకెట్లో ఉంచటానికి రూపొందించబడినదని నిర్ధారించుకోండి.**

## గ్లోవ్బాక్స్





77PH045

గ్లోవ్బాక్స్ని తెరవటానికి మీటని అపసవ్యదిశలో తిప్పండి. దానిని మూసివేయటానికి, గట్టిగా గొళ్ళెం పడేవరకు మూతని నెట్టండి. గ్లోవ్బాక్స్కి తాళం వేయటానికి, తాళంచెవిని ఉంచి సవ్యంగా తిప్పండి. గ్లోవ్బాక్స్ తాళం తీయటానికి, తాళం చెవిని మీటలో ఉంచి అపసవ్యంగా తిప్పండి.

**⚠ హెచ్చరిక**

**ఎప్పుడూ కూడా గ్లోవ్బాక్స్ మూతని తెరచి ఉంచి నడపకండి. అది ప్రమాదం జరిగినప్పుడు గాయాలకి కారణభూతమవ్వచ్చు.**

## వస్తువులుంచే ప్రదేశం




77PH104


(1) ఇనుస్టుమెంట్ పానెల్ పాకెట్ (డ్రైవర్ వైపు)
(2) ఇనుస్టుమెంట్ పానెల్ ట్రే (సెంటర్)/ ఇనుస్టుమెంట్ పానెల్ పాకెట్ (సెంటర్)
(3) ఇనుస్టుమెంట్ పానెల్ ట్రే (ప్రయాణీకుని వైపు)
(4) సెంటర్ పాకెట్

### ఇనుస్ట్రుమెంట్ పానెల్ పాకెట్ (1)/(2)/ ఇనుస్ట్రుమెంట్ పానెల్ ట్రే (2)/(3)/ సెంటర్ పాకెట్ (4)

**⚠ హెచ్చరిక**

**వాహనం కదిలేటప్పుడు పడిపోయే వస్తువులను పాకెట్ /ట్రేలో ఉంచకండి. ఈ జాగ్రత్త పాటించకపోతే పడిన వస్తువు పెడల్స్కు అడ్డం వచ్చి వాహనం పైన నియంత్రణకి లేదా ప్రమాదానికి కారణం కావచ్చు.**

## ఎయిర్ వెంట్





77PM502

ఎయిర్ వెంట్స్ వాహనంలో డ్రైవర్ వైపు మరియు ప్రయాణీకుని వైపు ఉంటాయి. ఎయిర్ వెంట్ని తెరవటం లేదా మూయటానికి, మీట (1) ని నిలువుగా కదిల్చి ఫ్లాపు (2) ని తెరవండి లేదా మూయండి. ‘‘తెరచి’’ ఉన్నప్పుడు తాజాగాలి కాబిన్లోకి వస్తుంది.

## ఫ్రేమ్ హుక్

### ముందు




77PH035

వాహనం ముందువైపు ఇవ్వబడిన ఫ్రేమ్హుక్ (1) అత్యవసర పరిస్థితులు మరియు రవాణాల కోసం మాత్రమే ఉద్దేశించబడినది. రోడ్డు లేదా హైవేపై వాహనాన్ని లాక్కెళ్ళటానికి "అత్యవసర సర్వీసు" విభాగంలో "లాక్కెళ్ళటం"లో ఉన్న సూచనలను పాటించండి.

**⚠ హెచ్చరిక**


**ఫ్రేమ్హుక్ని ఇతర వాహనాలు లాక్కెళ్ళటానికి లేదా మీ వాహనాన్ని రోడ్డు లేదా హైవేపై లాక్కెళ్ళటానికి ఉపయోగించకండి.**
**ఈ హుక్ (1) మీ వాహనం లేదా ఇతర వాహనం ఏదైనా బురద లేదా మంచులో ఇరుక్కుపోవటం వంటి అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించటానికి మాత్రమే రూపొందించబడింది.**

*నోటీసు*

**మీరు ఫ్రేమ్హుక్ (1) ని ఉపయోగిస్తున్నప్పుడు, హుక్కి బలమైన షాక్ తగిలేటట్లుగా వాహనాన్ని నడపకండి. అలా నడపటంవల్ల హుక్ లేదా వాహనం బాడీ దెబ్బతింటుంది.**

**ఒక్కసారిగా వేగాన్ని పెంచకండి.**

## అసిస్ట్ గ్రిప్




77PM501

వాహనంయొక్క డ్రైవర్ వైపు మరియు ప్రయాణీకుని వైపు అసిస్ట్గ్రిప్లు (1) ఉంటాయి. ఈ అసిస్ట్ గ్రిప్లు డ్రైవర్ లేక ప్రయాణీకుడు తేలికగా వాహనం లోపలికి వెళ్ళటానికి మరియు దిగటానికి రూపొందించబడినాయి.

# వాహనంలో సరుకు నింపటం మరియు లాక్కెళ్ళటం

వాహనంలో సరుకు నింపటం ........................................................ 6-1
ట్రెయిలర్ని లాక్కెళ్ళటం ............................................................. 6-1

## వాహనంలో సరుకు నింపటం

మీ వాహనం ప్రత్యేకమైన బరువులను మోసే సామర్థ్యం మేరకు రూపొందించబడింది. మీ వాహనం బరువులను మోసే సామర్థ్యం గ్రాస్ వెహికల్ వెయిట్ రేటింగ్ (జి.వి.డబ్ల్యు.ఆర్.) మరియు పర్మిషబుల్ మాగ్జిమమ్ యాక్సిల్ వెయిట్ (పి.ఎ.డబ్ల్యు., ముందు మరియు వెనుక)లతో సూచించబడుతుంది. ఈ జి.వి.డబ్ల్యు.ఆర్. మరియు పి.ఎ.డబ్ల్యు. (ముందు మరియు వెనుక)లు "నిర్దేశాలు" విభాగంలో పేర్కొనబడ్డాయి.

జి.వి.డబ్ల్యు.ఆర్. - పూర్తిగా నింపబడిన వాహనపు గరిష్టంగా అనుమతించబడిన మొత్తం బరువు (కూర్చునేవాళ్ళు, ఉపకరణాలు మరియు సరుకు, ట్రైలర్ని లాక్కెళ్ళుతుంటే దాని ముందు కొక్కెం బరువుతోసహా).
పి.ఎ.డబ్ల్యు. - (ముందు మరియు వెనుక) ప్రతి ఒక్క యాక్సిల్పై అనుమతించబడిన గరిష్ట బరువు.

నింపబడిన వాహనం అసలైన బరువు మరియు ముందు మరియు వెనుక యాక్సిల్పై అసలైన బరువులు వాహనాన్ని తూయటం ద్వారా తెలుసుకోవచ్చు. ఈ బరువులను జి.వి.డబ్ల్యు.ఆర్. మరియు పి.ఎ.డబ్ల్యు. (ముందు మరియు వెనుక)లతో పోల్చిచూడండి. మొత్తం వాహనపు బరువు లేదా ప్రతి యాక్సిల్పై వేసిన బరువు ఈ రేటింగ్లకన్నా ఎక్కువగా ఉంటే, బరువును రేటింగ్ సామర్థ్యం మేరకు తగ్గించటానికి తగినంత బరువును తొలగించండి.

**⚠ హెచ్చరిక**

**వాహనాన్ని ఎప్పుడూ మోయగలదానికన్నా ఎక్కువ బరువుతో నింపకండి. వాహనపు మొత్తం బరువు (వాహనం బరువు, ప్రయాణీకుల బరువు, ఉపకరణాలు, సరుకుతో ట్రెయిలర్ని లాక్కెళ్ళుతుంటే దాని కొక్కెంబరువుల మొత్తం) గ్రాస్ వెహికల్ వెయిట్ రేటింగ్ (జి.వి.డబ్ల్యు.ఆర్.) కన్నా ఎట్టిపరిస్థితుల్లోనూ దాటకుండా చూడండి. అంతేకాకుండా ముందు లేదా వెనుక యాక్సిల్పై బరువు పర్మిషబుల్ మాగ్జిమమ్ యాక్సిల్ వెయిట్ (పి.ఎ.డబ్ల్యు.) కన్నా ఎక్కువయ్యే అవకాశం ఉండేలా బరువులను ఎప్పుడూ సర్దవద్దు.**

**⚠ హెచ్చరిక**

**ఎల్లప్పుడూ సరుకును సమంగా సర్దండి. మనుష్యులకు గాయాలు లేదా వాహనం దెబ్బతినటం జరగకుండా ఉండటానికై, వాహనం ఒక్కసారిగా కదిలినా పడిపోకుండా ఉండటానికై ఎల్లప్పుడూ సరుకును జాగ్రత్తగా ఉంచండి. బరువైన వస్తువులను వాహనపు నేలపై వీలైనంత ముందుకు ఉంచండి. సరుకు సీటు వెనుక భాగాలు కన్నా ఎత్తుగా ఉండేలా నింపంకండి.**

## ట్రెయిలర్ని లాక్కెళ్ళటం


మీ వాహనం నిజానికి ఒక డ్రైవర్, ఒక ప్రయాణికుడు మరియు నిర్దేశించిన పరిమాణంలో సరుకును లాక్కెళ్ళటానికి రూపొందించబడింది కానీ ట్రెయిలర్ని లాక్కెళ్ళటానికి కాదు. మారుతి మీ వాహనాన్ని, ట్రెయిలర్ని లాక్కెళ్ళటానికి సిఫారసు చేయదు. ట్రెయిలర్ని లాక్కెళ్ళటం వాహనపు నియంత్రణను, మన్నికను, ఇంకా ఇంధన సామర్థ్యంపై దుష్ప్రభావాలను చూపుతుంది.

# తనిఖీ మరియు నిర్వహణ


నిర్వహణ ప్రణాళిక ........ 7-1
ఆవర్తిత నిర్వహణ ప్రణాళిక........ 7-2
వినియోగదారుడు చేయవలసిన తనిఖీ & నిర్వహణా కార్యకలాపాలు........ 7-6
డ్రైవ్ బెల్ట్ ........ 7-8
ఇంజన్ ఆయిల్ మరియు ఫిల్టర్ ........ 7-8
ఇంజన్ కూలెంట్ ........ 7-13
ఎయిర్ క్లీనర్ ........ 7-14
స్పార్క్ ప్లగ్లు ........ 7-15
గేర్ ఆయిల్ ........ 7-16
క్లచ్ పెడల్ ........ 7-17
ఇంధనపు ఫిల్టర్ (ఉంటే) ........ 7-18
బ్రేక్లు ........ 7-18
స్టీరింగ్........ 7-20
ప్రొపెల్లర్ షాఫ్ట్ యూనివర్సల్ జాయింట్ ........ 7-20
టైర్లు ........ 7-21
బ్యాటరీ ........ 7-22
ఫ్యూజులు ........ 7-23
బల్బ్ మార్చటం ........ 7-26
వైపర్ బ్లేడ్లు ........ 7-28
విండ్షీల్డ్ శుభ్రం చేసే ద్రావణం (ఉంటే) ........ 7-30


7

ఉదాహరణ



77PM07008

**⚠ హెచ్చరిక**

మీ వాహనంతో పనిచేసేటప్పుడు ప్రమాదవశాత్తు గాయాలవకుండా ఉండాలంటే మీరు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. మీరు ప్రత్యేకించి జాగ్రత్తలు తీసుకోవలసిన కొన్ని అంశాలు ఇవి:

- గారేజ్లో మరియు ఇతర మూసిఉన్న ప్రదేశాల్లో ఇంజన్ను పనిచేసే స్థితిలో ఉంచి వదిలేయకూడదు.
- ఇంజన్ పనిచేస్తున్నప్పుడు, చేతులు, దుస్తులు, పనిముట్లు మరియు ఇతర వస్తువులను ఫ్యాన్ మరియు డ్రైవ్ బెల్టనుండి దూరంగా ఉంచాలి. ఫ్యాన్ తిరగకపోయినప్పటికీ, అది ముందస్తు హెచ్చరిక లేకుండా అనియంత్రితంగా తిరగటం మొదలుపెట్టవచ్చు.

(సశేషం)

**⚠ హెచ్చరిక**

(సశేషం)

- ఇంజన్ పనిచేస్తుండగా తప్పనిసరిగా సర్వీస్ పని చేయవలసి వస్తే, పార్కింగ్బ్రేక్ వేసిఉందని మరియు న్యూట్రల్లోకి మార్చి ఉందని నిర్ధారించుకోండి.
- ఇంజన్ను స్టార్ట చేసేటప్పుడు లేదా ఇంజన్ పనిచేస్తున్నప్పుడు ఇగ్నిషన్ వైర్లు లేదా ఇగ్నిషన్ వ్యవస్థ భాగాలను తాకకండి, తాకితే మీకు విద్యుత్ఘాతం తగలవచ్చు.
- జాగ్రత్తగా ఉండండి, వేడిగా ఉన్న ఇంజన్, ఎగ్జాస్ట్ మ్యానిఫోల్డ్ మరియు పైపులు, మఫ్లర్, రేడియేటర్ మరియు నీళ్ళ పైపులను తాకకండి.
- ఇంధనం లేదా బ్యాటరీ చుట్టుప్రక్కల పొగత్రాగటం, నిప్పురవ్వలు లేదా మంటలను అనుమతించకండి. ఆ ప్రదేశాలలో మండే వాయువులుంటాయి.
- మీ వాహనంలో ఇవ్వబడిన పోర్టబుల్ జాక్ ఆధారంగా మాత్రమే ఉన్నప్పుడు వాహనం క్రిందకి వెళ్ళకండి.
- బ్యాటరీ యొక్క ధన మరియు ఋణ ధృవాల మధ్య షార్ట సర్క్యూట్ ఏర్పడకుండా జాగ్రత్తగా ఉండండి.
- ఉపయోగించబడిన ఆయిల్, కూలెంట్, మరియు ఇతర ఫ్లూయిడ్లను చిన్నపిల్లలు మరియు పెంపుడు జంతువులనుండి దూరంగా ఉంచండి. ఉపయోగించిన ఫ్లూయిడ్లను సరైన పద్ధతిలో పారబోయండి; నేలమీద, మురుగు కాలువలు మొదలైన వాటిలో పోయకండి.

## నిర్వహణ ప్రణాళిక

ఈ క్రింది పట్టిక మీరు మీ వాహనాన్ని క్రమబద్ధమైన నిర్వహణ చేయించవలసిన సమయాలను చూపుతుంది. ఈ పట్టిక మీరు తనిఖీలు, సర్దుబాట్లు, లూబ్రికేషన్లు మరియు ఇతర సర్వీసులు చేయవలసిన సమయాన్ని కిలోమీటర్లు మరియు నెలల్లో చూపుతుంది.

**⚠ హెచ్చరిక**

**మీ వాహన నిర్వహణని మీఅధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్షాప్ నే చేయించాలని మారుతి సుజుకీ సిఫారసు చేస్తోంది.**

## ఆవర్తిత నిర్వహణ ప్రణాళిక

**నోటీసు**

**మీ వాహనంలో విడిభాగాలను మార్చటం తప్పనిసరి అయినప్పుడు, మారుతి వారి అసలైన విడిభాగాలు లేదా వాటికి సరిపోయే విడిభాగాలనే వాడండి.**

**"C": శుభ్రం చేయండి**
**"R": కొత్తది వేయండి లేదా మార్చండి**
**"I": తనిఖీ చేయండి, శుభ్రం చేయండి, సరిచేయండి, లూబ్రికేట్ చేయండిలేదా తప్పనిసరైతే కొత్తది వేయండి**
**"L": లూబ్రికేట్ చేయండి**
**"T": పేర్కొనబడిన టార్క్ మేరకు బిగించండి**
**"O": తిప్పండి**

*గమనిక:*
*ఈ పట్టికలో 90,000 కి.మీ.ల మైలేజ్ వరకు మాత్రమే సర్వీస్ల ప్రణాళిక ఇవ్వబడింది. 90,000 కి.మీ.ల తర్వాత ఇదే విధమైన కాలవ్యవధుల్లో ఇదే సర్వీస్లు చేయించండి.*

| కాలవ్యవధి: ఈ కాలవ్యవధి ఓడోమీటర్ రీడింగ్ లేదా నెలల్లో ఏది ముందొస్తే దాని ప్రకారం నిర్ణయిస్తారు. | | | ఉచిత తనిఖీ | | | | ఆవర్తిత నిర్వహణ ఖర్చుతో | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | కి.మీ. (x1000) | 5 | 10 | 20 | 30 | 40 | 50 | 60 | 70 | 80 | 90 |
| | | నెలలు | 2 | 4 | 8 | 12 | 16 | 20 | 24 | 28 | 32 | 36 |
| **ఇంజన్** | | | | | | | | | | | | |
| 1-1. | వాటర్ పంప్ డ్రైవ్, ఆల్టర్నేటివ్ బెల్ట్ (టెన్షన్, అరుగుదల) | | – | – | – | – | I | – | – | – | R | – |
| 1-2. | ఇంజన్ కూలెంట్ (స్థాయి, లీకేజి) | | I | I | R | I | R | I | R | I | R | I |
| 1-3. | ఇంజన్ ఆయిల్ మరియు ఇంజన్ ఆయిల్ ఫిల్టర్ | | – | R | R | R | R | R | R | R | R | R |
| 1-4. | చల్లబరిచే వ్యవస్థ పైపులు మరియు కనెక్షన్లు (లీకేజి మరియు దెబ్బతినటం) | | I | I | I | I | I | I | I | I | I | I |
| 1-5. | ఇంజన్ సిలెండర్ హెడ్ కవర్ బోల్టు (వదులవటం, దెబ్బతినటం) | | – | T | T | T | T | T | T | T | T | T |
| 1-6. | ఇంజన్ మౌంటింగ్ మరియు మ్యానిఫోల్డ్ ఫిక్సింగ్ (వదులవటం, దెబ్బతినటం) | | I | I | I | I | I | I | I | I | I | I |
| 1-7. | వాల్వ్ శుభ్రంచేయటం | | – | – | – | I | – | – | I | – | – | I |
| 1-8. | బయటికి పంపే వ్యవస్థ (శబ్దం, లీకేజి లేదా ఇతర లోపం) | | I | – | I | – | I | – | I | – | I | – |
| 1-9. | పాజిటివ్ క్రాంక్ కేస్ వెంటిలేషన్ వ్యవస్థ | పెట్రోల్ మరియు రెండు ఇంధనాలతో పనిచేసేది | I | – | I | – | I | – | I | – | I | – |
| 1-10. | బయటికి వచ్చే వాయువులను పునఃప్రసరణ చేసే వాల్వ్ | | – | – | – | C | – | – | C | – | – | C |
| **ఇగ్నిషన్** | | | | | | | | | | | | |
| 2-1. | ఇగ్నిషన్ వైర్ (దెబ్బతినటం, క్షీణించటం) | పెట్రోల్ మరియు రెండు ఇంధనాలతో పనిచేసేది | – | – | I | – | I | – | I | – | I | – |
| 2-2. | స్పార్క్ ప్లగ్ | పెట్రోల్ మరియు రెండు ఇంధనాలతో పనిచేసేది | – | I | R | I | R | I | R | I | R | I |
| **ఇంధనం** | | | | | | | | | | | | |
| 3-1. | ఎయిర్ క్లీనర్ ఫిల్టర్ భాగం | వేయబడిన రోడ్డు | ప్రతి 5,000 కి.మీ.లకి శుభ్రంచేయండి. ప్రతి 40,000కి.మీ.లకి మార్చండి. | | | | | | | | | |
| | | దుమ్ము ఎక్కువగా ఉన్న పరిస్థితి | ప్రతి 2,500కి.మీ.లకి శుభ్రం చేయండి. ప్రతి 40,000కి.మీ.లకి మార్చండి. పరిస్థితులు తీవ్రంగా ఉంటే మరింత తరచుగా చేయండి. | | | | | | | | | |
| 3-2. | ఇంధనపు టాంకు మూత, ఇంధనం సరఫరాచేసే గొట్టాలు మరియు కనెక్షన్లు (లీకేజి మరియు | | I | – | – | – | I | – | – | – | I | – |
| 3-3. | ఇంధనపు ఫిల్టర్ మరియు నీరు బయటికిపోవటం | డీజిల్ | I | I | R | I | R | I | R | I | R | I |
| 3-4. | ఇంధనపు ఫిల్టర్ (లీకవటం) | పెట్రోల్ మరియు రెండు ఇంధనాలతో పనిచేసేది | I | I | I | I | R | I | I | I | R | I |
| 3-5. | సి.ఎన్.జి. ఇంధనం లైన్ జాయింట్లు (గ్యాసు లీకవటం) | 1రెండు ఇంధనాలతో | I | I | I | I | I | I | I | I | I | I |
| 3-6. | సి.ఎన్.జి. తక్కువ పీడనం ఫిల్టర్ కాట్రిడ్జి, ఒ - రింగుతో | రెండు ఇంధనాలతో పనిచేసేది | – | – | R | – | R | – | R | – | R | – |
| 3-7. | సి.ఎన్.జి. సిలెండరు లీకుకు పరీక్ష మరియు ధృవీకరణ | రెండు ఇంధనాలతో పనిచేసేది | ప్రభుత్వ అనుమతి పొందిన పరీక్షించే సంస్థ ద్వారా మొదట పరీక్షించిన తేదీనుండి ప్రతి 3 సంవత్సరాలకి | | | | | | | | | |
| 3-8. | సి.ఎన్.జి. ఫిల్లర్ రెసెప్టకల్ ఒ - రింగ్ | రెండు ఇంధనాలతో పనిచేసేది | ప్రతి 4 సంవత్సరాలకు లేదా 300,000 కి.మీ. లకు, ఏది ముందైతే దాని తర్వాత మార్చండి | | | | | | | | | |

| కాలవ్యవధి: ఈ కాలవ్యవధి ఓడోమీటర్ రీడింగ్ లేదా నెలల్లో ఏది ముందొస్తే దాని ప్రకారం నిర్ణయిస్తారు. | | ఉచిత తనిఖీ | | | | ఆవర్తిత నిర్వహణ ఖర్చుతో | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | కి.మీ. (x1000) | 5 | 10 | 20 | 30 | 40 | 50 | 60 | 70 | 80 | 90 |
| | ®నెలలు | 2 | 4 | 8 | 12 | 16 | 20 | 24 | 28 | 32 | 36 |
| **క్లచ్ మరియు గేర్లు మార్చటరం** | | | | | | | | | | | |
| 4-1. | క్లచ్ పెడల్ (కదలిక) | I | I | I | I | I | I | I | I | I | I |
| 4-2. | క్లచ్ స్లిప్పింగ్ (ఈడ్చుకురావటం లేదా ఎక్కువగా దెబ్బతినటం) | I | I | I | I | I | I | I | I | I | I |
| 4-3. | గేర్ మార్చటానికి ఉపయోగించే కేబుళ్ళు | I | I | I | I | I | I | I | I | I | I |
| 4-4. | మాన్యువల్గా గేర్లు మార్చటానికై ఆయిల్ (స్థాయి, లీకేజి) | 1,60,000 కి.మీ.లు లేదా 10 సంవత్సరాలు, ఏది ముందువస్తే అప్పుడు మార్చండి. | | | | | | | | | |
| | | I | I | I | I | I | I | I | I | I | I |
| 4-5. | రియర్ డిఫరెన్షియల్ ఆయిల్ (స్థాయి, లీకేజి) | 80,000 కి.మీ.లు లేదా 4 సంవత్సరాలు, ఏది ముందువస్తే అప్పుడు మార్చండి. | | | | | | | | | |
| | | I | I | I | I | I | I | I | I | I | I |
| 4-6. | ప్రొపెల్లర్ షాఫ్ట్ యూనివర్సల్ జాయింట్ (వదులవటం, దెబ్బతినటం) | I | I&L | I&L | I&L | I&L | I&L | I&L | I&L | I&L | I&L |
| **బ్రేక్** | | | | | | | | | | | |
| 5-1. | బ్రేక్ ఫ్లూయిడ్ (స్థాయి, లీకేజి) | I | I | R | I | R | I | R | I | R | I |
| 5-2. | బ్రేక్ పెడల్ (పెడల్ - ఫ్రంట్ పానెల్ క్లియరెన్స్) | I | I | I | I | I | I | I | I | I | I |
| 5-3. | పార్కింగ్ బ్రేక్ లివర్ మరియు కేబుల్ (కదలిక, దెబ్బతినడం) | I | I | I | I | I | I | I | I | I | I |
| 5-4. | బ్రేక్ డిస్క్ మరియు పాడ్ (అరుగుదల) | I | I | I | I | I | I | I | I | I | I |
| 5-5. | బ్రేక్ డ్రమ్ మరియు షూస్ (అరుగుదల) | – | I | I | I | I | I | I | I | I | I |
| 5-6. | మాస్టర్ సిలెండర్, వీల్ సిలెండర్ మరియు కాలిపర్ పిస్టన్ (ఫ్లూయిడ్ లీకెజి, బూట్ /సీల్ దెబ్బతినటం) | I | I | I | I | I | I | I | I | I | I |
| 5-7. | బ్రేక్ హోసులు మరియు పైపులు (లీకెజి, దెబ్బతినటం) | I | I | I | I | I | I | I | I | I | I |
| **చక్రం** | | | | | | | | | | | |
| 6-1. | టైర్లు (గాలి వత్తిడి, అసాధారణంగా అరగటం, పగుళ్ళు మరియు అటు ఇటూ తిప్పటం) | I&O | I&O | I&O | I&O | I&O | I&O | I&O | I&O | I&O | I&O |
| 6-2. | చక్రాలు (దెబ్బతినటం) | I | I | I | I | I | I | I | I | I | I |
| 6-3. | ముందు/వెనుక వీల్ బేరింగులు (వదులవటం, దెబ్బతినటం) | I | I | I | I | I | I | I | I | I | I |
| **ముందు/ వెనుక సస్పెన్షన్** | | | | | | | | | | | |
| 7-1. | ముందు సస్పెన్షన్ స్టట్ మరియు షాక్ అబ్జార్బర్ (ఆయిల్ లీకేజి, దెబ్బతినటం) | I | I | I | I | I | I | I | I | I | I |
| 7-2. | ముందు సస్పెన్షన్ ఆర్మ్స్, నకిల్ సపోర్ట మరియు టెన్షన్ రాడ్లు (వదులవటం, దెబ్బతినటం) | I | I | I | I | I | I | I | I | I | I |
| 7-3. | వెనుక లీఫ్ స్ప్రింగ్ (దెబ్బతినటం) | I | I | I | I | I | I | I | I | I | I |
| 7-4. | వెనుక షాక్ అబ్జార్బర్ (ఆయిల్ లీకేజి, దెబ్బతినటం) | I | I | I | I | I | I | I | I | I | I |
| 7-5. | అన్ని బోల్టులు మరియు నట్లు (వదులవటం) | T | T | T | T | T | T | T | T | T | T |

| కాలవ్యవధి: ఈ కాలవ్యవధి ఓడోమీటర్ రీడింగ్ లేదా నెలల్లో ఏది ముందొస్తే దాని ప్రకారం నిర్ణయిస్తారు. | | ఉచిత తనిఖీ | | | | ఆవర్తిత నిర్వహణ ఖర్చుతో | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | కి.మీ. (x1000) | 5 | 10 | 20 | 30 | 40 | 50 | 60 | 70 | 80 | 90 |
| | నెలలు | 2 | 4 | 8 | 12 | 16 | 20 | 24 | 28 | 32 | 36 |
| **స్టీరింగ్** | | | | | | | | | | | |
| 8-1. | స్టీరింగ్ వీల్ (కదలిక, వదులవటం) | I | I | I | I | I | I | I | I | I | I |
| 8-2. | స్టీరింగ్ కాలమ్ రాడ్లు మరియు ఆర్మ్స్ (వదులవటం, దెబ్బతినటం, అరుగుదల) | I | I | I | I | I | I | I | I | I | I |
| **ఎలక్ట్రికల్** | | | | | | | | | | | |
| 9-1. | బ్యాటరీ - ఎలక్ట్రోలైట్ (స్థాయి, లీకేజి) మరియు ఓల్టేజి | I | I | I | I | I | I | I | I | I | I |
| 9-2. | వైరింగ్ హార్నెస్ కనెక్షన్ (వదులవటం, దెబ్బతినటం) | I | I | I | I | I | I | I | I | I | I |
| 9-3. | లైటింగ్ వ్యవస్థ (పనిచేయటం) | I | I | I | I | I | I | I | I | I | I |
| 9-4. | వైపర్ (పనిచేయటం, మచ్చలు, దెబ్బతినటం) | I | I | I | I | I | I | I | I | I | I |
| 9-5. | హారన్ (పనిచేయటం) | I | I | I | I | I | I | I | I | I | I |
| 9-6. | యాక్సెసరీ సోకెట్ (పనిచేయటం) | I | I | I | I | I | I | I | I | I | I |
| **బాడీ** | | | | | | | | | | | |
| 10-1. | అన్ని ఛాసిస్ బోల్టులు మరియు నట్లు (బిగించటం) | I | T | T | T | T | T | T | T | T | T |
| 10-2. | అన్ని గొళ్ళేలు, బొందులు మరియు తాళాలు (పనిచేయటం) | I&L | I&L | I&L | I&L | I&L | I&L | I&L | I&L | I&L | I&L |
| 10-3. | xసరకు ఉంచే ప్రదేశం (తనిఖీ) | I | I | I | I | I | I | I | I | I | I |
| **రోడ్ పరీక్ష** | | | | | | | | | | | |
| 11-1. | బ్రేకులు, గేర్లు మార్చటం మరియు స్పీడో మీటర్ పనితీరు | I | I | I | I | I | I | I | I | I | I |
| 11-2. | బాడీ మరియు ఛాసిస్ చేసే శబ్దాలు | I | I | I | I | I | I | I | I | I | I |

### వినియోగదారుడు చేయవలసిన తనిఖీ & నిర్వహణా కార్యకలాపాలు

ఈ క్రింద పట్టిక మీరు చేయవలసిన తనిఖీ & నిర్వహణా కార్యకలాపాలను సూచిస్తుంది
ఈ పట్టిక మీరు చేయవలసిన తనిఖీ, గ్రీజుపెట్టడం, లూబ్రికేషన్ & ఇతర సర్వీసుల తరచుదనాన్ని సూచిస్తుంది.

| తరచుదనం | వరుస సంఖ్య | కార్యకలాపం | ప్రమాణ పత్రం |
|---|---|---|---|
| రోజూ | 1 | అన్ని టైర్ల యొక్క (ప్రత్యామ్నాయ చక్రంతో సహా) గాలి వత్తిడి, అసాధారణంగా అరగటం, పగుళ్ళు మరియు దెబ్బతినటాలను తనిఖీ చేయండి. | పేజీ నెం. 7-21 |
| వారానికి ఒకసారి | 2 | ఇంజన్ ఆయిల్ స్థాయిని తనిఖీ చేసి, అవసరమైతే మారుతి అసలైన ఇంజన్ ఆయిల్తో నింపండి. | పేజీ నెం. 7-9 |
| | 3 | కూలెంట్ రిజర్వాయర్లో ఉన్న కూలెంట్ స్థాయిని తనిఖీ చేయండి. తప్పనిసరైతే, మారుతి అసలైన కూలెంట్ మరియు డిస్టిల్డ్ వాటర్ని పేర్కొనబడ్డ నిష్పత్తి 30/70 ప్రకారం కలిపి నింపండి. | పేజీ నెం. 7-13 |
| | 4 | గేర్ ఆయిల్ మరియు డిఫరెన్షియల్ ఆయిల్ స్థాయిలను తనిఖీ చేయండి. | పేజీ నెం. 7-13 |
| | 5 | బ్రేక్ ఫ్లూయిడ్ రిజర్వాయర్లోని బ్రేక్ ఫ్లూయిడ్ స్థాయిని తనిఖీ చేయండి. తప్పనిసరైతే మారుతి అసలైన బ్రేక్ ఫ్లూయిడ్తో నింపండి. | పేజీ నెం. 7-18 |
| | 6 | క్రిందివాటికోసం వాహనాన్ని తనిఖీ చేయండి<br>• ఇంజన్ ఆయిల్ లీకేజి<br>• కూలెంట్ లీకేజి<br>• బ్రేక్ ఫ్లూయిడ్ లీకేజి<br>• ముందు సస్పెన్షన్ స్టట్ లీకేజి<br>• వెనుక ఉన్న షాక్ అబ్జార్బర్ లీకేజి<br>• ఇంధనపు లీకేజి<br>• గేర్ ఆయిల్ మరియు డిఫరెన్షియల్ ఆయిల్ల లీకేజి | తనిఖీ & నిర్వహణ విభాగం |
| | 7 | బ్యాటరీ ఎలక్ట్రోలైట్ స్థాయి, ధృవాలు మరియు బ్రాకెట్లను తనిఖీ చేయండి. | పేజీ నెం. 7-23 |
| | 8 | చక్రాలకు బిగించి ఉండే నట్లను తనిఖీ చేయండి, అవసరమైతే బిగించండి. | పేజీ నెం. 8-5 |

| | | | |
|---|---|---|---|
| నెలవారీ | 9 | డ్రైవ్ బెల్ట్ దెబ్బతినటం లేదా అరిగిపోయిందేమోనని తనిఖీ చేయండి. | పేజీ నెం. 7-8 |
| | 10 | ఎయిర్ ఫిల్టర్ భాగాన్ని శుభ్రం చేయండి. | పేజీ నెం.7-14 |
| | 11 | అన్ని గొళ్ళాలు, బొందులు మరియు తాళాలకు అన్ని విధాలుగా ఉపయోగపడే గ్రీజును పూయండి. | పేజీ నెం. 7-5 |
| | 12 | గ్రీజ్ గన్తో ప్రొపెల్లర్ షాఫ్ట్ యూనివర్సల్ జాయింట్కి గ్రీజు పూయండి. | పేజీ నెం. 7-20 |
| | 13 | నీళ్ళు & పేరుకుపోయిన పదార్థాలు బయటికి వెళ్ళటానికై ఇంధనపు ఫిల్టర్ యొక్క బయటికి పంపే స్క్రూని వదులుచేయండి | పేజీ నెం. 7-18 |
| అవసరమైన ప్పుడు | 14 | క్లచ్ పెడల్ కదలికని తనిఖీచేయండి. | పేజీ నెం. 7-17 |
| | 15 | ఇంజన్ పనిచేస్తుండగా బ్రేకు వేసి బ్రేక్ పెడల్కి అడుగుభాగానికి మధ్యలో ఉన్న దూరాన్ని తనిఖీ చేయండి. | పేజీ నెం. 7-19 |
| | 16 | తగిన విధంగా సరిచేయటానికై పార్కింగ్ బ్రేకును తనిఖీ చేయండి. | పేజీ నెం. 7-20 |

*** వాహనం ఒక పక్కకి లాగుతున్నా లేదా ఎక్కువ వేగంతో ప్రయాణిస్తున్నప్పుడు కంపిస్తున్నా వీల్ ఎలైన్మెంట్ మరియు బాలెన్సింగ్లను తనిఖీ మరియు/ లేదా సరిచేయండి.**

## డ్రైవ్ బెల్ట్


> **⚠ హెచ్చరిక**
>
> **ఇంజన్ పనిచేస్తున్నప్పుడు, చేతులు, జుట్టు, దుస్తులు, పనిముట్లు మొదలైన వాటిని ఫ్యాన్ మరియు డ్రైవ్ బెల్టులకే దూరంగా ఉంచండి.**

డ్రైవ్ బెల్ట్ టెన్షన్ తగినవిధంగా ఉందని నిర్ధారించుకోండి. బెల్టు బాగా వదులుగా ఉంటే, బ్యాటరీ సరిగా ఛార్జ కాకపోవటం, ఇంజన్ అధికంగా వేడెక్కటం లేదా బెల్ట్ ఎక్కువగా అరగటం జరగవచ్చు. కప్పీల మధ్యలో బెల్టును బొటనవ్రేలితో నొక్కితే ఇవ్వబడిన ఛార్టు ప్రకారం విచలనం ఉండాలి.

దెబ్బతినలేదని నిర్ధారించుకునేందుకు బెల్టులను కూడా పరీక్షించండి.

బెల్టును మార్చాలన్నా లేదా సరిచేయాలన్నా మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్లో సరిచేయించండి.

**(రెండు ఇంధనాలతో పనిచేసే ఇంజన్ మోడల్ కొరకు)**




77PM07001


**(డీజిల్ ఇంజన్ మోడల్ కొరకు)**
డ్రైవ్ బెల్టుల టెన్షన్ అనియంత్రితంగా సర్దుకుంటుంది.

దెబ్బతినలేదని నిర్ధారించుకునేందుకు బెల్టులను కూడా పరీక్షించండి.

ఈ బెల్టు మార్చవలసిన లేదా సరిచేయవలసిన అవసరం ఉందనిపిస్తే, ఆ పని మీ మారుతి సుజుకీ కమర్షియల్ డీలర్ చేత చేయించండి..

## ఇంజన్ ఆయిల్ మరియు ఫిల్టర్

### పేర్కొనబడ్డ ఆయిల్
**(పెట్రోల్ మరియు రెండు ఇంధనాలతో పనిచేసే ఇంజన్ మోడల్ కొరకు)**





77PM07002

(1) ప్రాధాన్యతనివ్వబడ్డవి

మీరు ఉపయోగించే ఇంజన్ ఆయిల్ నాణ్యతా వర్గీకరణలలో ఎస్.జి. ప్లస, ఎస్.హెచ్., ఎస్.జె., ఎస్.ఎల్., ఎస్.ఎం., లేదా ఎస్.ఎన్. క్రిందకి వస్తుందని
నిర్ధారించుకోండి. పై జాబితా ప్రకారం తగిన ఆయిల్ స్నిగ్ధతని ఎంచుకోండి. ఎస్.ఎ.ఇ. 5W-30 ఆయిల్ని ఉపయోగించమని గట్టిగా సిఫారసు చేయడమైనది.

**(డీజిల్ ఇంజిన్ మోడల్ కొరకు)**





76MH024

(1) ప్రాధాన్యతనివ్వబడ్డవి


మీరు ఉపయోగించే ఇంజన్ ఆయిల్ 5W-30 నాణ్యతా వర్గీకరణ ఎ.సి.ఇ.ఎ. ఎ5/బి5 క్రింద ఉండాలి. పైన పేర్కొన్న పట్టిక ప్రకారం తగిన ఆయిల్ స్నిగ్ధత కలిగి ఉండాలి.

**ఆయిల్ స్థాయి సరిచూడటం**
**(పెట్రోల్ మరియు రెండు ఇంధనాలతో పనిచేసే ఇంజన్ మోడల్ కొరకు)**




77PM07023

**(డీజిల్ ఇంజిన్ మోడల్ కొరకు)**





77PH036

(1) ఇంజన్ ఆయిల్ డిప్స్టిక్

మీ వాహనం యొక్క ఇంజన్కి సరైన లూబ్రికేషన్ సరిగా ఉండటానికై ఇంజన్ ఆయిల్ని సరైన స్థాయిలోఉంచటం ఇది ముఖ్యమైన విషయం. వాహనాన్ని సమంగా ఉన్న ఉపరితలంపై ఉంచి ఆయిల్ స్థాయిని పరిక్షించాలి. వాహనం వాలుతలంపై ఉంటే ఆయిల్ స్థాయి సూచిక తగినవిధంగా ఉండకపోవచ్చు. ఆయిల్ స్థాయిని ఇంజన్ స్టార్ట చేయటానికి ముందు లేదా ఇంజన్ ఆపిన తర్వాత 5 నిమిషాలు గడిచిన తర్వాత పరీక్షించాలి.

¾తేలికగా గుర్తించటానికై ఇంజన్ ఆయిల్ డిప్స్టిక్ యొక్క పిడి పసుపు రంగులోఉంచటం జరిగింది.




52D084

డిప్స్టిక్ని పూర్తిగా పైకి లాగండి, శుభ్రమైన గుడ్డతో దానికంటిన ఆయిల్ని తుడవండి. డిప్స్టిక్ని పూర్తిగా ఇంజన్లోకి నెట్టండి, మళ్ళీ బయటకి తీయండి. స్టిక్ పైన అంటిన ఆయిల్, స్టిక్పైన చూపిన విధంగా గుర్తించి పైన మరియు క్రింద పరిమితుల మధ్యలో ఉండాలి. ఆయిల్ స్థాయి సూచిక క్రింద పరిమితి దగ్గరగా ఉంటే తగినంత ఆయిల్ పోసి స్థాయిని పై పరిమితికి పెంచండి.


| ***నోటీసు*** |
| --- |
| **ఇంజన్ ఆయిల్ని క్రమమైన కాలవ్యవధుల్లో సరిచూడకపోతే, ఇంజన్ ఆయిల్ తగినంత లేకపోవటం వల్ల ఇంజన్లో తీవ్రమైన ఇబ్బందులు తలెత్తటానికి కారణమవుతుంది.** |

| ***నోటీసు*** |
| --- |
| **గరిష్ట పరిమితిని మించి ఆయిల్ని నింపకండి. ఆయిల్ ఎక్కువైతే ఇంజన్లో తీవ్రమైన ఇబ్బందులు తలెత్తటానికి కారణమవుతుంది.** |

**తిరిగి నింపటం**

(పెట్రోల్ మరియు డు ఇంధనాలతో పనిచేసే ఇంజన్ మోడల్ కొరకు)


ఉదాహరణ



77PM07024

**(డీజిల్ ఇంజిన్ మోడల్ కొరకు)**

ఉదాహరణ



77PH037

ఆయిల్ నింపటానికి ఉపయోగించే మూతని తీసి, ఆయిల్ని నింపే రంధ్రం గుండా ఆయిల్ని నిదానంగా, ఆయిల్ స్థాయి డిప్స్టిక్పై పై పరిమితికి వచ్చేవరకు పోయండి. జాగ్రత్తగా ఉండండి, ఎక్కువగా నింపకండి. ఎక్కువగా ఆయిల్ ఉండటం, బాగా తక్కువగా ఆయిల్ ఉండటం లాగానే మంచిదికాదు. నింపిన తర్వాత ఇంజన్ స్టార్ట చేసి ఒక నిమిషం వరకు ఐడిల్లో ఉంచండి. ఇంజన్ను ఆపి 5 నిమిషాలు ఆగి మరల ఆయిల్ స్థాయిని పరీక్షించండి.

**ఇంజన్ ఆయిల్ మరియు ఫిల్టర్ని మార్చటం**


ఇంజన్ వేడిగా ఉన్నప్పుడే ఇంజన్ ఆయిల్ని బయటికి కార్చేయండి.

1) ఆయిల్ నింపే దాని మూతని తీయండి.
2) ఆయిల్ని బయటికి తీసే ప్లగ్ దగ్గర బయటికితీసే పాత్రని ఉంచండి.
3) రెంచ్ ఉపయోగించి, డ్రెయిన్ ప్లగ్ తొలగించండిమరియు ఇంజన్ ఆయిల్ను బయటకు తీయండి.

**⚠ జాగ్రత్త**


**ఆయిల్ని బయటికి తీసే ప్లగ్ని వదులు చేసేటప్పుడు ఇంజన్ ఆయిల్ ఉష్ణోగ్రత మీ వేళ్ళు కాలేంత ఎక్కువగా ఉండవచ్చు. ఆ ప్లగ్ మీరు ఒట్టి చేతులతో పట్టుకునేటంతగా చల్లబడేదాకా వేచిఉండండి.**

**(పెట్రోల్ మరియు ండు ఇంధనాలతో పనిచేసే ఇంజన్ మోడల్ కొరకు)**




77PM07007

**(డీజిల్ ఇంజిన్ మోడల్ కొరకు)**




77PH038

**ఆయిల్ని బయటికి తీసే ప్లగ్ని బిగించటానికై టార్క్ (1):**
**50 Nm (5.1 kg-m, 36.9 lb-ft)**


**⚠ హెచ్చరిక**

**క్రొత్త మరియు ఉపయోగించిన ఆయిల్ ప్రమాదకరమైనవి కావచ్చు. క్రొత్త లేదా ఉపయోగించిన ఆయిల్ని పెంపుడు జంతువులు మరియు చిన్న పిల్లలు తాగటం ప్రమాదకరం. క్రొత్త మరియు ఉపయోగించిన ఆయిల్ మరియు ఆయిల్ ఫిల్టర్లను చిన్న పిల్లలు మరియు పెంపుడు జంతువులకు దూరంగా ఉంచండి.**
**ఉపయోగించిన ఇంజన్ ఆయిల్ను ఎక్కువసార్లు లేదా ఎక్కువసమయం తాకుతూ ఉండటం చర్మ కాన్సర్కి కారణం కావచ్చు. ఉపయోగించిన ఇంజన్ ఆయిల్ కొదిదేసపు శరీరానికి తగిలితే ఇరిటేషన్ కలుగవచ్చు.**
**మీ శరీరానికి ఉపయోగించిన ఆయిల్ అంటుకోవటం తగ్గించటానికై, ఆయిల్ని మార్చేటప్పుడు పొడుగు చేతుల చొక్కా మరియు తేమ అంటుకోని చేతి తొడుగులు (గిన్నెలు కడిగేటప్పుడు వేసుకునేటటువంటివి) ధరించండి.**
**మీ చేతికి ఆయిల్ అంటుకుంటే సబ్బు మరియు నీరు ఉపయోగించి శుభ్రంగా కడుక్కోండి. ఆయిల్తో తడిసిన ఏదైనా దుస్తులు లేదా పాత బట్టలను ఉతకండి.**
**ఉపయోగించిన ఆయిల్ మరియు ఫిల్టర్లను రీసైకిల్ చేయండి లేదా తగిన విధంగా పారేయండి.**

4) ఆయిల్ని బయటికి తీసే ప్లగ్ మరియు గాస్కెట్ని తిరిగి బిగించండి. రెంచితో ప్లగ్ని సూచించిన టార్క్ మేరకు బిగించండి.

**ఆయిల్ ఫిల్టర్ని మార్చండి**


1) ఆయిల్ ఫిల్టర్ రెంచిని ఉపయోగించి, ఆయిల్ ఫిల్టర్ని అపసవ్యదిశలో తిప్పండి.
2) ఇంజన్ పైన కొత్త ఫిల్టర్ని ఉంచేచోటును శుభ్రమైన పాతబట్టను ఉపయోగించి తుడవండి.
3) కొత్త ఫిల్టర్ యొక్క రబ్బర్ గాస్కెట్ చుట్టూ కొద్దిగా ఇంజన్ ఆయిల్ని పూయండి.
4) ఫిల్టర్ గాస్కెట్, ఫిల్టర్ ఉంచే చోటుకు తగిలేదాకా కొత్త ఫిల్టర్ని చేతితో తిప్పండి.




77PH017

(1) వదులు చేయండి
(2) బిగించండి

**(బిగించటం (ఫిల్టర్ పైభాగం నుండి చూసినప్పుడు))**




54G093

(1) ఆయిల్ ఫిల్టర్
(2) 3/4 టర్న్

| నోటీసు |
|---|
| **ఆయిల్ ఫిల్టర్ని బిగించటానికి ముందు, ఫిల్టర్ గాస్కెట్ ఫిల్టర్ని బిగించే చోటును తాకే స్థితిని ఖచ్చితంగా గుర్తించటం ముఖ్యం** |

5) ఫిల్టర్, దాన్ని బిగించే చోటును తాకిన తర్వాత ఆయిల్ ఫిల్టర్ రెంచిని ఉపయోగించి సూచించిన చుట్టు మేరకు (లేదా సూచించిన టార్క్ మేరకు) బిగించండి.

**ఆయిల్ ఫిల్టర్ని బిగించటానికి సూచించబడిన టార్క్ 3/4 చుట్టు లేదా**
**14 Nm (1.4 kgf-m, 10.3 lbf-ft)**

| నోటీసు |
|---|
| **ఆయిల్ లీకేజిని అరికట్టటానికి, ఆయిల్ ఫిల్టర్ గట్టిగా బిగించబడి ఉండేలా చూసుకోండి. కానీ ఎక్కువగా బిగించకండి.** |

**ఆయిల్ని తిరిగి నింపి లీకుల కోసం పరిక్షించండి**

1) నింపే రంధ్రం ద్వారా ఆయిల్ని పోసి మూతని బిగించండి.
   ఆయిల్ యొక్క సామర్థ్యాన్ని సుమారుగా తెలుసుకోవటానికి, “నిర్దేశాలు” విభాగంలోని “సామర్థ్యాలు”ను పరిశీలించండి.
2) ఇంజన్ను స్టార్టచేసి ఆయిల్ ఫిల్టర్ మరియు బయటికి తీసే ప్లగ్ దగ్గర లీకు అవుతోందేమో జాగ్రత్తగా పరిశీలించండి. కనీసం 5నిమిషాల పాటు ఇంజన్ను వేర్వేరు వేగాలవద్ద నడపండి.
3) ఇంజన్ను ఆపి 5 నిమిషాలపాటు వేచిఉండండి. ఆయిల్ స్థాయిని మరొకసారి పరిక్షించి అవసరమైతే ఆయిల్ని నింపండి. మళ్ళీ లీకుల కోసం పరిక్షించండి.

**నోటీసు**

- ఆయిల్ ఫిల్టర్ని మార్చేటప్పుడు, మారుతి అసలైన ఆయిల్ ఫిల్టర్ని మాత్రమే ఉపయోగించండి. మీరు మార్కెట్లో దొరికే వేరే ఫిల్టర్ని ఉపయోగించినట్లయితే అది సమానమైన నాణ్యతని కలిగిఉందని నిర్ధారించుకోండి మరియు తయారీదారుని సూచనలను పాటించండి.
- ఆయిల్ ఫిల్టర్ లేదా బయటికి తీసే ప్లగ్ చుట్టూ ఆయిల్ లీకవుతుంటే అది సరిగా బిగించకపోవటం లేదా గాస్కెట్ దెబ్బతినటానికి గుర్తు. మీరు ఏవైనా లీకులను గుర్తించినా లేదా ఫిల్టర్ని సరిగా బిగించబడిందని నిర్ధారించుకోలేకపోయినా మీ అధీకృత మారుతీ సుజుకీ కమర్షియల్ వర్క్షాప్ చేత తనిఖీ చేయించండి.

**ఇంజన్ కూలెంట్**

**కూలెంట్ని ఎంచుకోవటం**

మీ ఇంజన్ను యొక్క అత్యుత్తమ పనితీరు మరియు మన్నికల వద్ద నిర్వహించటానికి, మారుతి అసలైన కూలెంట్ లేదా దానికి సరిసమానమైన దానిని ఉపయోగించండి.

ఈ రకపు కూలెంట్ మీ చల్లబరిచే వ్యవస్థకి ఉత్తమమైనది. ఎందుకంటే అది:

- తగిన ఇంజన్ ఉష్ణోగ్రతని నిర్వహించటంలో సహాయపడుతుంది.
- గడ్డకట్టటం మరియు ఆవిరవటాలనుండి తగిన రక్షణనిస్తుంది.
- తినేయటం మరియు తుప్పులనుండి తగిన రక్షణనిస్తుంది.

సరైన కూలెంట్ను వాడటంలో విఫలమైతే మీ వాహనపు చల్లబరిచే వ్యవస్థ దెబ్బతింటుంది. సరైన కూలెంట్ని ఎంచుకోవటంలో మీ అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్షాప్ సహాయపడతారు.

**నోటీసు**

మీ వాహనపు చల్లబరిచే వ్యవస్థ దెబ్బతినకుండా ఉండటానికి:

- ఎల్లప్పుడూ అత్యధిక నాణ్యతగల ఎథిలిన్ గ్లైకాల్ ఆధారిత సిలికేట్ రకపుకాని కూలెంట్ని డిస్టిల్డ్ వాటర్లో సరైన గాఢతతో మిశ్రమంగా వాడాలి.
- తగిన కూలెంట్, డిస్టిల్డ్ వాటర్ల మిశ్రమం 30/70 అని గుర్తించండి. ఎట్టి పరిస్థితుల్లోనూ 70/30కి మించకూడదు. కూలెంట్, డిస్టిల్డ్ వాటర్ల మిశ్రమం 70/30 కన్నా ఎక్కువ గాఢతలు ఉంటే అవి ఎక్కువ వేడికి గురవటానికి కారణమవుతాయి.
- పూర్తిగా కూలెంట్ని కాని లేదా కేవలం నీళ్ళను కాని ఉపయోగించకూడదు.
- అదనపు నిరోధకాలు లేదా సంకలితాలు చేర్చకండి. అవి మీ వాహనపు చల్లబరిచే వ్యవస్థకి తగినవి అయిఉండకపోవచ్చు.
- విభిన్న రకాల ప్రాధమిక కూలెంట్లను కలపకండి. అలా చేయటం వల్ల యాక్సిలరేటెడ్ సీల్ అరిగిపోవటం మరియు లేదా తీవ్రంగా వేడెక్కటం మరియు ఇంజన్ బాగా దెబ్బతినటం జరుగవచ్చు.

**కూలెంట్ స్థాయిని పరీక్షించటం**

కూలెంట్ స్థాయిని రిజర్వాయర్ టాంక్లో పరిక్షించండి కానీ రేడియేటర్లో కాదు. ఇంజన్ చల్లగా ఉన్నప్పుడు, కూలెంట్ స్థాయి “నిండుగా” మరియు “తక్కువగా” గుర్తుల మధ్యలో ఉండాలి. అవసరమైతే హాండ్ లైటును వాడి చూడండి.

**కూలెంట్ని కలపటం**


**⚠ హెచ్చరిక**

**ఇంజన్ కూలెంట్ హానికరమైనది ఇంకా మింగినా లేదా పీల్చినా ప్రాణాంతకమైనది. మింగితే, వాంతిని ప్రయత్నపూర్వకంగా చేసుకోకండి. వెంటనే విషాన్ని నివారించే కేంద్రం లేదా ఒక వైద్యుడిని సంప్రదించండి. పొగ లేదా వేడి ఆవిరులను పీల్చకండి, ఒకవేళ పీల్చితే పోవటానికి తాజాగాలిని పీల్చండి. కూలెంట్ కళ్ళలో పడితే, కళ్ళను నీటితో కడిగి వైద్య చికిత్స చేయించాలి. దానితో పనిచేసిన తర్వాత బాగా కడుక్కోవాలి. ద్రావణం జంతువులకు విషపూరితం. చిన్నపిల్లలు లేదా జంతువులకు దూరంగా ఉంచండి.**

***నోటీసు***


- **మీరు వాడే మిశ్రమంలో 30% యాంటీఫ్రీజ్ గాఢత ఉండాలి.**
- **మీ ప్రాంతంలో వ్యాపించి ఉండే ఉష్ణోగ్రత -35°C (-31°F) లేదా అంతకన్నా తక్కువుంటే, యాంటీ ఫ్రీజ్ డబ్బామీద ఉన్న సూచనలు పాటిస్తూ 60% గాఢత వరకు ఉపయోగించండి.**

**(రెండు ఇంధనాలతో పనిచేసే ఇంజన్ మోడల్ వరకు)**




77PM07010

**(డీజిల్ ఇంజిన్ మోడల్ కొరకు)**




77PH039

కూలెంట్ స్థాయి “L” (తక్కువగా) మరియు గుర్తుకన్నా క్రిందకి ఉంటే, మరింత కూలెంట్ని చేర్చాలి.

జర్వాయర్ టాంక్ మూతని తీసి, రిజర్వాయర్ టాంక్ స్థాయి “F” (నిండుగా) గుర్తు వరకు వచ్చేవరకు కూలెంట్ని చేర్చండి. రిజర్వాయర్ టాంక్ని “F” (నిండుగా) గుర్తుకన్నా పైకి ఎప్పుడూ నింపకండి.

***నోటీసు***

**రిజర్వాయర్ టాంక్ మూతని పెట్టేటప్పుడు, మూతమీద గుర్తు మరియు టాంక్ మీద గుర్తులను వరుసలో ఉంచాలి. అలా చేయలేకపోతే కూలెంట్ లీకేజి కావచ్చు.**


## కూలెంట్‌ను మార్చటం

కూలెంట్ను మార్చటానికి ప్రత్యేకమైన పద్ధతులు అవసరమైనందున, మీ వాహనాన్ని దగ్గరలో ఉన్న అధీకృత మారుతి సుజుకి కమర్షియల్ వర్క్‌షాప్ దగ్గరకి తీసుకెళ్ళమని సిఫారసు చేస్తున్నాము.

## ఎయిర్ క్లీనర్


ఎయిర్ క్లీనర్ దుమ్ముతో పూడుకుపోతే, గాలిని లోపలికి తీసుకోవటంలో పెద్ద అడ్డంకి ఏర్పడుతుంది. దాని ఫలితంగా ఇంజన్ సామర్థ్యం తగ్గుతుంది మరియు ఇంధన వినియోగం పెరుగుతుంది.

### (పెట్రోల్ మరియు రెండు ఇంధనాలతో పనిచేసే ఇంజన్ మోడల్ కొరకు)





77PM07011

### (డీజిల్ ఇంజిన్ మోడల్ కొరకు)




77PH040

పక్కనుండే కొక్కేలను తీసి, ఎయిర్ క్లీనర్ కేస్నుండి ఆ భాగాన్ని తీయండి.





60A183

ఎయిర్ క్లీనర్ మురికిగా కనబడుతుంటే, శుభ్రంచేయండి లేదా క్రమమైన నిర్వహణా ప్రణాళిక ప్రకారం కొత్తది వేయండి.


## స్పార్క్ ప్లగ్‌లు

### (పెట్రోల్ మరియు రెండు ఇంధనాలతో పనిచేసే ఇంజన్ మోడల్ కొరకు)




77PM07003

పేరుకుపోయిన కర్బనమలినాలకోసం స్పార్క్ ప్లగ్గని క్రమమైన కాలవ్యవధుల్లో తనిఖీ చేయించండి. ఒక స్పార్క్ ప్లగ్ పైన కర్బనం పేరుకుపోతే, బలమైన స్పార్క్ రాకపోవచ్చు. వైరు లేదా గుండుసూదితో పేరుకుపోయిన కర్బనాన్ని తొలగించి స్పార్క్ ప్లగ్ ఖాళీని సరిచేయండి.





ఉదాహరణ

77PM07004

## స్పార్క్ ప్లగ్‌లని యాక్సెస్ చేయటానికి

1. విడుదల చేసే లివర్ని నొక్కటం ద్వారా కప్లర్ అనుసంధానం తొలగించండి,
2. బోల్టులను తొలగించి
3. స్పార్క్ ప్లగ్ బూట్లను లాగండి.


| నోటీసు |
| --- |
| • స్పార్క్ ప్లగ్ కేబుళ్ళ అనుసంధానం తొలగించేటప్పుడు, బూట్ని లాగండి, కేబుల్ని లాగవద్దు. కేబుల్ని లాగటం వల్ల అది దెబ్బతినవచ్చు. |




ఉదాహరణ

77PM07017

| నోటీసు |
| --- |
| • స్పార్క్ ప్లగ్ని బిగించేముందు, థ్రెడ్లు స్టిప్ అవకుండా ఉండటానికై మీ వేళ్ళతో లోపలికి తిప్పండి. టార్క్ రెంచితో 20.0 - 30.0 న్యూ.మీ. (2.0 - 3.0 కి.గ్రా.-మీ., 15.0 - 22.0 పౌం. - అ.) వరకు బిగించండి. ప్లగ్గను తొలగించినప్పుడు, స్పార్క్ ప్లగ్ రంధ్రాల ద్వారా ఇంజన్లోకి మలినాలను వెళ్ళనివ్వకండి.<br>• తప్పు థ్రెడ్ పరిమాణం ఉన్న స్పార్క్ ప్లగ్లను ఎప్పుడూ వాడకండి. |




ఉదాహరణ

77PM07018

## స్పార్క్ ప్లగ్ ఖాళీ "ఎ"

**బాష్-ఎఫ్ఆర్ 6 డిసి**
**0.8 – 0.9 mm (0.031 – 0.035 in.)**


| నోటీసు |
| --- |
| స్పార్క్ ప్లగ్గను మార్చేటప్పుడు, మీరు మీ వాహానానికై నిర్దేశించబడిన బ్రాండ్ మరియు రకానికి చెందినవి ఉపయోగించాలి. నిర్దేశించబడిన ప్లగ్లకై, ఈ పుస్తకం చివరలో ఉన్న "నిర్దేశాలు" విభాగాన్ని పరిశీలించండి. మీరు నిర్దేశించబడిన ప్లగ్గు కాకుండా మరొక ప్లగ్ వాడదలచుకుంటే అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ని సంప్రదించండి. |

## గేర్ ఆయిల్

### సాధారణంగా గేర్లు మార్చే ఆయిల్ /డిఫరెన్షియల్ ఆయిల్

గేర్ ఆయిల్ని చేర్చేటప్పుడు, క్రింద ఇవ్వబడిన ఛార్టులో చూపబడిన విధంగా తగిన స్నిగ్ధత మరియు శ్రేణికి చెందిన గేర్ ఆయిల్ని ఉపయోగించండి.


### సాధారణంగా గేర్లు మార్చే ఆయిల్



68LM728

మీరు ఉపయోగించటానికి మేము సిఫారసు చేసేది:
సాధారణంగా మార్చే గేర్లకు ఉపయోగించటానికి "మారుతి అసలైన గేర్ ఆయిల్ 75W-80".

### రియర్ డిఫరెన్షియల్ ఆయిల్




77PH075

మీరు ఉపయోగించటానికి మేము సిఫారసు చేసేది:
రియర్ డిఫరెన్షియల్ ఆయిల్గా ఉపయోగించటానికి "టోటల్ ఫినాఎల్ఫ్ ట్రాన్సెల్ఫ్ ఎల్.ఎల్. 85W-140".


## గేర్ ఆయిల్ స్థాయి పరిక్ష

### సాధారణంగా మార్చే గేర్లు



77PH078

### రియర్ డిఫరెన్షియల్



77PH047

1. ఆయిల్ని నింపేది మరియు స్థాయిని తెలిపే ప్లగ్ (తిరిగి ఉపయోగించండి).
2. ఆయిల్ని బయటికి పంపే ప్లగ్.

గేర్ ఆయిల్ స్థాయిని పరిక్షించటానికి, ఈ క్రింది పద్ధతిని పాటించండి:

1) సమతలంగా ఉన్న ప్రదేశంలో వాహనాన్ని పార్కింగ్ బ్రేక్నుపయోగించి నిలిపిఉంచండి. అప్పుడు ఇంజన్ని ఆపివేయండి.
2) ఆయిల్ ఫిల్లర్ మరియు స్థాయిని తెలిపే ప్లగ్ని తొలగించండి (1).
3) రంధ్రం లోపలి వైపును వేలితో పరీక్షించండి. ఆయిల్ స్థాయి ప్లగ్ రంధ్రం అడుగు వరకు వస్తే ఆయిల్ స్థాయి సరిగా ఉన్నట్లు. అలాగే ఉంటే, ప్లగ్ని తిరిగి బిగించండి.
4) ఆయిల్ స్థాయి తక్కువగా ఉంటే, ఆయిల్ని నింపే ప్లగ్ రంధ్రం (1) గుండా నింపే రంధ్రం

అడుగుభాగానికి ఆయిల్ స్థాయి వచ్చేవరకు గేర్ ఆయిల్ని పోసి, ప్లగ్ని తిరిగి బిగించండి.

**ఆయిల్ ఫిల్లర్ నింపేది మరియు స్థాయిని తెలిపే ప్లగ్లను బిగించటానికి టార్క్**
**సాధారణంగా మార్చే గేర్లు (1):**
**23 Nm (2.3 kgf-m, 17.0 lbf-ft)**
**రయర్ డిఫరెన్షియల్ (1):**
**25 Nm (2.5 kgf-m, 18.5 lbf-ft)**

*గమనిక:*
*రియర్ డిఫరెన్షియల్కి ఎల్లప్పుడూ ఒక కొత్త ఆయిల్ నింపేది మరియు స్థాయిని తెలిపే ప్లగ్లను ఉపయోగించండి (1).*

**⚠ జాగ్రత్త**

**వాహనాన్ని నడిపిన తర్వాత, గేర్ ఆయిల్ ఉష్ణోగ్రత మీ చర్మం కాలేంత వేడిగా ఉండవచ్చు. గేర్ ఆయిల్ స్థాయిని తనిఖీ చేయటానికి ముందు ఆయిల్ని నింపే ప్లగ్ మీ చేతులతో తాకగలిగేంతగా చల్లబడే వరకు వేచి ఉండండి.**

**నోటీసు**


**ప్లగ్ని బిగించేటప్పుడు, ఈ క్రింద ఇవ్వబడిన సీలు చేసే మిశ్రమాన్ని లేదా దానికి సమానమైనదాన్ని ప్లగ్ మరలకి పూయటం ద్వారా ఆయిల్ లీకేజిని అరికట్టవచ్చు.**

**మారుతి సుజుకి బాండ్ నెం. "1216E" లేదా "1217G"**

## Iగేర్ ఆయిల్ మార్చటం

ప్రత్యేకమైన పద్ధతులు, పదార్థాలు మరియు పనిముట్లు అవసరమై ఉన్నందున, ఈ బాధ్యతను మీ అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్షాప్కి అప్పగించండి.

## క్లచ్ పెడల్
## కేబుల్తో నియంత్రించబడే క్లచ్





54G274

**క్లచ్ పెడల్ కదలిక "డి":**
**10 - 15 mm (0.4 - 0.6 in.)**

క్లచ్ పెడల్ని చేత్తో కదుపుతూ క్లచ్ పెడల్ కదలికని కొలవండి మరియు మీకు అడ్డంకి వచ్చినట్టుగా అనిపించేదాకా నొక్కి అది కదిలే దూరాన్ని కొలవండి. క్లచ్ పెడల్లో కదలిక సూచించబడిన విలువల మధ్యలో ఉండాలి. ఆ కదలిక పై వాటికన్నా ఎక్కువున్నా లేదా తక్కువున్నా, లేదా క్లచ్ పెడల్ని పూర్తిగా నొక్కినప్పుడు ఈడుస్తున్నట్టుగా అనిపించినా, మీ అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్షాప్ చేత క్లచ్ని తనిఖీ చేయించండి.

## ఇంధనపు ఫిల్టర్ (ఉంటే)




77PH089


ఇంధనపు ఫిల్టర్, నీటిని తేర్చే దానిలాగా పనిచేస్తుంది.
ఆవర్తిత నిర్వహణా ప్రణాళిక ప్రకారం నీటిని తీసివేయాలి. నీటిని తీసివేయటానికి:

1) ఇంధనపు ఫిల్టర్ యొక్క బయటికి పంపే నాజిల్ కింద ఒక పాత్ర లేదా తగిన పాతబట్టని ఉంచండి.
2) బయటికి పంపే స్క్రూ (1) ని వదులు చేయండి. నీళ్ళు బయటికి పోతాయి.
3) నీళ్ళు డీజిల్కి మారగానే బయటికి పంపే స్క్రూని గట్టిగా బిగించండి.

**బయటికి పంపే స్క్రూని బిగించటానికి టార్క్**
**1.0 Nm (0.10 kgf-m, 0.74 lbf-ft)**

## బ్రేక్లు

### బ్రేక్ ఫ్లూయిడ్




77PM706

ఇన్స్ట్రుమెంట్ పానెల్లో రిజర్వాయర్ని పరిశీలించటం ద్వారా బ్రేక్ ఫ్లూయిడ్ స్థాయిని పరీక్షించండి. బ్రేక్ ఫ్లూయిడ్ రిజర్వాయర్ స్థాయిని సరిచూడటానికి స్టీరింగ్ వీల్ కుడిచేతివైపు కవర్ని తొలగించండి. ఫ్లూయిడ్ స్థాయి "MAX" (గరిష్టం) మరియు "MIN" (కనీసం) గీతల మధ్యలో ఉందని సరిచూడండి. బ్రేక్ ఫ్లూయిడ్ స్థాయి "MIN"(కనీసం) గీతకి దగ్గరగా ఉంటే, "MAX" (గరిష్టం) గీత వరకు మారుతి అసలైన బ్రేక్ ఫ్లూయిడ్ (ఎం.జి.బి.ఎఫ్.) లేదా డి.ఒ.టి.3ని నింపండి.

"మారుతి అసలైన బ్రేక్ ఫ్లూయిడ్" (ఎం.జి.బి.ఎఫ్.) వాడమని మేము గట్టిగా సిఫారసు చేస్తున్నాము.

**⚠ హెచ్చరిక**

ఈ క్రింద ఇవ్వబడిన మార్గదర్శకాలు పాటించటంలో విఫలమైతే మీకు గాయాలవటం లేదా బ్రేకు వ్యవస్థ దెబ్బతినటం జరగవచ్చు.

- రిజర్వాయర్లోని బ్రేక్ ఫ్లూయిడ్ నిర్దిష్టమైన స్థాయికన్నా క్రిందకి పడిపోతే, ఇన్స్ట్రుమెంట్ పానెల్ పైన బ్రేక్ హెచ్చరిక లైటు వెలుగుతుంది (పార్కింగ్ బ్రేక్ని పూర్తిగా వదిలివేసిన స్థితిలో ఇంజన్ నడుస్తుంది). లైటు వెలిగినే వెంటనే మీరు అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్షాప్ని బ్రేక్ వ్యవస్థని తనిఖీ చేయమని అడగండి.
- వేగంగా ఫ్లూయిడ్ తగ్గిపోవటం బ్రేక్ వ్యవస్థలో లీకును సూచిస్తుంది. దాన్ని వెంటనే అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్షాప్చేత తనిఖీ చేయించాలి.
- మారుతి అసలైన బ్రేక్ ఫ్లూయిడ్ లేదా డి.ఒ.టి.3లను కాకుండా ఏ ఇతర ఫ్లూయిడ్ని వాడకండి. మారుతి అసలైన బ్రేక్ ఫ్లూయిడ్ (ఎం.జి.బి.ఎఫ్.)నే మేము గట్టిగా సిఫారసు చేస్తున్నాము. శుభ్రం చేసిన ఫ్లూయిడ్ లేదా పాత లేదా తెరచి ఉన్న డబ్బాలలో ఉన్న ఫ్లూయిడ్లను వాడకండి. బ్రేక్ ఫ్లూయిడ్ రిజర్వాయర్లో బయటి నలకలు లేదా ఇతర ద్రవాలు ఉండరాదు.

**⚠ జాగ్రత్త**

బ్రేక్ ఫ్లూయిడ్ మీ కళ్ళకి మరియు పెయింట్ వేయబడిన ఉపరితలాలకి హాని కలిగిస్తుంది. రిజర్వాయర్ని నింపేటప్పుడు జాగ్రత్తగా ఉండండి.

**⚠ హెచ్చరిక**

- వాహనంలో బరువు అధికంగా ఉన్నప్పుడు, బ్రేక్ వేసినప్పుడు ఆగటానికి అవసరమైన దూరం పెరగవచ్చు మరియు పెడల్ని ఎక్కువగా నొక్కవలసి రావచ్చు.


**⚠ హెచ్చరిక**

బ్రేక్ ఫ్లూయిడ్ హానికరమైనది. మింగితే ప్రాణాంతకమైనది, మరియు మీ చర్మానికి లేదా కళ్ళకి తగిలితే హానికరమైనది. మింగితే ప్రయత్నపూర్వకంగా వాంతి చేసుకోకండి. వెంటనే విషానికి విరుగుడునిచ్చే కేంద్రాన్ని లేదా ఒక వైద్యుడిని కలుసుకోండి. బ్రేక్ ఫ్లూయిడ్ కళ్ళలో పడితే, కళ్ళను నీటితో కడిగండి మరియు వైద్య చికిత్స చేయించండి. దానితో పనిచేసిన తర్వాత శుభ్రంగా కడుక్కోండి. ద్రావణం జంతువులకు విషపూరితం. చిన్నపిల్లలకు మరియు జంతువులకు దూరంగా ఉంచండి.

గమనిక:
*డిస్క్ బ్రేకులతో, ఈ ఫ్లూయిడ్ స్థాయి బ్రేక్ పాడ్ల అరుగుదలతో పాటు క్రమంగా తగ్గే అవకాశముంది.*

## బ్రేక్ పెడల్

బ్రేక్ పెడల్ని నొక్కినప్పుడు ఎప్పుడూ ఉండే ఎత్తులో స్పాంజిలాంటి భావన లేకుండా ఆగిపోతుంటే దాన్ని పరిశీలించండి. లేకపోతే, బ్రేక్ వ్యవస్థని మీ అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ చేత తనిఖీ చేయించండి. బ్రేక్ పెడల్ సాధారణ ఎత్తుకు లేదని అనుమానం వస్తే ఈ క్రింది వాటిని పరిశీలించండి:





77PM701

**పెడల్ నుండి ముందు పానెల్ కనీస దూరం "ఎ":**

**రెండు ఇంధనాలతో పనిచేసే ఇంజను మోడల్:**
**150 mm (6 in.)**
**డీజిల్ ఇంజన్ మోడల్:**
**180 mm (7.1 in.)**

ఇంజన్ పనిచేస్తున్నప్పుడు, బ్రేక్ పెడల్‌ని దాదాపుగా 30కి.గ్రా (66పౌండ్లు) బలంతో నొక్కి, బ్రేక్ పెడల్‌కి మరియు ముందు పానెల్‌కి మధ్య దూరాన్ని కొలవండి. కనీస దూరం పేర్కొన్న విధంగా ఉండాలి. మీ వాహనం బ్రేక్ వ్యవస్థ దానంతటదే సర్దుబాటు చేసుకోగలది కాబట్టి, పెడల్‌ని సర్దుబాటు చేయవలసిన అవసరం లేదు.
పైన పేర్కొన్న విధంగా కొలిచినప్పుడు పెడల్కి, ముందు పానెల్కి మధ్య దూరం అవసరమైన కనీస దూరం కన్నా తక్కువగా ఉంటే, మీ వాహనాన్ని మీ అధీకృత మారుతి సుజుకి కమర్షియల్ వర్క్‌షాప్ చేత తనిఖీ చేయించండి.

గమనిక:
*బ్రేక్ పెడల్ మరియు ముందు పానెల్కి మధ్య దూరాన్ని కొలిచేటప్పుడు ఫ్లోర్ మాట్ లేదా ముందు పానెల్మీద ఉన్న రబ్బరు మందాన్ని మీ కొలతలో చేర్చకండి.*





60G104S

**⚠ హెచ్చరిక**

మీ వాహనపు బ్రేక్ వ్యవస్థతో ఈ క్రింది సమస్యలు ఏవైనా ఎదుర్కొంటుంటే, మీ వాహనాన్ని మీ అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ చేత వెంటనే తనిఖీ చేయించండి.
- బ్రేక్ పనితీరు సరిగా లేకపోవటం
- సమానంగా బ్రేక్ పడకపోవటం (అన్ని చక్రాలపై బ్రేక్ సమంగా పనిచేయకపోవటం)
- పెడల్ ఎక్కువ దూరం పోవటం
- బ్రేక్ ఈడుస్తున్నట్లుండటం
- ఎక్కువ శబ్దం చేయటం
- పెడల్ కొట్టకోవటం (నొక్కినప్పుడు పెడల్ కొట్టుకుంటుంది)

## పార్కింగ్ బ్రేక్




77PM702


**రాచెట్ పళ్ళ నిర్దేశం**
**6వ – 9వ పళ్ళు**
**లీవర్ లాగవలసిన బలం (1):**
**200 N (20 kgf, 44 lbf)**

పార్కింగ్ బ్రేక్ లివర్ని పూర్తిగా బ్రేక్ పడేవరకు నిదానంగా లాగుతూ రాచెట్ పళ్ళు చేసే క్లిక్లను లెక్కించటం ద్వారా పార్కింగ్ బ్రేక్ సరిగా సర్దుబాటయినదీ లేనిదీ పరీక్షించండి. పార్కింగ్ బ్రేక్ లివర్ని నిర్దేశించబడిన రాచెట్ పళ్ళ మధ్యలో ఆపటం ద్వారా వెనుక చక్రాలు సురక్షితంగా బధించబడతాయి. పార్కింగ్ బ్రేక్ సరిగా సర్దుబాటు కాకపోయినా లేదా లీవర్ని పూర్తిగా వదిలేసినప్పటికీ బ్రేక్లు రుద్దుకుంటుంటే, మీ అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్షాప్ చేత పార్కింగ్ బ్రేక్ని తనిఖీ మరియు/లేదా సర్దుబాటు చేయించండి.

**⚠ హెచ్చరిక**

- **వాహనంలోబరువు అధికంగా వేస్తే పార్కింగ్ బ్రేక్ పనిచేయకపోవచ్చు. వాహనాన్ని నిలిపి ఉంచటానికి అదనంగా అడ్డంకులు పెట్టండి.**

## స్టీరింగ్





77PH042

**స్టీరింగ్ వీల్ కదలిక “స”:**
**0 – 30 మి.మీ. (0.0 – 1.2 అం.)**

చక్రాలను నేరుగా ముందుకు ఉంచి, ఇంజన్ని ఆపి స్టీరింగ్ వీల్ని తేలికగా ఎడమ నుంచి కుడికి మరియు కుడి నుంచి ఎడమకి తిప్పుతూ కదలికని పరీక్షించండి. మీకు కొద్దిగా అడ్డంకి ఏర్పడినట్లు అనిపించటానికి ముందువరకు స్టీరింగ్ కదిలిన దూరాన్ని కొలవండి. ఈ కదలిక నిర్దిష్టమైన విలువల మధ్య ఉండాలి. బహిరంగ ప్రదేశంలో నిదానంగా నడుపుతూ స్టీరింగ్ వీల్ని చప్పుడు లేకుండా తేలికగా మరియు సున్నితంగా పూర్తిగా కుడికి మరియు ఎడమకి తిప్పుతూ తిరిగిన చుట్లను సరిచూడండి. స్వేచ్ఛగా కదలటం నిర్దేశాల మధ్యలో లేకపోయినా లేదా మరేదైనా లోపాన్ని కనుగొన్నా మీ అధీకృత మారుతి సుజుకి కమర్షియల్ వర్క్షాప్లో తప్పనిసరిగా తనిఖీ చేయించండి


### ప్రొపెల్లర్ షాఫ్ట్ యూనివర్సల్ జాయింట్

**ముందు**




77PM703


వెనుక



77PM704

సర్వీసు ప్రణాళిక ప్రకారం ప్రొపెల్లర్ షాఫ్ట్ యూనివర్సల్ జాయింట్ (1) (ముందు & వెనుక)ను లూబ్రికేట్ చేయండి.
ప్రొపెల్లర్ షాఫ్ట్ యూనివర్సల్ జాయింట్ని లూబ్రికేట్ చేయటానికి గ్రీజ్ గన్ (2) ని ఉపయోగించాలి. నిర్దేశించబడిన గ్రీజ్ ఎన్.ఎల్.జి.ఐ. గ్రేడ్ 2.

## టైర్లు



77PM705

మీ వాహనానికి సంబంధించిన ముందు మరియు వెనుక టైర్ల వత్తిడి నిర్దేశాలు టైర్ సమాచార లేబుల్ పైన ఇవ్వబడినాయి. ముందు మరియు వెనుక టైర్లు రెండూ నిర్దేశించబడిన టైర్ వత్తిడిని కలిగిఉండాలి.
ఒకవేళ అదనపు కాంపాక్ట టైరు ఉంటే ఈ విలువ దానికి వర్తించదు.

**టైరు తనిఖీ**


మీ టైర్లను నెలకి ఒకసారి ఈ క్రింద పరీక్షలు నిర్వహిస్తూ తనిఖి చేయండి:

1) టైర్ వత్తిడి తెలుసుకునే పరికరాన్ని ఉపయోగించి టైర్ వత్తిడిని కొలవండి. అవసరమైతే వత్తిడిని సరిచేయండి. అదనపు టైర్ని కూడా పరీక్షించాలని గుర్తుంచుకోండి.

**⚠ హెచ్చరిక**

- టైర్లు చల్లగా ఉన్నప్పుడే గాలి వత్తిడిని పరీక్షించండి లేకపోతే మీ కొలతలు సరియైనవికావు.
- టైర్ని గాలితో క్రమంగా నింపుతున్నప్పుడు, నిర్దేశించబడిన వత్తిడిని పొందేవరకు, మధ్య మధ్యలో వత్తిడిని పరిక్షిస్తూండండి.
- ఎప్పుడూ టైర్లను తక్కువ గాలితో గాని లేదా ఎక్కువ గాలితో గాని నింపకండి.
- తక్కువగాలి ఉండటం వల్ల నియంత్రించటంలో అసాధారణ లక్షణాలు కనిపిస్తాయి లేదా రిమ్, టైర్ బీడ్ నుండి జారిపోవచ్చు, దాని ఫలితంగా ప్రమాదం జరగవచ్చు లేదా టైర్ లేక రిమ్ దెబ్బతినచ్చు.
- ఎక్కువ గాలి ఉండటం వల్ల టైర్ పగిలిపోవచ్చు, ఫలితంగా గాయాలవ్వచ్చు. ఎక్కువ గాలి ఉండటం వల్ల నియంత్రించటంలో ప్రమాదానికి కారణమయ్యే అసాధారణ లక్షణాలు కూడా ఏర్పడవచ్చు.

ఉదాహరణ




52KM110

(1) టైర్ల గాళ్ళ లోతు అరుగుదల సూచిక
(2) సూచిక ప్రదేశాన్ని తెలిపే గుర్తు

2) టైర్ల గాళ్ళ లోతు 1.6 మి.మీ. (0.06 అం.) కన్నా ఎక్కువగా ఉందేమో పరిక్షించండి. దీనిని పరిక్షించటానికి టైర్ల లోపలే గాళ్ళు అరిగిపోవటానికి సంబంధించిన సూచికలు అమర్చబడి ఉన్నాయి. గాళ్ళ ఉపరితలంపై సూచికలు కనబడినప్పుడు, గాళ్ళ లోతు 1.6మి.మీ. (0.06అం.)లు లేదా అంతకన్నా తక్కువ మిగిలి ఉన్నట్లు, మరియు టైర్లు మార్చుకోవాలి.
3) అసాధారణ దుస్తులు, పగుళ్లు మరియు నష్టం కోసం తనిఖీ చేయండి. పగుళ్లు లేదా ఇతర నష్టం ఉన్న ఏదైనా టైర్లను మార్చాలి. ఏదైనా టైర్లు అసాధారణమైన దుస్తులను చూపిస్తే, వాటిని మీ అధీకృత మారుతి సుజుకి వాణిజ్య వర్క్‌షాప్ ద్వారా తనిఖీ చేయండి.

**జాగ్రత్త**

**ప్రక్కనున్న అడ్డంకులకు గుద్దుకోవటం మరియు రాళ్ళపైన నడపటం వలన టైర్లు దెబ్బతింటాయి మరియు ఇది వీల్ ఎలైన్మెంట్పై ప్రభావం చూపుతుంది. మీ అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ చేత క్రమమైన కాలవ్యవధుల్లో టైర్లను మరియు వీల్ ఎలైన్మెంట్ని తప్పనిసరిగా తనిఖీ చేయించుకోండి.**

4) చక్రం నట్లు వదులవటాన్ని పరిక్షించటం
5) టైర్లలో మేకులు, రాళ్ళు లేదా ఇతర వస్తువులు గుచ్చుకుని ఉన్నాయేమో పరిక్షించండి.


**హెచ్చరిక**

- **మీ వాహనానికి బిగించబడిన టైర్లు ఒకే రకానికి మరియు పరిమాణానికి చెందినవి. ఇది వాహనాన్ని సరిగ్గా నడపటానికి మరియు నియంత్రించటానికి చాలా ముఖ్యమైన విషయం. మీ వాహనం యొక్క నాలుగు చక్రాలకి భిన్న పరిమాణం లేదా రకానికి చెందిన టైర్లను కలిపి ఎప్పుడూ ఉపయోగించకండి. మీరు ఉపయోగించే టైర్ల పరిమాణం మరియు రకం మీ వాహనానికి ప్రామాణికమైనవి లేదా ఎంచుకోదగిన ఉపకరణాలుగా మారుతి సుజుకీ చేత అనుమతించబడినవై ఉండాలి.**
- **మీ వాహనానికి ఉన్న చక్రాలు లేదా టైర్లను, మార్కెట్లో దొరికేనిర్దష్టమైన చక్రాలు మరియు టైర్ల జోడీలతో మార్చటం వల్ల మీ వాహనాన్ని నడపటం మరియు నియంత్రించటంలో స్పష్టమైన మార్పులు ఏర్పడతాయి.**
- **కాబట్టి, మారుతి సుజుకీ చేత మీ వాహనానికి ప్రామాణికమైన లేదా ఎంచుకోదగిన ఉపకరణాలుగా అనుమతించబడిన చక్రాలు మరియు టైర్ల జోడీలనే ఉపయోగించాలి.**

**నోటీసు**

**అసలైన టైర్లను భిన్నమైన పరిమాణం గల టైర్లతో మార్చటం వల్ల స్పీడోమీటర్ లేదా ఓడోమీటర్ రీడింగులలో తేడాలు రావచ్చు. అసలైన టైర్లకు భిన్నమైన పరిమాణం గల టైర్లను కొనుగోలు చేసి మార్చటానికి ముందు మీ అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ దగ్గర సరిచూసుకోండి.**

### టైర్ల మార్పిడి




80JK7001

మీ టైర్లు అసమానంగా అరగకుండా ఉండటానికి మరియు వాటి జీవితకాలాన్ని పొడిగించటానికి, చిత్రంలో చూపినవిధంగా టైర్ల మార్పిడి చేయండి. టైర్లను ప్రతి 10,000 కి.మీ.లకి మార్పిడి చేయాలి. మార్పిడి చేసిన తర్వాత మీ వాహనపు టైర్ సమాచారం ఉన్న లేబుల్‌లో నిర్దేశించిన ప్రకారం, ముందు వెనుక టైర్ల వత్తిడిలను సరిచేయాలి.

### వీల్ బాలెన్సింగ్

నున్నని రోడ్డుపై కూడా వాహనం అసాధారణంగా కంపిస్తుంటే అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్లో వీల్ బాలెన్స్ చేయించండి.

### వీల్ ఎలైన్మెంట్


టైర్లు అసాధారణంగా అరిగిపోతున్నా లేదా ఒక వైపుకి లాగేస్తున్నా, అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్లో వీల్ ఎలైన్ చేయించండి.

### బ్యాటరీ

**⚠ హెచ్చరిక**

- **బ్యాటరీలు మండే స్వభావమున్న హైడ్రోజన్ వాయువును విడుదలచేస్తాయి. మంటలు లేదా నిప్పును బ్యాటరీనుంచి దూరంగా ఉంచండి లేకపోతే పేలుడు సంభవించవచ్చు. బ్యాటరీ సమీపంలో పనిచేస్తున్నప్పుడు పొగతాగకండి.**
- **బ్యాటరీని పరిక్షిస్తున్నప్పుడు లేదా దానిని సర్వీస్ చేస్తున్నప్పుడు, ఋణధృవపు కేబుల్ని ఊడదీయండి. లోహపు వస్తువులు బ్యాటరీ ధృవాలకు మరియు వాహనానికి ఒకేసారి తగిలి షార్టసర్క్యూట్ కాకుండా జాగ్రత్తగా ఉండండి.**
- **మీకు హానికలగకుండా లేదా మీ వాహనం లేదా బ్యాటరీ దెబ్బతినకుండా ఉండటానికి మీ వాహనాన్ని జంప్ స్టార్ట చేయటం అవసరమైతే ఈ కరదీపికలోని “అత్యవసర సర్వీసు” విభాగంలో ఇచ్చిన జంప్ స్టార్టింగ్ సూచనలను పాటించండి.**

ఉదాహరణ




54GM701

నిర్వాహణ అవసరం లేని బ్యాటరీ(మూతలేని రకం)కి మీరు నీరు పోయవలసిన అవసరం లేదు. నీటిని నింపే మూతలున్న సాంప్రదాయ బ్యాటరీలో, బ్యాటరీ ద్రావణం అన్ని వేళలా పైస్థాయి గీత (1) మరియు క్రింది స్థాయి గీత (2) ల మధ్యలో ఉండేలా చూడాలి. మీరు క్రమమైన కాలవ్యవధుల్లో బ్యాటరీ, బ్యాటరీ కేస్, బ్యాటరీ ధృవాలు, మరియు బ్యాటరీని పట్టిఉంటే బ్రాకెట్ దెబ్బతినలేదని మరియు తుప్పుపట్టలేదని పరిక్షించి నిర్ధారించుకోవాలి. తుప్పు పడితే గట్టి బ్రష్ మరియు ఆమోనియా కలిపిన నీరు లేదా వంటసోడా కలిపిన నీటితో తొలగించండి. తుప్పును తొలగించిన తర్వాత శుభ్రమైన నీటితో తొలవండి.

మీ వాహనం ఒక నెల లేదా అంతకన్నా ఎక్కువ కాలం నడపకుండా ఉంటే, బ్యాటరీ డిశ్చార్జి కాకుండా ఉండటానికి ఋణధృవపు కేబుల్ను ఊడదీయండి.

**⚠ హెచ్చరిక**

**దిగువ స్థాయి గీత (2) కన్నా తక్కువ బ్యాటరీ స్థాయి వద్ద బ్యాటరీని ఉపయోగిస్తే, ఇది బ్యాటరీ జీవిత కాలాన్ని తగ్గించగలదు, ఉష్ణమోచక వేడికి లేదా బ్యాటరీ నుండి వచ్చే హైడ్రోజన్ గ్యాస్ వలన పేలుడుకి కారణం కావచ్చు. దిగువ స్థాయి గీత (2) కన్నా తక్కువ బ్యాటరీ స్థాయి ఉన్న బ్యాటరీని ఉపయోగించవద్దు.**

**నోటీసు**

**బ్యాటరీ ద్రవము ఎగువ స్థాయి గీత (1) కన్నా అదనంగా ఉంటే, డ్రైవింగ్ సమయంలో కుదుపుల వలన ద్రవము కారిపోవచ్చు లేదా బ్యాటరీ ఛార్జింగ్ స్థితిని బట్టి కొన్ని సందర్భాలలో బయటకు చిమ్మవచ్చు. దీని వలన బ్యాటరీ దగ్గర ఉన్న భాగాలకు నష్టం కలుగవచ్చు. బ్యాటరీ ద్రవం తొణికితే, వెంటనే నీటితో శుభ్రం చేయాలి. ఎగువ స్థాయి గీత (1) కన్నా ఎక్కువగా బ్యాటరీ ద్రవాన్ని పోయరాదు.**

*గమనిక:*
*బ్యాటరీని ఉపయోగించినప్పుడు, బ్యాటరీ ద్రవము వినియోగించబడుతుంది. ఒక వేళ దాని స్థాయి ఎగువ స్థాయి (1) మరియు దిగువ స్థాయి (2) మధ్య కంటే తక్కువగా ఉంటే, అది ఎగువ స్థాయి (1) గీతను చేరే వరకూ డిస్టిల్ నీటిని కలపండి.*


**ఫ్యూజులు**
ఈ క్రింద వివరించిన విధంగా మీ వాహనం మూడు రకాల ఫ్యూజులను కలిగిఉంటుంది:

**ఫ్యూజబుల్ లింక్ వైర్ మరియు మెయిన్ ఫ్యూజ్**
మెయిన్ ఫ్యూజ్ బ్యాటరీనుండి నేరుగా కరెంట్ని తీసుకుంటుంది.


**ప్రైమరీ ఫ్యూజులు**
ఈ ఫ్యూజులు మెయిన్ ఫ్యూజుకు మరియు విడివిడిగా ఉండే ఫ్యూజులకు మధ్యలో ఉంటాయి, ఇవి ఎలక్ట్రికల్ లోడ్ గ్రూపులకోసం ఉన్నాయి.

**విడివిడిగా ఉండే ఫ్యూజులు**
ఈ ఫ్యూజులు విడివిడి ఎలక్ట్రికల్ సర్క్యూట్ల కొరకై ఉన్నాయి.

ఒక ఫ్యూజ్ని తీయటానికి, రిలే బాక్స్లో ఇవ్వబడిన ఫ్యూజ్ పుల్లర్ (1) ని ఉపయోగించండి.





77PM07012




77PH077

ఇంజన్ విభాగంలో ఫ్యూజులు





77PH076

| మెయిస్ ఫ్యూజు/ప్రైమరీ ఫ్యూజు/రిలె[ | | |
|---|---|---|
| క్ర.సం. | రేటింగ్ | ఫ్యూజు/రిలే |
| (1) | – | స్టార్టింగ్ మోటార్ రిలే (డీజిల్) |
| | | సి.ఎన్.జి. వాల్వ్ రిలే (రెండు ఇంధనాలతో పనిచేసేది) |
| (2) | – | రేడియేటర్ ఫ్యాన్ రిలే |
| (3) | – | గ్లో ప్లగ్ 2 రిలే (డీజిల్) |
| | | ఇంధనపు పంపు రిలే (రెండు ఇంధనాలతో పనిచేసేది) |
| (4) | – | ఇంధనపు పంపు రిలే (డీజిల్) |
| | | స్టార్టింగ్ మోటార్ రిలే (డీజిల్) |
| (5) | 20A | ఇంధనపు పంపు (డీజిల్) |
| | 7.5A | సి.ఎన్.జి. వాల్వు (రెండు ఇంధనాలతో పనిచేసేది) |
| (6) | 30A | ఫ్యూయల్ ఇంజెక్టర్ (డీజిల్) |
| | 15A | ఫ్యూయల్ ఇంజెక్టర్ (రెండు ఇంధనాలతో పనిచేసేది) |
| (7) | 30A | స్టార్టింగ్ మోటార్ |

| | | |
|---|---|---|
| (8) | 15A | హారన్/హజార్డ |
| (9) | 70A | ఆల్టర్నేటోర్ |
| (10) | 20A | గ్లోలప్లగ్ (డీజిల్) |
| (11) | 20A | గ్లో ప్లగ్ 2 (డీజిల్) |
| (12) | 40A | బ్యాటరీ |
| (13) | 40A | ఇగ్నిషన్ స్విచ్చి |
| (14) | 30A | రేడియేటర్ ఫ్యాన్ |
| (15) | – | గ్లో ప్లగ్ రిలే (డీజిల్) |
| | | ఫ్యూయల్ ఇంజెక్టర్ రిలే (రెండు ఇంధనాలతో పనిచేసేది) |
| (16) | – | బ్లాంక్ (డీజిల్) |
| (17) | – | బ్లాంక్ (డీజిల్) |
| (18) | – | ఫ్యూయల్ ఇంజెక్టర్ మెయిన్ రిలే (డీజిల్) |
| (19) | 15A | ఫ్యూయల్ ఇంజెక్టర్ 2 (డీజిల్) |
| (20) | 20A | ఇంజెక్టర్ డ్రైవర్ (డీజిల్) |
| (21) | 7.5A | సి.ఎన్.జి. |

మెయిన్ ఫ్యూజు, ప్రైమరి ఫ్యూజులు మరియు కొన్ని విడివిడిగా ఉండే ఫ్యూజులు ఇంజన్ విభాగంలో ఉంటాయి. మెయిన్ ఫ్యూజు కాలిపోతే, ఏ ఎలక్ట్రికల్ ఉపకరణమూ పనిచేయదు. ఒక ప్రైమరి ఫ్యూజు కాలిపోతే, దానికి సంబంధించిన లోడ్ గ్రూపులో ఏ ఉపకరణమూ పనిచేయదు. మెయిన్ ఫ్యూజు, ఒక ప్రైమరి ఫ్యూజు లేదా విడివిడిగా ఉండే ఫ్యూజుల్లో ఒక ఫ్యూజు మార్చవలసి వస్తే అసలైన మారుతి ఫ్యూజులనే వాడండి. ఒక ఫ్యూజును తొలగించాలంటే, రిలేబాక్స్ ఇచ్చిన ఫ్యూజ్ పుల్లర్ (1) ని ఉపయోగించండి. ప్రతి ఫ్యూజు యొక్క యాంపరేజ్ ఆ ఫ్యూజు బాక్స్ మూత లోపలివైపున ఇవ్వబడుతుంది.





60G111

**⚠ హెచ్చరిక**


**మెయిన్ ఫ్యూజ్ లేదా ఒక ప్రైమరి ఫ్యూజ్ కాలిపోతే, మీ వాహనాన్ని అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్లో తనిఖీ చేయించండి. ఎల్లప్పుడూ మారుతి సుజుకి అసలైన విడిభాగాలనే మార్చటానికి వాడండి. తాత్కాలికంగా మరమ్మత్తు చేయటానికైనా వైరులాంటి ప్రత్యామ్నాయాలను ఎప్పుడూ ఉపయోగించకండి, అలా చేస్తే తీవ్రమైన ఎలక్ట్రికల్ డామేజి / మంట రావచ్చు.**

*గమనిక:*
*ఫ్యూజ్ బాక్స్లో ఎల్లప్పుడూ అదనపు ఫ్యూజులు మరియు ఫ్యూజ్ పుల్లర్ ఉన్నాయని నిర్ధారించుకోండి.*

## డాష్బోర్డు క్రింద ఫ్యూజులు




77PH048





77PH049

| మెయిన్ ఫ్యూజు/ప్రైమరీ ఫ్యూజులు | | |
|---|---|---|
| (1) | 10A | హెడ్ లైటు (కుడి) |
| (2) | 10A | హెడ్ లైటు (ఎడమ) |
| (3) | 10A | వెనుక లైటు |
| (4) | 10A | సోటప లైటు |
| (5) | 15A | రేడియో/డోమ్ |
| (6) | 10A | ఎస్.టి. ఎస్.ఐ.జి. |
| (7) | 10A | మీటర్ |
| (8) | 10A | ఇగ్నిషన్ (డీజిల్) |
| | 15A | ఇగ్నిషన్ (రెండు ఇంధనాలతో పనిచేసేది) |
| (9) | 10A | బాక్ అప్ లైటు |
| (10) | 15A | వైపర్ |
| (11) | 15A | యాక్సెసరి |

ఫ్యూజ్ బాక్స్ డాష్బోర్డు క్రింద ఉంది.

ఉదాహరణ




65D046

**⚠ హెచ్చరిక**

ఎల్లప్పుడూ ఒక కాలిపోయిన ఫ్యూజుని అంతే యాంపరేజి ఉన్న ఫ్యూజుతోనే మార్చండి. ఒక కాలిపోయిన ఫ్యూజుకి ప్రత్యామ్నాయంగా అల్యూమినియం ఫాయిల్ లేదా వైరును ఉపయోగించకండి. మీరు ఫ్యూజుని మార్చినప్పుడు కొత్త ఫ్యూజు తక్కువ కాలంలోనే కాలిపోతే, మీ వాహనానికి పెద్ద ఎలక్ట్రికల్ సమస్య ఉన్నట్లు. వెంటనే మీ వాహనాన్ని మీ అధీకృత మారుతి సుజుకి కమర్షియల్ వర్క్షాప్లో తనిఖి చేయించండి.

**బల్బ్ మార్చటం**

**⚠ జాగ్రత**

- లైట్ బల్బులను ఆఫ్ చేయగానే పట్టుకుంటే వేళ్ళు కాలేంత వేడిగా ఉంటాయి. ఇది ప్రత్యేకించి హాలోజన్ హెడ్లైట్ బల్బు విషయంలో నిజం. బల్బు తగినంత చల్లబడిన తర్వాతే మార్చండి.
- హెడ్లైట్ బల్బు వత్తిడితో కూడిన హాలోజన్ వాయువుతో నిండి ఉంటాయి. వాటిని దేనితోనైనా కొట్టినా లేదా కిందపడేసినా అవి పేలి గాయాలు కావచ్చు. వాటితో జాగ్రత్తగా మసలుకోండి.

**నోటీసు**


మీ చేతికి ఉన్న నూనెవల్ల హాలోజన్ బల్బ్ ఆన్ చేయగానే అధికంగా వేడెక్కి పగిలిపోవచ్చు. క్రొత్త బల్బుని శుభ్రమైన బట్టతో పట్టుకోండి.

**నోటీసు**

తరచుగా బల్బును మార్చవలసి రావటం ఎలక్ట్రికల్ వ్యవస్థని తనిఖీ చేయవలసిన అవసరాన్ని సూచిస్తుంది. ఈ తనిఖీ మీ అధీకృత మారుతి సుజుకి కమర్షియల్ వర్క్షాప్లో చేయించండి.


*గమనిక:*
*వానలో నడిపేటప్పుడు లేదా నడిపిన తర్వాత లేదా కారును కడిగిన తర్వాత బయటివైపు లైట్ల (హెడ్లైటు, వెనుకవైపు కాంబినేషన్ లైటు మొదలైనవి) యొక్క అద్దాలపై పొగమంచు ఏర్పడవచ్చు. ఇది లైటు యొక్క లోపలివైపు మరియు బయటివైపుల ఉష్ణోగ్రతలలో తేడాలవల్ల ఏర్పడే సహజమైన విషయం. అద్దాలమీద తాత్కాలికంగా పొగమంచు ఏర్పడటం పనితీరులో లోపంకాదు మరియు వాహనాన్ని నడిపేటప్పుడు ఏలాంటి అసౌకర్యం కలిగించదు. వాతావరణం ఎండగా మారినప్పుడు లేదా హెడ్లైటు వేసి ఉంచినప్పుడు పొగమంచు పోతుంది. అయితే మీ హెడ్లైట్ లోపలకి నీరు చేరుతుంటే మీ మారుతీ సుజుకీ అధీకృత వర్క్‌షాప్ని సంప్రదించండి.*

**హెడ్లైట్లు**





77PH050

1) స్క్రూ (1) లను మరియు గాలి లోపలికి వెళ్ళే బాక్స్ (2) ని ఊడదీయండి.




77PH051

2) కప్లర్ (3) ని ఊడదీయండి. సీలింగ్ రబ్బర్ (4) ని తొలగించండి.





77PH052

3) పట్టిఉంచే స్ప్రింగ్ (5) ని ముందుకు నొక్కి కొక్కెంనుండి తీయండి. ఇప్పుడు బల్బ్ (6) ని తీయండి. కొత్త బల్బ్ని తీయటానికి ఉపయోగించిన పద్ధతినే వెనుకనుండి పాటిస్తూ బిగించండి.

**ముందు టర్న్ సిగ్నల్ లైట్**
**ముందు పొజిషన్ లైట్**


బల్బ్ను మార్చటానికి ప్రత్యేకమైన పద్ధతులు అవసరమైనందున మీ వాహనాన్ని, మీ మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్కి తీసుకెళ్ళాలని సిఫారసు చేస్తున్నాము.

**వెనుకవైపు కాంబినేషన్ లైట్**





77PH055

1) స్క్రూ (1) లను తీసి, కవర్ (2) ని తొలగించండి.




77PH056





76MH0A123

(6) తొలగించటం
(7) బిగించటం


2) టర్న్ సిగ్నల్ లైట్ (3), వెనుక/బ్రేక్ లైట్ (4) లేదా వెనక్కి వెళ్ళేటప్పుడు వెలిగే లైట్ (5) యొక్క బల్బ్‌ను తీయటానికి, ఆ బల్బ్‌ను లోపలికి నెట్టి అపసవ్యదిశలో తిప్పండి. కొత్త బల్బును బిగించటానికి లోపలికి నెట్టి సవ్యదిశలో తిప్పండి.

**లైసెన్స్ ప్లేట్ లైట్**




77PH066

1) స్క్రూ (1) లను తీసి, కవర్ (2) ని తొలగించండి.





77PH063

(4) తొలగించటం
(5) బిగించటం

2) లైసెన్స్ ప్లేట్ లైట్ (3) ను తొలగించటానికి మరియు బిగించటానికి బల్బ్‌ను తేలికగా బయటకు లాగండి మరియు లోపలికి నెట్టండి.


**లోపలి లైటు**

ఫ్లాట్ బ్లేడ్ స్క్రూడ్రైవర్ని మెత్తని బట్టతో చుట్టి చూపిన విధంగా లెన్స్‌ను తొలగించండి. బిగించటానికి మామూలుగా లోపలికి నొక్కండి.




77PH057

## వైపర్ బ్లేడ్లు




82DY06


82DY06

వైపర్ బ్లేడ్‌లు పెళుసుగా మారినా లేదా దెబ్బతిన్నా, లేదా తుడిచేటప్పుడు గీతలు పడుతున్నా, వాటిని మార్చండి.
కొత్త వైపర్ బ్లేడ్‌లు బిగించటానికి, ఈ క్రింది పద్ధతులు పాటించాలి.

| నోటీసు |
| --- |
| **కిటికీ మీద గీతలు పడకుండా లేదా పగలకుండా ఉండాలంటే, వైపర్ బ్లేడ్ని మార్చేటప్పుడు వైపర్ ఆర్మ్ కిటికీకి తగలకుండా ఉండేలాచూడండి.** |

*గమనిక:*
*కొన్ని వైపర్ బ్లేడ్లు వాహనపు నిర్దేశాలననుసరించి ఇక్కడ వివరించబడిన వాటికి భిన్నంగా ఉండవచ్చు. అలా ఉంటే సరైన మార్చే పద్ధతి కోసం మీ అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ని సంప్రదించండి.*


### విండ్‌షీల్డ్ వైపర్‌లకోసం:





70G119

1) వైపర్ ఆర్మ్ని విండ్షీల్డ్నుంచి దూరంగా ఉంచండి.

*గమనిక:*
*ముందు వైపర్ ఆర్మ్లు రెండింటినీ పైకి లేపేటప్పుడు ముందుగా డ్రైవరు వైపు వైపర్ ఆర్మ్ని లేపండి. వైపర్ ఆర్మ్‌ని తిరిగి ఉంచేటప్పుడు ముందుగా ప్రయాణీకునివైపు వైపర్ ఆర్మ్ని దించండి. లేకపోతే వైపర్ ఆర్మ్లు ఒకదానిమీదికొకటి రావచ్చు*





54G130


2) లాక్ (1) ని వైపర్ ఆర్మ్ (2) వైపుకి నొక్కి ఆర్మ్ నుండి వైపర్ ఫ్రేంని తొలగించండి.
3) వైపర్ బ్లేడ్ లాక్ యొక్క చివర లాక్ తీసి చూపించిన విధంగా బ్లేడ్ని బయటికి తీయండి.

**తొలగించటం**





60A260

**బిగించటం**




54G132


(1) లాక్ వేయబడిన చివర





68PH00754

(3) రిటెయినర్

4) కొత్త బ్లేడ్ రెండు లోహపు రిటెయినర్లు లేకుండా వస్తే, పాత బ్లేడ్నుండి వాటిని తీసి కొత్తదానికి వేయండి.




60MH071




60MH072


(A) పైన
(B) క్రింద

*గమనిక:*
*మీరు లోహపు రిటెయినర్లను (3) బిగించేటప్పుడు, వాటి దిశ పై చిత్రంలో చూపిన విధంగా ఉండేలా చూసుకోండి.*

5) లాక్ వేయబడిన చివరను వైపర్ ఆర్మ్ వైపు ఉంచి, తొలగించటానికి ఉపయోగించిన పద్ధతిని వెనుకనుంచి పాటిస్తూ కొత్త బ్లేడ్ను బిగించండి.
బ్లేడ్ అన్ని హుక్లచేత సరిగా పట్టుకోబడిందని నిర్ధారించుకోండి. బ్లేడ్ చివరను దాని ప్రదేశంలో ఉంచి లాక్ చేయండి.

6) వైపర్ ఫ్రేంని ఆర్మ్‌కి తిరిగి బిగించండి, లాక్ లీవర్ సురక్షితంగా ఆర్మ్‌లోకి వెళ్ళిందని నిర్ధారించుకోండి.

## విండ్‌షీల్డ్‌ని శుభ్రర చేసే ద్రావణం (ఉంటే)




77PM07027

టాంక్లో శుభ్రం చేయటానికి ఉపయోగించే ద్రావణం ఉందో లేదో చూసుకోండి. అవసరమైతే తిరిగి నింపండి. విండ్‌షీల్డ్‌ని శుభ్రం చేయటానికి మంచి నాణ్యత కలిగిన ద్రావణాన్ని ఉపయోగించండి, అవసరమైతే నీటితో పలచన చేయండి.

**⚠ హెచ్చరిక**

**విండ్‌షీల్డ్ శుభ్రంచేసేద్రావణాన్నుంచే రిజర్వాయర్లో రేడియేటర్ యాంటీఫ్రీజ్ని ఉపయోగించకండి. అది విండ్‌షీల్డ్పైన స్ప్రేచేసినప్పుడు కనబడటాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది, ఇంతే కాకుండా మీ వాహనపు పెయింట్ని కూడా పాడు చేయవచ్చు.**

*నోటీసు*

**శుభ్రంచేయటానికి ఉపయోగించే మోటార్ని, టాంక్లో ద్రావణం లేనప్పుడు వాడితే అది పాడైపోవచ్చు.**

# అత్యవసర సర్వీసు


టైరు మార్చటానికి పనిముట్టు ........ 8-1

జాక్ని ఉపయోగించటానికి సూచనలు ........ 8-2

చక్రాలను మార్చటం ........ 8-5

జంప్ స్టార్టింగ్ సూచనలు ........ 8-5

లాక్కొళ్ళటం ........ 8-7

స్టార్టర్ పనిచేయకపోతే ........ 8-7

ఇంజన్ ఇంధనంతో నిండిపోతే ........ 8-8


ఇంజన్ అధికంగా వేడెక్కితే ........ 8-8

గుద్దటం వల్ల బాడీ అడుగుభాగంలో సమస్య ........ 8-9

హెచ్చరిక త్రిభుజం ........ 8-9

మంటలనార్పేది (ఉంటే) ........ 8-10

## టైరు మార్చటానికి పనిముట్లు





77PH202

(1) జాక్
(2) వీల్ బ్రేస్
(3) జాక్ హాండిల్
(4) స్పానర్

టైరు మార్చటానికి పనిముట్లు డ్రైవర్ సీటు వెనకాల అమర్చబడ్డాయి.
జాక్ని బయటికి తీయటానికి, దాని షాఫ్ట్ని అపసవ్యదిశలో తిప్పి, జాక్ని ఉంచిన భద్రపరిచే స్థలం నుండి బయటికి తీయండి. జాక్ని తిమర్చటానికి, దానిని భద్రపరిచే స్థలంలో ఉంచి, జాక్ ఆ ప్రదేశంలో సురక్షితంగా నిలబడే వరకు షాఫ్ట్ని సవ్యదిశలో తిప్పండి.

అదనపు టైరు బెడ్ క్రింద అమర్చబడి ఉంటుంది.
అదనపు టైరును తీయటానికి:




77PH099

1) అదనపు టైరు హోల్డరు కొక్కెం నట్టును (1) వదులుచేయండి.
2) అదనపు టైరు హోల్డరును కొక్కెంనుండి తీసి మెల్లిగా క్రిందకి దించండి.
3) అదనపు టైరు మధ్యలో ఉన్న స్క్రూని తొలగించి, టైరును తొలగించండి.


**⚠ హెచ్చరిక**

**టైరు మార్చే పనిముట్లను ఉపయోగించిన తర్వాత వాటిని సురక్షితంగా తిరిగి అమర్చామని నిర్ధారించుకోండి లేకపోతే అవి ప్రమాదం జరిగినప్పుడు గాయాలకి కారణమవుతాయి.**

**⚠ ÆGJLJIŠ**

**జాక్ని చక్రాలు మార్చటానికి మాత్రమే ఉపయోగించాలి. జాక్ని ఉపయోగించటానికి ముందు ఈ విభాగంలో ఇవ్వబడిన జాక్ని ఉపయోగించటానికై ఇచ్చిన సూచనలను చదవటం ముఖ్యం.**

## జాక్ని ఉపయోగించటానికి సూచనలు





77PH054

1) వాహనాన్ని చదునుగా ఉన్న గట్టి నేలపై ఉంచండి.
2) పార్కింగ్ బ్రేక్ని గట్టిగా వేసి, గేర్ని "R" (రివర్స్) లోకి మార్చండి

**⚠ హెచ్చరిక**


- **వాహనాన్ని జాక్తో పైకి లేపుతున్నప్పుడు గేర్ "R" (రివర్స్)లోకి మార్చినట్టు నిర్ధారించుకోండి.**
- **గేర్ని "N" (న్యూట్రల్)లో ఉంచి ఎప్పుడూకూడా వాహనాన్ని జాక్తో పైకి లేపకండి. అలా చేస్తే స్థిరంగా లేని జాక్ వల్ల ప్రమాదం జరగవచ్చు.**

3) మీ వాహనం ట్రాఫిక్కి దగ్గరగా ఉంటే ప్రమాద హెచ్చరిక ఫ్లాషర్ ఆన్ చేయండి.
4) పైకి లేపుతున్న చక్రానికి అవతల మూల ఉన్న చక్రం ముందు వెనుక భాగాలకి అడ్డం పెట్టండి.
5) జాక్ జారిపోయే సందర్భంలో, అదనంగా ఉన్న చక్రాన్ని పైకి లేపుతున్న చక్రం దగ్గర చిత్రంలో చూపినట్లు పెట్టండి.




77PH802


ఉదాహరణ



54G253

## ముందువైపు జాక్ ఉపయోగించే ప్రదేశం


ఉదాహరణ



77PH084


## వెనుకవైపు జాక్ ఉపయోగించే ప్రదేశం

ఉదాహరణ



77PH106

ఉదాహరణ



77PS052

6) జాక్ని నిలువుగా ఉంచి జాక్ హెడ్కి ఉండే గాడి వాహనం అడుగున వాహనం పైకి లేపటానికై ఉండే కడ్డీచుట్టూ పట్టి ఉండేంతవరకు జాక్ హాండిల్ని సవ్యంగా తిప్పండి. చిత్రాలను చూడండి.
7) టైరు నేలపైనుండి పైకి లేచే వరకు జాక్ని నిదానంగా, మెల్లగా పైకి లేపండి. వాహనాన్ని అవసరమైన దానికన్నా పైకి లేపకండి.


**⚠ హెచ్చరిక**

- **చక్రాలను మార్చటానికి జాక్ను చదునుగా ఉన్న గట్టి నేలపై మాత్రమే ఉపయోగించండి.**
- **వాహనాన్ని ఎప్పుడూ కూడా వాలుగా ఉన్న తలంలో జాక్ని వాడి పైకి లేపకండి.**
- **మార్చవలసిన చక్రానికి దగ్గరగా ఉన్న జాక్ని ఉపయోగించే ప్రదేశంలో (చిత్రంలో చూపించబడింది) తప్ప ఇతర ప్రాంతాలలో జాక్ని ఉంచి ఎప్పుడూ కూడా వాహనాన్ని పైకి లేపకండి.**
- **వాహనం జాక్ ఆధారంగా ఉన్నప్పుడు, వాహనం క్రిందకి వెళ్ళకండి.**
- **వాహనం జాక్ ఆధారంగా ఉన్నప్పుడు, ఇంజన్ను పనిచేయించకండి మరియు ప్రయాణీకులను వాహనంలో ఉండనీయకండి.**

**వాహనాన్ని గారేజ్ జాక్తో పైకిలేపటం**


- గారేజ్ జాక్ని క్రింది చూపిన ఏదో ఒక ప్రదేశంలో ఉపయోగించండి.
- పైకి లేపిన వాహనానికి క్రింద చూపిన ప్రదేశాలలో జాక్ స్టాండ్ (వాణిజ్యపరంగా లభ్యమవుతాయి)ల ఆధారంపై ఉంచండి.

**గారేజ్ జాక్ కోసం ముందువైపు జాక్ ఉపయోగించే ప్రదేశం (1)**





77PH060

**గారేజ్ జాక్ కోసం వెనుకవైపు జాక్ ఉపయోగించే ప్రదేశం (2)**




77PH101

**జాక్ స్టాండ్ (3) లేదా టూకాలమ్ లిఫ్ట్ ఉపయోగించే ప్రదేశం**




77PS055 (2)

**నోటీసు**


- **గారేజ్ జాక్ని బయటికి పంపే గొట్టం దగ్గర ఉపయోగించకండి.**
- **జాక్ స్టాండ్ లేదా టూ కాలమ్ లిఫ్ట్ని వెనుక ఉపయోగించే ప్రదేశంలో ఉపయోగించేటప్పుడు, పార్కింగ్ కేబుల్ లేదా ఇంధనపు టాంకు ఫ్లాంజ్ వంటి దగ్గరలో ఉన్న భాగాలు తగలకుండా జాగ్రత్తపడండి.**

*గమనిక:*
*మరిన్ని వివరాల కోసం, దయచేసి ఒక అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ని సంప్రదించండి.*

## చక్రాలను మార్చటం

చక్రాన్ని మార్చటానికి ఈ క్రింది పద్ధతిని పాటించాలి:

1) వాహనంలో ఉన్న ప్రయాణికులందరిని మరియు సరుకు మొత్తం దించేయండి.
2) వాహనం నుండి జాక్, పనిముట్లు మరియు అదనపు చక్రం బయటకు తీయండి.
3) చక్రం నట్లను వదులుచేయండి. కానీ తీయకండి.
4) వాహనాన్ని పైకి లేపండి.
5) చక్రం నట్లను తీసి చక్రాన్ని తీయండి.
6) కొత్త చక్రాన్ని బిగించే ముందు, చక్రం మరియు హబ్ పైన దుమ్ము లేదా బురద ఉంటే శుభ్రమైన బట్టతో తుడవండి. హబ్ని జాగ్రత్తగా తుడవండి, అది వాహనం నడవటం వల్ల వేడెక్కి ఉండవచ్చు.
7) కొత్త చక్రాన్ని బిగించండి. నట్ల యొక్క కొనదేలి ఉండే చివర చక్రం వైపుకు ఉంచి బిగించండి. చక్రం హబ్పైన సురక్షితంగా కూర్చునేదాకా ప్రతి నట్టును చేత్తో నిదానంగా బిగించండి.




54G116

**చక్రం నట్లు బిగించటానికి టార్క్
100 Nm (10.2 kgf-m, 73.8 lbf-ft)**

8) జాక్ని దింపి నట్లను చిత్రంలో చూపించిన విధంగా రెంచిని ఉపయోగించి క్రిస్క్రాస్ పద్ధతిలో పూర్తిగా బిగించండి.

**⚠ హెచ్చరిక**

**చక్రాలని మార్చిన తర్వాత వీలైనంత త్వరగా అసలైన చక్రాల నట్లని ఉపయోగించి నిర్దేశించిన టార్క్ మేరకు బిగించండి. సరైనవి కాని చక్రాల నట్లు లేదా తగినవిధంగా బిగించని చక్రాల నట్లు వదులయి లేదా ఊడిపడిపోయి ప్రమాదానికి కారణం కావచ్చు. మీ దగ్గర టార్క్ రెంచి లేకపోతే అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ చేత చక్రాల నట్ల టార్క్ని పరీక్షచేయించండి.**

## జంప్ స్టార్టింగ్ సూచనలు

**⚠ హెచ్చరిక**


- బ్యాటరీ గడ్డకట్టుకుపోయినట్లు కనిపిస్తే మీ వాహనాన్ని జంప్ స్టార్ట్ చేయించటానికి ప్రయత్నించవద్దు. జంప్ స్టార్టకి ప్రయత్నిస్తే ఈ స్థితిలో ఉన్న బ్యాటరీలు పేలటం లేదా పగుళ్ళివ్వటం జరుగవచ్చు.
- జంప్ లీడ్లను అనుసంధానం చేస్తున్నప్పుడు, మీ చేతులు మరియు జంప్ లీడ్లు పుల్లీలు, బెల్టులు లేదా ఫ్యాన్లకు దూరంగా ఉన్నాయని నిర్ధారించుకోండి.
- బ్యాటరీలు మండే స్వభావమున్న హైడ్రోజన్ వాయువును విడుదల చేస్తాయి. బ్యాటరీనుండి మంటలు లేదా నిప్పును దూరంగా ఉంచండి లేకపోతే పేలుడు సంభవించవచ్చు. బ్యాటరీకి సమీపంలో పనిచేస్తున్నప్పుడు పొగతాగకండి.
- మీరు వాడే బూస్టర్ బ్యాటరీ వేరే వాహనంలో బిగించబడి ఉన్నట్లయితే, ఆ రెండు వాహనాలు ఒకదానికొకటి తాకుతూ లేవని నిర్ధారించుకోండి.
- తెలిసిన కారణం ఏమీ లేకుండా బ్యాటరీ తరచు డిశ్చార్జి అవుతుంటే, మీ వాహనాన్ని అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ చేతనిఖీ చేయించండి.
- మీకు హాని లేదా మీ వాహనానికి లేదా బ్యాటరీకి నష్టం కలుగకుండా ఉండటానికి, క్రింద ఇవ్వబడిన జంప్ స్టార్టింగ్ సూచనలను జాగ్రత్తగా వరుస క్రమంలో పాటించండి.
  మీకు ఏదైనా సందేహం వస్తే, నైపుణ్యంగల రోడ్ సర్వీస్కి ఫోన్ చేయండి.

**నోటీసు**

మీ వాహనాన్ని నెట్టడం లేదా లాగడం ద్వారా స్టార్ట్ చేయకండి. ఇలా స్టార్ట్ చేయటం వల్ల కాటలిటిక్ కన్వర్టర్కి శాశ్వత నష్టం కలుగవచ్చు. బలహీనంగా ఉన్న లేదా పూర్తిగా పనిచేయని బ్యాటరీతో ఉన్న ఒక వాహనాన్ని స్టార్ట్ చేయటానికి జంప్ లీడ్లను ఉపయోగించండి.

**మీ వాహనాన్ని జంప్ స్టార్ట్ చేసేటప్పుడు ఈ క్రింది పద్ధతిని పాటించండి:**

1) మీ వాహనాన్ని జంప్ స్టార్ట్ చేసేందుకు 12 వోల్టుల బ్యాటరీని మాత్రమే ఉపయోగించండి. మంచి 12 వోల్టుల బ్యాటరీని మీ వాహనానికి దగ్గరగా ఉంచండి, అలా ఉంచటం వల్ల జంప్ లీడ్లు రెండు బ్యాటరీలకు అందుతాయి. వేరే వాహనంలో బిగించి ఉన్న బ్యాటరీని ఉపయోగించేటప్పుడు రెండు వాహనాలు తాకుతూ ఉండనీయకండి. రెండు వాహనాల పార్కింగ్ బ్రేకులను పూర్తిగా వేయండి.
2) సురక్షతా కారణాల దృష్ట్యా అవసరమైనవి తప్ప వాహనం యొక్క ఇతర ఉపకరణాలన్నింటిని ఆఫ్ చేయండి (ఉదాహరణకి, హెడ్లైట్లు లేదా ప్రమాదాన్ని సూచించే లైట్లు).



77PS056

3) జంప్ లీడ్ అనుసంధానాలు క్రింది విధంగా చేయండి:

   1. మొదటి జంప్ లీడ్ యొక్క ఒక చివరని అయిపోయిన బ్యాటరీ (1) ధన (+) ధృవానికికలపండి.
   2. రెండవ చివరని బూస్టర్ బ్యాటరీ (2) ధన (+) ధృవానికి కలపండి.

3. రెండవ జంప్ లీడ్ యొక్క ఒక చివరని బూస్టర్ బ్యాటరీ (2) ఋణ (–) ధృవానికి కలపండి.
4. చివరి అనుసంధానాన్ని పెయింట్ వేయని బరువైన లోహపు భాగానికి కలపండి (అంటే ఉన్న వాహనపు తలుపు గొళ్ళెం (3)) అయిపోయిన బ్యాటరీ (1).

**⚠ హెచ్చరిక**

**జంప్ లీడ్స్ ఎప్పుడూ కూడా డిశ్చార్జి అయిన బ్యాటరీ ఋణ (–) ధృవానికి నేరుగా కలపకండి, అది పేలుడుకి దారితీయవచ్చు.**

4) మీరు ఉపయోగించే బూస్టర్ బ్యాటరీ మరొక వాహనానికి బిగించబడి ఉంటే, ఆ వాహనపు ఇంజన్ను స్టార్ట్ చేయండి. ఇంజన్ను ఒక మాదిరి వేగంతో నడపండి.
5) అయిపోయిన బ్యాటరీ ఉన్న వాహనం యొక్క ఇంజన్ను స్టార్ట్ చేయండి.
6) జంప్ లీడ్లను అనుసంధానించిన క్రమానికి ఖచ్చితంగా వ్యతిరేక క్రమంలో తొలగించండి.

## లాక్కెళ్ళటం

మీ వాహనాన్ని లాక్కెళ్ళవలసిన అవసరం వస్తే, ఆ సర్వీస్ అందించే వారిని సంప్రదించండి. మీ డీలర్ మీకు లాక్కెళ్ళటానికి సూచనలను వివరంగా అందించవచ్చు.

*నోటీసు*

**లాక్కెళ్ళేటప్పుడు మీ వాహనం దెబ్బతినకుండా ఉండటానికై, తగిన పరికరాలు మరియు సరియైన లాక్కెళ్ళే పద్ధతులను ఉపయోగించాలి.**

### 2-వీల్ డ్రైవ్ (2డబ్ల్యు.డి.) సాధారణంగా గేర్లు మార్చడం

సాధారణంగా గేర్లు మార్చే వాహనాలను ఈక్రింది పద్ధతుల్లో దేనినైనా ఉపయోగించి లాక్కెళ్ళవచ్చు.

1) ముందునుంచి, ముందు చక్రాలు పైకి లేపి, వెనక చక్రాలు నేలమీద ఉంచి లాక్కెళ్ళటం. లాక్కెళ్ళటానికి ముందు గేరు న్యూట్రల్ చేయబడిందని మరియు పార్కింగ్ బ్రేక్ రిలీజ్ చేయబడిందని నిర్ధారించుకోండి.
2) వెనకనుంచి, వెనక చక్రాలు పైకిలేపి, ముందు చక్రాలు నేలమీద ఉంచి, స్టీరింగ్ మరియు డ్రైవ్ ట్రెయిన్ పనిచేసే స్థితిలో ఉంచి లాక్కెళ్ళటం. లాక్కెళ్ళటానికి ముందు, స్టీరింగ్వీల్ తాళం తీయబడిందని (ఇగ్నిషన్ తాళంచెవి "ACC" స్థితిలో ఉండాలి), మరియు స్టీరింగ్ వీల్ లాక్కెళ్ళటానికి ఉద్దేశించిన క్లాంపింగ్ పరికరంతో సురక్షితం చేయబడిందని నిర్ధారించుకోండి.

*నోటీసు*

**లాక్కెళ్ళేటప్పుడు ముందు చక్రాలనుంచి వచ్చే తాకిడులను తట్టుకోగలిగినంత బలంగా స్టీరింగ్ కాలమ్ ఉండదు. లాక్కెళ్ళటానికి ముందు ఎల్లప్పుడూ స్టీరింగ్ వీల్ తాళం తీయండి.**

## స్టార్టర్ పనిచేయకపోతే

1) బ్యాటరీ స్థితిని తెలుసుకోవటానికి హెడ్లైట్లని ఆన్ చేసి ఇగ్నిషన్ స్విచ్చిని "START" స్థితిలోకి తిప్పటానికి ప్రయత్నించండి. హెడ్లైట్ల కాంతి బాగా తక్కువగా ఉన్నా లేదా వెలగకపోయినా బ్యాటరీ పూర్తిగా అయిపోయిందని లేదా బ్యాటరీ ధృవాలు సరిగా అనుసంధానం చేయబడిలేదని అర్థం. అవసరాన్ని బట్టి బ్యాటరీని రీఛార్జి చేయండి లేదా బ్యాటరీ ధృవాల అనుసంధానాన్ని సరిచేయండి.
2) హెడ్లైట్లు కాంతివంతంగానే ఉంటే, ఫ్యూజ్లను పరీక్షించండి. స్టార్టర్ విఫలమవటానికి కారణం సరిగా తెలియకపోతే, పెద్ద ఎలక్ట్రికల్ సమస్య ఏర్పడిఉండవచ్చు. మీ అధీకృత మారుతి సుజుకి కమర్షియల్ వర్క్షాప్ చేత తనిఖీ చేయించండి.

## ఇంజన్ ఇంధనంతో నిండిపోతే

ఇంజన్ ఇంధనంతో నిండిపోతే, స్టార్ట్ అవటం కష్టం కావచ్చు. ఇలా జరిగితే, యాక్సిలరేటర్ పెడల్ని అడుగుభాగం దాకా నొక్కి ఉంచి, అప్పుడు ఇంజన్ని క్రాంకింగ్ ద్వారా స్టార్ట్ చేయటానికి ప్రయత్నించండి.

- స్టార్టర్ మోటార్ని 30 సెకన్లకి మించి పనిచేయించకండి.

## ఇంజన్ అధికంగా వేడెక్కితే

తీవ్రమైన డ్రైవింగ్ పరిస్థితుల్లో ఇంజన్ తాత్కాలికంగా వేడెక్కవచ్చు. డ్రైవింగ్ చేసేటప్పుడు ఇంజన్ కూలెంట్ ఉష్ణోగ్రత పెరిగిందని హెచ్చరించే లైట్ వెలిగితే:


1) వాహనాన్ని సురక్షితమైన ప్రదేశానికి తీసుకెళ్ళి పార్క్ చేయండి.
2) ఇంజన్ కూలెంట్ ఉష్ణోగ్రత పెరిగిందని హెచ్చరించే లైట్ ఆరిపోయేవరకు, కొద్ది నిమిషాలపాటు ఇంజన్ని సాధారణ ఐడల్ స్పీడ్లో ఇంజన్ను పనిచేయనివ్వండి.

> ⚠ హెచ్చరిక
>
> **మీరు ఆవిరి పోవటాన్ని చూసినా లేదా విన్నా, వాహనాన్ని సురక్షితమైన ప్రదేశంలో ఆపి వెంటనే ఇంజన్ను ఆపి చల్లబడనివ్వండి. ఆవిరి ఉండగా ఇంజన్ విభాగాన్ని తెరవకండి. ఆవిరి కనబడటం లేదా వినబడటం ఆగిపోయిన తర్వాత కూలెంట్ ఇకా మరుగుతూనే ఉందేమో చూడటానికి ఇంజన్ విభాగాన్ని తెరవండి. ఇంకా అలాగే ఉంటే మీరు బయలుదేరటానికి ముందే మరగటం ఆగిపోయేదాకా ఆగిపిచి ఉండి, బయలుదేరండి.**

ఇంజన్ కూలెంట్ ఉష్ణోగ్రత పెరిగిందని హెచ్చరించే లైట్ ఆరిపోకపోతే:

1) ఇంజన్ను ఆపి వాటర్పంప్ బెల్ట్ మరియు పుల్లీలు దెబ్బతినలేదని లేదా జారిపోలేదని పరిక్షించండి. ఏవైనా అసాధారణ తేడాలు కనబడితే సరిచేయండి.
2) రిజర్వాయర్లో కూలెంట్ స్థాయిని పరిక్షించండి. అది "తక్కువ" గీత కన్నా కిందకి ఉంటే, రేడియేటర్, వాటర్పంప్, మరియు రేడియేటర్, హీటర్ పైపుల దగ్గర లీకులు ఉన్నాయోమో చూడండి. మీరు ఏవైనా లీకులు గుర్తిస్తే అవి ఇంజన్ వేడెక్కటానికి కారణం కావచ్చు కావున ఆ సమస్యలు సరిచేసేదాకా ఇంజన్ను పనిచేయించకండి.
3) మీకు లీకు కనబడకపోతే, కూలెంట్ని జాగ్రత్తగా రిజర్వాయర్లోకి, అవసరమైతే రేడియేటర్లోకి పోయండి. ("తనిఖీ మరియు నిర్వహణ" విభాగంలోని "ఇంజన్ కూలెంట్"ని పరిశీలించండి.)

*గమనిక:*
*మీ వాహనం ఇంజన్ వేడెక్కి, ఏంచేయాలో మీకు తెలియకపోతే, మీ అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ని సంప్రదించండి.*




65D350d


> ⚠ **హెచ్చరిక**
>
> - **నీటి ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు, రేడియేటర్ మూత (లేదా డీసిల్ ఇంజిన్కైతే డిగాసింగ్ టాంక్ మూత) తీయటం ప్రమాదకరం, ఎందుకంటే వేడిగా ఉన్న ద్రవం మరియు ఆవిరి వత్తిడి వల్ల ఒక్కసారిగా బయటికి వచ్చే అవకాశం ఉంది. కూలెంట్ ఉష్ణోగ్రత తగ్గిన తర్వాత మాత్రమే మూత తీయండి.**
> - **గాయాలవకుండా ఉండటానికై, చేతులు, పనిముట్లు మరియు దుస్తులు ఇంజన్ఫ్యాన్కి దూరంగా ఉంచాలి. ఈ ఎలక్ట్రిక్ ఫ్యాన్లు హెచ్చరిక లేకుండా అనియంత్రితంగా ఆన్ అవచ్చు.**

## గుద్దటం వల్ల బాడీ అడుగుభాగంలో సమస్య

మీ వాహనం అడుగు భాగాన్ని గుద్దితే, అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్షాప్ని తనిఖీ చేయమని అడగండి. లేకపోతే స్టీరింగ్, సస్పెన్షన్, డ్రైవ్లైన్,, మరియు బ్రేక్ మొదలైనవాటికి – జరిగిన నష్టం మీరు సురక్షితంగా నడపటాన్ని అడ్డుకుంటాయి.

## హెచ్చరిక త్రిభుజం


ఉదాహరణ




MHO-07-001


వాహనం చెడిపోవటం లేదా అత్యవసర పరిస్థితుల్లో ఆపినప్పుడు, మీ వాహనం ట్రాఫిక్కి ప్రమాదం అయ్యే అవకాశమున్నప్పుడు, మీ వాహనంతోపాటు అందచేసిన హెచ్చరిక త్రిభుజాన్ని రోడ్డుదైపన వాహనం వెనకాల ఎలాంటి అడ్డంకులు లేనిచోట దగరగా వచ్చే ట్రాఫిక్ని హెచ్చరించటానికి, దాదాపుగా 50 - 100 మీ. దూరంలో ఉంచండి. ఆ త్రిభుజం యొక్క మెరిసేవైపు వచ్చే ట్రాఫిక్కి ఎదురుగా ఉండాలి. దయచేసి హెచ్చరిక త్రిభుజాన్ని ఉంచటానికి ముందు ప్రమాద హెచ్చరిక లైట్లను ఆన్చేయండి.

ఉదాహరణ





MHO-07-014-1

- హెచ్చరిక త్రిభుజాన్ని కవర్లోనుండి బాణంగుర్తు 1 ద్వారా సూచించిన ప్రకారం జాగ్రత్తగా బయటికి తీయండి.
- రిఫ్లెక్టర్ యొక్క రెండు ఆర్మ్‌ను బాణం ద్వారా సూచించిన విధంగా తెరచి, కుడి ఆర్మ్ ఇచ్చిన కీలప ద్వారా ఒకదానికొకటి కలిపండి. బాణం గుర్తు 6 ద్వారా సూచించినట్లు అడుగు స్టాండ్ని అపసవ్యదిశలో తిప్పి తెరవండి. వాహనానికి వెనుకవైపున సమతలంలో ఈ హెచ్చరిక త్రిభుజాన్ని ఉంచండి.
- ఈ బయటికి తీసే ప్రక్రియని వెనకనుంచి చేసి కవర్లో ఉంచండి.





MHO-07-014

## మంటలనార్పేది (ఉంటే)




77PM08009


మంటలానార్పేది సీట్ల వెనకాల (డ్రైవర్ సీటు మరియు ప్రయాణికుని సీట్లు మధ్యలో) అమర్చబడి ఉంటుంది.




77PM08003

(1)మంటలనార్పేదాని సిలెండరు
(2)సీలు
(3)సేఫ్టీ పిన్
(4)లీవర్
(5) నాజిల్


## మంటలనార్పేదానిని తీయటం మరియు తిరిగి బిగించటం




77PM08004

మంటలార్పేదాని లీవర్ (1)ని కొద్దిగా పైకి లేపి, దానిని క్లాంప్(2) నుండి బయటికి తీయటానికి చిత్రంలో చూపిన విధంగా అదేదిశలో పైకి లాగండి.

## మంటలార్పేదానిని తిరిగి బిగించటానికి





77PM08005

మంటలార్పేదాని బాడీ (1)ని క్లాంప్ (3)లో ఉంచి నాజిల్ (2)ని జాగ్రత్తగా క్లాంప్పైన క్రిందివైపుగా ఉంచండి.


*గమనిక:*
*మంటలార్పేదాని నాజిల్ క్లాంప్పైన సరిగా ఉండేలా సరిచూసుకోండి.*

## ఉపయోగించే విధానం




77PM08006

1) మంటలార్పేదానిని (1) నిట్టనిలువుగా పట్టుకోండి.
2) సేఫ్టీ పిన్ (3) ని తిప్పటం ద్వారా సీల్ (2)ని తీయండి.




77PM08007

3) సేఫ్టీ పిన్ (3)ని లాగండి
4) లివర్ (4)ని నొక్కి, నాజిల్ (5)నుండి వచ్చే జెట్ని అటూ ఇటూ వేగంగా ఊపుతూ మంటయొక్క దగ్గర అంచువైపు ఉంచండి.





77PM08008

5) మంటదూరపు అంచువరకూ ఆగిపోయేదాకా దూసుకుంటూ వెళ్ళండి.

*గమనిక:*
*మంటలనార్పేది వాహనంలో బయటి మూలాల వల్ల ఏర్పడే చిన్న మంటలనార్పటానికి మాత్రమే ఉద్దేశించబడింది.*

## చేయదగినవి మరియు చేయదగనివి




77PM08001

**చేయదగినవి**

1) పీడనపు గేజ్ని క్రమమైన కాలవ్యవధుల్లో పరీక్షించండి. అత్యధిక ఛార్జింగ్ పీడనం 15 కి.గ్రా బలం/చ.సెం.మీ (గ్రీన్జోన్ (2) లో).
2) పీడనం తగ్గితే, సూచిక ముల్లు (1) రెడ్ జోన్ (3) లోకి మారుతుంది. వెంటనే మంటలనార్పేదానిపై ఇచ్చిన సమాచారం ఆధారంగా దాని తయారీదారుని సంప్రదించండి.
3) మంటలనార్పేదానిని తయారీదారు సర్వీసు సెంటర్లో మాత్రమే సర్వీసు చేయించాలి. దగ్గరలో ఉన్న సర్వీసు సెంటర్ని తెలుసుకోవటానికి మంటలార్పేదానిపైన ఇవ్వబడిన సమాచారాన్ని పరిశీలించండి.
4) మంటలనార్పేది ఎల్లప్పుడూ వాహనంలో దానికై నిర్దేశించిన స్థలంలోనే ఉంచబడిందని నిర్ధారించుకోండి.
5) మంటలనార్పేదానిని ఉపయోగించిన తర్వాత వెంటనే తిరిగి నింపండి.

**చేయదగనివి**

1) మంటలనార్పేదానిని శుభ్రం చేయటానికి నీటిని ఉపయోగించకండి. (దుమ్మును తొలగించటానికి శుభ్రమైన బట్టని ఉపయోగించండి).
2) ఉపయోగించిన లేదా డిశ్చార్జి అయిన మంటలనార్పేదానిపై ఆధారపడకండి.

*గమనిక:*

- *ఉపయోగించిన తర్వాత ప్రతిసారీ తిరిగి నింపటం అవసరం.*
- *మంటలనార్పేదానిని ఉపయోగించకపోయినా ప్రతి 3 సంవత్సరాలకొకసారి తిరిగి నింపటం అవసరం.*

# స్వరూపాన్ని సంరక్షించటం

తుప్పు పట్టకుండా నిరోధించటం ..................................................... 9-1
వాహనాన్ని శుభ్రంచేయటం ............................................................ 9-2

9

# తుప్పు పట్టకుండా నిరోధించటం

మీ వాహనానికి తుప్పు పట్టకుండా జాగ్రత్త తీసుకోవటం చాలా ముఖ్యం. ఈ క్రింద ఇవ్వబడిన సూచనలు మీ వాహనానికి తుప్పు పట్టకుండా నిర్వహించటం ఎలాగో తెలుపుతాయి. దయచేసి ఈ సూచనలను జాగ్రత్తగా చదివి పాటించండి.

# తుప్పు పట్టటం గురించి ముఖ్యమైన సమాచారం

**సామాన్యంగా తుప్పు పట్టటానికి కారణాలు**

1) రోడ్డుపైన ఉండే లవణాలు, మురికి, తేమ, లేదా రసాయనాలు వాహనం అడుగుభాగాన లేదా ఫ్రేం పైన మనం తుడవటానికి కష్టమైన ప్రదేశాలలో పేరుకుపోతాయి.
2) చిన్న ప్రమాదాలు లేదా రాళ్ళు లేదా కంకర వంటివాటి ఫలితంగా రాసుకుపోవటం పూత పూయబడిన లేదా రంగు వేయబడిన లోహపు తలాలపై సొట్టలు పడటం, గీతలు పడటం మరియు ఏదైనా అరిగిపోవటం వంటివి.

**తుప్పు ఎక్కువయేటట్లు చేసే వాతావరణ పరిస్థితులు**

1) రోడుపైన లవణాలు, దుమ్మును నియంత్రించే రసాయనాలు, సముద్రపు గాలి లేదా పారిశ్రామిక కాలుష్యం మొదలైనవి లోహం తుప్పు పట్టటాన్ని ఎక్కువచేస్తాయి.
2) ప్రత్యేకించి ఉష్ణోగ్రత అవధి ఘనీభవన స్థానానికన్నా కొద్దిగా మాత్రమే ఎక్కువగా ఉన్నప్పుడు ఎక్కువగా ఉండే ఆర్ధత తుప్పు పట్టే రేటుని పెంచుతుంది.
3) వాహనం యొక్క కొన్ని నిర్దిష్టమైన ప్రాంతాలలో ఎక్కువ కాలం పేరుకుపోయిన తేమ, మిగిలిన వాహనపు భాగాలన్నీ పొడిగా ఉన్నప్పటికీ తుప్పు పెరగటానికి కారణమవుతుంది.
4) తొందరగా ఆరిపోవటానికై సరిగ్గా గాలి ప్రసరించే సౌకర్యంలేని భాగాలలో అధిక ఉష్ణోగ్రతలు తుప్పు పట్టేరేటు పెరగటానికి కారణమవుతాయి.

ఈ సమాచారం మీ వాహనాన్ని (ప్రత్యేకించి అడుగుభాగం) వీలైనంత మేరకు శుభ్రంగా మరియు పొడిగా ఉంచుకోవలసిన అవసరాన్ని సూచిస్తోంది. దీనితోపాటు పెయింట్ లేదా రక్షణనిచ్చే పూత దెబ్బతింటే వీలైనంత త్వరగా మరమ్మతు చేయించుకోవటం కూడా ముఖ్యం.

**తుప్పును నిరోధించటంలో సహాయం ఎలా**

**మీ వాహనాన్ని తరచుగా కడగండి**

మీ వాహనం పై మెరుపు పోకుండా ఉండటానికి మరియు తుప్పు పట్టకుండా ఉండటానికి దానిని తరచుగా కడుగుతూ శుభ్రంగా ఉంచటమే ఉత్తమమైన మార్గం.
మీ వాహనాన్ని చలికాలంలో ఒకసారి మరియు చలికాలం పూర్తయిన వెంటనే మరొకసారి కడగాలి. మీ వాహనాన్ని, ప్రత్యేకించి అడుగుభాగాన్ని వీలైనంత శుభ్రంగా పొడిగా ఉంచండి.
మీరు తరచుగా లవణాలతో నిండి ఉన్న రోడ్లపై నడుపుతుంటే, మీ వాహనాన్ని చలికాలంలో కనీసం నెలకి ఒకసారి కడగండి. మీరు సముద్రానికి దగ్గరగా నివసిస్తుంటే సంవత్సరం పొడుగునా కనీసం నెలకి ఒకసారి మీ వాహనాన్ని కడగండి.

కడగటానికి సూచనలకై, ‘‘వాహనాన్ని శుభ్రంచేయటం’’ విభాగాన్ని పరిశీలించండి.

**పేరుకుపోయిన అన్య పదార్థాల తొలగింపు**

లవణాలు, రసాయనాలు, రోడ్ ఆయిల్ లేదా తారు, చెట్ల స్రావాలు, పక్షి రెట్టలు మరియు పారిశ్రామిక వ్యర్థాలు వంటి అన్య పదార్థాలు మీ

వాహనం యొక్క పెయింట్ వేయబడిన ఉపరితలాలపై అలాగే ఉంచితే మీ వాహనం యొక్క పై మెరుపుకు నష్టాన్ని కలిగిస్తాయి.ఈ రకంగా పేరుకుపోయిన వాటిని వీలైనంత త్వరగా తొలగించాలి. ఈవిధంగా పేరుకుపోయిన వాటిని కడగటం కష్టంగా ఉంటే, అదనపు క్లీనర్ అవసరం కావచ్చు. మీరు వాడే క్లీనర్ ఏదైనా పెయింట్ వేయబడిన ఉపరితలాలకు హాని కలిగించనిదై మీ అవసరాలకు ఉద్దేశించబడినదై ఉండాలి. ఇలాంటి ప్రత్యేకమైన క్లీనర్లని ఉపయోగించేటప్పుడు తయారీదారుని సూచనలను పాటించండి.

**పై మెరుపుకు హాని జరిగితే మరమ్మతు**

మీ వాహనంలోని పెయింట్ వేయబడిన భాగాలకు హాని జరిగిందేమో జాగ్రత్తగా పరిశీలించండి. పెయింట్లో సొట్టలు లేదా గీతలు ఏవైనా కనబడితే తుప్పు ప్రారంభమవకుండా నిరోధించటానికి వెంటనే వాటికి పెయింట్ చేయండి. సొట్టలు లేదా గీతలు పైపూతదాటి లోహం దాకా వెళితే, నైపుణ్యం గల వారిచే బాగుచేయించండి.

**ప్రయాణీకులు మరియు సరుకు విభాగాలను పరిశుభ్రంగా ఉంచండి**

ఫ్లోర్మాట్ల క్రింద తేమ, మురికి లేదా బురదలు పేరుకుపోయి తుప్పు పట్టటానికి కారణం కావచ్చు. అప్పుడప్పుడూ ఈ మాట్ల క్రింద పరిక్షించి, ఆ ప్రాంతం శుభ్రంగా మరియు పొడిగా ఉందని నిర్ధారించుకోండి. వాహనాన్ని ఆఫ్రోడ్లో లేదా తడి వాతావరణంలో ఉపయోగిస్తుంటే మరింత తరచుగా పరిక్షించటం అవసరం. రసాయనాలు, ఎరువులు, క్లీనర్లు, లవణాలు మొదలైన నిర్దిష్టమైన సరుకు సహజంగానే ఎక్కువగా తుప్పుకు సహకరిస్తాయి. ఈ ఉత్పత్తులను సీలు వేయబడిన కంటెయినర్లలోనే రవాణాచేయాలి. కారటం లేదా లీక్ ఏర్పడితే, ఆ ప్రాంతాన్ని వెంటనే శుభ్రంగా మరియు పొడిగా చేయాలి.

**మీ వాహనాన్ని పొడిగా, బాగా గాలి ప్రసరిస్తున్న ప్రాంతంలో భద్రపరచాలి**

మీ వాహనాన్ని చిత్తడిగా ఉన్న, గాలి ప్రసారం సరిగాలేని ప్రాంతంలో ఉంచకండి. మీరు మీ వాహనాన్ని తరచుగా గారేజిలోనే కడుగుతున్నా లేదా మీ వాహనం తడిగా ఉన్నప్పుడే గారేజిలో పెడుతున్నా మీ గారేజిలో ఆర్ద్రత ఎక్కువగా ఉంటుంది. గారేజిలో ఎక్కువగా తేమ ఉండటం తుప్పు ఎక్కవవటానికి కారణం కావచ్చు. గారేజి వేడిగా ఉన్నప్పటికీ గాలి ప్రసారం సరిగా లేకపోతే తడిగా ఉన్న వాహనానికి తుప్పు పట్టవచ్చు.

> **⚠ [illegible]**
>
> **కాటలిటిక్ కన్వర్టర్, వాయువులను విడుదల చేసే గొట్టాలు మొదలైన వాయువులను విడుదల చేసే వ్యవస్థ భాగాలపైన లేదా చుట్టుపక్కల క్రిందివైపు వేసే అదనపు పూత లేదా తుప్పు రాకుండా వేసే పూతలను పూయకండి. క్రిందివైపు వేసే పూత ఎక్కువగా వేడెక్కితే మంటలు మొదలవ్వచ్చు.**

## వేహికల్ క్లీనింగ్

ఉదాహరణ



77PM09001

**⚠ వార్నింగ్**

**వాహనం యొక్క లోపలి మరియు బాహ్య భాగాలను శుభ్రం చేసేటప్పుడు మండే స్వభావం కలిగిన లాక్వెర్ థిన్నర్లు,పెట్రోల్, బెంజీన్ లేదా బ్లీచ్లు వంటి క్లీనింగ్ మెటీరియల్స్ లేదా బలమైన గృహ డిటర్జెంట్లను ఎన్నడూ ఉపయోగించవద్దు. మెటీరియల్స్ వ్యక్తిగత గాయం లేదా వాహనానికి నష్టాన్ని కలిగించవచ్చు.**

## లోపల భాగాన్ని శుభ్రం చేయడం

### వినైల్ అప్హోలెస్ట్రీ ( ఫ్రంట్ ప్యాసింజర్ సీటు మినహా)

వెచ్చటి నీటిలో సబ్బు లేదా మృదువైన డిటర్జెంట్ కలిపి ఒక ద్రావణం తయారు చేయండి. స్పాంజ్ లేదా మృదువైన బట్టను ఉపయోగించి వినైల్కు ద్రావణాన్ని అప్లై చేయండి మరియు మురికి వదులు కావడానికి కొన్ని నిమిషాలపాటు నాననివ్వండి.

మురికిని మరియు సబ్బు ద్రావణాన్ని తొలగించడానికి ఉపరితలాన్ని శుభ్రమైన మరియు పొడి బట్టను ఉపయోగించి రుద్దండి. ఒకవేళ ఉపరితలంపై ఇంకా ఏదైనా మట్టి ఉన్నట్లయితే, ఈ ప్రక్రియను పునరావృతం చేయండి.

### ఫ్యాబ్రిక్ అప్హోలెస్ట్రీ ( ఫ్రంట్ ప్యాసింజర్ సీటు మినహా)

వాక్యూం క్లీనర్ ఉపయోగించి వదులుగా ఉండే మురికిని తొలగించండి.

మృదువైన సబ్బు ద్రావణం ఉపయోగించి, పరిశుభ్రమైన తడి బట్ట ఉపయోగించి మరకలు పడ్డ ప్రాంతాలను రుద్దండి. సబ్బును తొలగించడానికి, నీటిలో ముంచిన బట్టను ఉపయోగించి ఆ ప్రాంతాలను రుద్దండి. మరక తొలగించేంత వరకు దీనిని పునరావృతం చేయండి లేదా కఠినమైన మరకల కొరకు కమర్షియల్ ఫ్యాబ్రిక్ క్లీనర్ని ఉపయోగించండి. ఒకవేళ మీరు ఫ్యాబ్రిక్ క్లీనర్ ఉపయోగిస్తున్నట్లయితే, తయారీదారుడి సూచనలు మరియు ముందస్తు జాగ్రత్తలను పాటించండి.

### ఫ్యాబ్రిక్ అప్హోలెస్ట్రీ / వినైల్ ( ఫ్రంట్ ప్యాసింజర్ సీటు కొరకు)

క్లీనింగ్ చేయడానికి లిక్విడ్ని ఉపయోగించవద్దు ఎందుకంటే ఇది ఫ్యాబ్రిక్లోనికి చొచ్చుకొని వెళ్లి, సీటు సెన్సార్కు నష్టాన్ని కలిగిస్తుంది.

**⚠ వార్నింగ్**

- **ఫ్రంట్ ప్యాసింజర్ సీటు మీద లిక్విడ్ లేదా పాక్షిక ఘన పదార్థాలు ఒలికిపోకుండా చూడండి. ఒకవేళ మీరు ఫ్రంట్ ప్యాసింజర్ సీటు మీద పోసినట్లయితే మృదువైన బట్టతో దానిని తుడిచి ఎండబెట్టండి. లిక్విడ్ సెన్సార్ని తాకడం వల్ల సీటు బెల్ట్ రిమైండర్ సెన్సార్ పనిచేయకపోవడానికి దారితీయవచ్చు.**
- **పదునైనా లేదా భారీ వస్తువులను ప్యాసింజర్ సీటుపై ఉంచవద్దు, ఇది సీటు దూదిగుండా చొచ్చుకుపోయి సెన్సార్కు నష్టాన్ని కలిగించవచ్చు.**

**సీటు బెల్టు**

మృదువైనసబ్బు మరియు నీటిలో సీటు బెల్టను శుభ్రం చేయండి. బెల్టపై బ్లీచ్ లేదా డైలను ఉపయగోంచవదవ్దు. అవి బెల్ట్లో ఉండే ఫ్యాబ్రిక్ని బలహీనం చేస్తాయి

**వినైల్ ఫ్లోర్ మ్యాట్లు**

వినైల్ నుంచి సాధారణ మురికిని నీరు లేదా ఒక మృదువైన సబ్బు ద్వారా తొలగించవచ్చు. మురికి వదులు చేయడానికి సాయపడేందుకు ఒక బ్రష్ని ఉపయోగించండి. మురికి వదులు చేసిన తరువాత, మ్యాట్ని నీటితో బాగా శుభ్రం చేయండి మరియు దానిని నీడిలో ఎండబెట్టండి

**కార్పెట్లు**

మురికి మరియు మట్టిని వీలైనంత వరకు వాక్యూమ్ క్లీనర్తో తొలగించండి. తేలికపాటి సబ్బు ద్రావణంలో తడిపిన బట్టనుపయోగించి మరకలు పడిన ప్రాంతాలను రుద్దండి. సబ్బును తొలగించటానికి నీటితో తడిపిన బట్టనుపయోగించి మరల ఆ ప్రాంతాలను రుద్దండి. మొండి మరకలకు మరకపోయేవరకు దీనినే మరల మరల చేయండి లేదా మార్కెట్లో దొరికే కార్పెట్ క్లీనర్ని వాడండి. మీరు కార్పెట్ క్లీనర్ని వాడుతున్నట్లైతే తయారీదారు సూచనలు మరియు జాగ్రత్తలను పాటించండి.

**ఇన్స్ట్రుమెంట్ పానెల్ మరియు కన్సోల్**

పైనున్న మురికిని వాక్యూమ్ క్లీనర్తో తొలగించండి. బాగా పిండిన తడిబట్టతో సున్నితంగా తుడుస్తూ మురికిని పోగొట్టండి. మురికి పోయేవరకు ఇలాగే మరల మరల చేయండి.

| నోటీసు |
|---|
| **స్విచ్చిలవంటి ఎలక్ట్రికల్ ఉత్పత్తులను తుడవటానికి సిలికాన్ కలిగిఉన్న రసాయన ఉత్పత్తులను ఉపయోగించకండి. ఇవి ఆ భాగాలకు హాని కలిగిస్తాయి.** |

**బయటిభాగాన్ని శుభ్రంచేయటం**

| నోటీసు |
|---|
| **మీ వాహనాన్ని శుభ్రంగా మరియు మురికి లేకుండా ఉంచటం ముఖ్యం. మీ వాహనాన్ని శుభ్రంగా ఉంచటంలో విఫలమైతే రంగు వెలిసిపోవటం లేదా వాహనంలోని వివిధ భాగాలు తుప్పుపట్టడం జరగవచ్చు.** |

**కడగటం**

ఉదాహరణ



82DY09

**⚠ [illegible]**

- **మీ వాహనాన్ని ఇంజన్ పనిచేస్తుండగా కడగటం లేదా వాక్స్ చేయటానికి ఎప్పుడూ ప్రయత్నించకండి.**
- **వాహనం అడుగుభాగం మరియు ఫెండర్ వంటి పదునైన అంచులు గల భాగాలున్న చోట శుభ్రంచేసేటప్పుడు మీ చేతులు మరియు ముంజేతులు కోసుకోకుండా ఉండటానికై చేతి తొడుగులు మరియు పొడుగుచేతుల చొక్కా వేసుకోండి.**
- **వాహనాన్ని కడిగిన తర్వాత, నడపటానికి ముందు బ్రేక్లు సామర్థ్యం మేరకు పనిచేస్తున్నాయని నిర్ధారించుకోవటానికి జాగ్రత్తగా పరీక్షించండి.**

వాహనాన్ని కడిగేటప్పుడు దానిమీద ఎండ నేరుగా పడకుండా నిలిపి ఉంచండి మరియు ఈ క్రింది సూచనలను పాటించండి:

1) వాహనపు అడుగుభాగాన్ని మరియు చక్రాలు బిగించే ప్రాంతాలను, అక్కడ ఉన్న బురద మరియు చెత్తని తొలిగిచేందుకు వత్తిడి ఎక్కువగా ఉన్న నీటితో కడగండి. నీళ్ళతో బాగా కడగండి.

| నోటీసు |
|---|
| **వాహనాన్ని కడిగేటప్పుడు:**<br>• **పోలిస్టిక్ భాగాలకి 80°C (176°F) కన్నా ఎక్కువ వేడిగా ఉన్న ఆవిరి లేదా వేడినీరు తగలకుండా చూడండి.**<br>• **ఇంజన్ భాగాలు దెబ్బతినకుండా ఉండటానికి, ఇంజన్ విభాగంలోకి నీటిని వత్తిడితో ఉపయోగించకండి.** |

2) మురికిని వదులు చేయటానికి బాడీని నీటితో కడగండి. బాడీ బయటివైపు మురికి మరియు బురద పోవటానికి ఎక్కువ నీటిని పోస్తూ కడగండి. మీరు మృదువైన స్పాంజి లేదా బ్రష్ని ఉపయోగించవచ్చు. పెయింట్ లేదా పోలిస్టిక్పైన గీతలు పడటానికి కారణమయ్యే గట్టి పదార్థాలను ఉపయోగించకండి. హెడ్లైట్ కవర్లు లేదా లెన్సులు చాలా సందర్భాలలో పోలిస్టిక్తో తయారవుతాయని గుర్తుంచుకోండి.

| నోటీసు |
|---|
| **పెయింట్ లేదా పోలిస్టిక్ ఉపరితలాలకి హాని కలగకుండా ఉండటానికి, తగినంత నీరు లేకుండా మురికి రుద్దకండి. పైన ఇచ్చిన ప్రక్రియని పాటించండి.** |

3) బయటిప్రాంతం మొత్తాన్ని స్పాంజి లేదా మెత్తని బట్టనుపయోగించి తేలికపాటి డిటర్జెంట్ లేదా కార్లు కడిగే సబ్బుతో కడగండి. ఆ స్పాంజి లేదా బట్టను తరచుగా సబ్బు ద్రావణంలో ముంచండి.

| నోటీసు |
|---|
| **మార్కెట్లో దొరికే కార్లు కడిగే ఉత్పత్తిని వాడుతున్నప్పుడు, తయారీదారు నిర్దేశించిన జాగ్రత్తలను పరిశీలించండి. ఎప్పుడూకూడా ఇంట్లో వాడే బలమైన డిటర్జెంట్లు లేదా సబ్బులను వాడకండి.** |


4) మురికి ఒకసారి పూర్తిగా పోయిన తర్వాత, ధారగా నీటిని పోస్తూ డిటర్జెంట్ని కడిగేయండి.

5) డిటర్జెంట్ని కడిగిన తర్వాత వాహనం బాడీ మొత్తాన్ని తడి ఛమోయిస్ లేదా బట్టతో తుడిచి నీడలో ఆరనివ్వండి.

6) పెయింట్ వేసిన భాగాలు దెబ్బతిన్నాయేమో జాగ్రత్తగా పరీక్షించండి. ఎక్కడైనా దెబ్బతింటే ఆ ప్రాంతానికి క్రింద పేర్కొన్న పద్ధతిలో టచప్ చేయండి:
   1. దెబ్బతిన్న అన్ని ప్రదేశాలను శుభ్రంచేసి ఆరనివ్వండి.
   2. పెయింట్ని బాగా కలిపి, చిన్న బ్రష్నుపయోగించి దెబ్బతిన్న ప్రాంతాలకు తేలికగా టచప్ చేయండి.
   3. పెయింట్ని పూర్తిగా ఆరనివ్వండి.

| నోటీసు |
|---|
| **మీరో ఆటోమాటిక్ కార్ వాష్ని వాడితే, స్పాయిలర్వంటి మీ వాహనం యొక్క బాడీ భాగాలు దెబ్బతినకుండా చూసుకోండి. మీకేదైనా సందేహముంటే సలహాలకోసం కార్ వాష్ నిర్వహకుడిని కలవండి.** |

## వాక్సింగ్




77PM09002

వాహనాన్ని కడిగిన తర్వాత, పెయింట్ని మరింత కాపాడాటానికి, అందంగా కనబడేటట్లు చేయటానికి వాక్సింగ్ మరియు పాలిషింగ్ సిఫారసు చేయబడ్డాయి.


- మంచి నాణ్యత గల వాక్సు మరియు పాలిష్లను మాత్రమే వాడండి.
- వాక్సు మరియు పాలిష్లు వాడుతున్నప్పుడు, తయారీదార్లు నిర్దేశించిన జాగ్రత్తలను పాటించండి.

# సాధారణ సమాచారం

వాహనపు గుర్తింపు ....................................................................10-1
ఫాస్ ట్యాగ్ (ఉంటే) ....................................................................10-1
సి.ఎన్.జి. కిట్ నెంబరు గుర్తింపు (ఉంటే) ....................................10-2
అధిక భద్రత రిజిస్ట్రేషన్ ప్లేట్ (HSRP) (యోగ్యత ఉంటే)................10-3

## వాహనపు గుర్తింపు


### ఛాసిస్ క్రమ సంఖ్య ఉదాహరణ




77PH059

ఛాసిస్ మరియు/లేదా ఇంజన్ క్రమ సంఖ్యలు వాహనాన్ని రిజిస్టర్ చేయటానికి వాడతారు. మీ డీలర్ మీకు ప్రత్యేకమైన సర్వీస్ని కేటాయించటానికి లేదా సూచించటానికి కూడా అవి సహాయపడతాయి. మీరు మీ అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ని కలిసే సందర్భం వచ్చినప్పుడల్లా, మీ వాహనాన్ని గుర్తించటానికి ఈ సంఖ్యని గుర్తుంచుకోండి. మీకు ఈ సంఖ్యని చదవటం కష్టైమెతే మీరు దాన్ని గుర్తింపు ప్లేట్ మీద కూడా చూడవచ్చు

## ఇంజన్ క్రమ సంఖ్య





54G082

చిత్రంలో చూపించిన విధంగా ఇంజన్ క్రమ సంఖ్యను సిలెండర్ బ్లాక్పైన స్టాంప్ వేస్తారు.

## ఫాస్ ట్యాగ్ (ఉంటే)


రోడ్డు రవాణా మరియు రహదారులు మంత్రిత్వశాఖ ప్రకారం, ఫాస్ ట్యాగ్ (1), ఎలక్టానిక్ టోల్ వసూలు లేదా భారత ప్రభుత్వం నిర్వచించిన ఏవైనా ఇతర ఉద్దేశాలకోసం తప్పనిసరి.

ఫాస్ ట్యాగ్ టాగ్కి ఏదైనా చెరుపు జరిగినా లేదా ముందు అద్దం మార్చవలసి వచ్చినా, దయచేసి మీ దగ్గరలో ఉన్న అధీకృత మారుతి సుజుకీ కమర్షియల్ వర్క్‌షాప్ని సంప్రదించండి




66MM01001


### వాహనం లోపలినుండి చూసినప్పుడు




64MM01002

*గమనిక :*
*ఈ బొమ్మ కేవలం సమాచారం తెలియచేయటానికి మాత్రమే. వాహనానికి అమర్చిన అసలైన పరికరం లోపలి నిర్మాణం వేరుగా ఉండవచ్చు.*

### వాహనం బయటివైపునుండి చూసినప్పుడు





64MM01003

*గమనిక*
*ఈ బొమ్మ కేవలం సమాచారం తెలియచేయటానికి మాత్రమే. వాహనానికి అమర్చిన అసలైన పరికరం లోపలి నిర్మాణం వేరుగా ఉండవచ్చు.*

*గమనిక:*
- *విండ్‌స్క్రీన్ నుండి టాగ్ని తీయటానికి చేసే ఎలాంటి ప్రయత్నమైనా టాగ్ని శాశ్వతంగా చెరుపు చేస్తుంది.*
- *విండ్‌స్క్రీన్ పైన టాగ్ను ఉంచిన చోట శుభ్రం చేయటానికి రసాయనిక క్లీనర్లను ఉపయోగిస్తే టాగ్*
- *దెబ్బతినవచ్చు టాగ్ పైన ఏవైనా పదునైన వస్తువులను ఉపయోగిస్తే టాగ్ దెబ్బతినవచ్చు.*

## సి.ఎన్.జి. కిట్ నెంబరు గుర్తింపు (ఉంటే)




77PM10002

సి.ఎన్.జి. సిలెండర్ గుర్తింపు సంఖ్య మరియు సి.ఎన్.జి. కిట్ బిగించిన తేది చూపించిన విధంగా సామానుంచే భాగం కుడివైపున ఉటుంది..


## అధిక భద్రత రిజిస్ట్రేషన్ ప్లేట్ (HSRP) (అనువర్తింపతగినది ఐతే)

రహదారి రవాణా మరియు హైవేల మినిస్ట్రీ ప్రకారము, ప్రతి కొత్త వాహనము HSRPని కలిగి ఉండాలి.

HSRP ఇవి కలిగి ఉంటుంది;

- నంబరు ప్లేట్ ప్రాంతంలో ఒకటి చొప్పున 2 స్నాప్ లాక్స్ తో అమర్చే ముందరి మరియు వెనుక HSRP.
- ముందరి విండ్ షీల్డ్ పై మూడవ లైసెన్స్ ప్లేట్.


### మూడవ లైసెన్స్ ప్లేట్




64MM01005

(1) మూడవ లైసెన్స్ ప్లేట్

### మూడవ లైసెన్స్ ప్లేట్ - వాహనము బయట నుండి కనబడే విధంగా





64MM01008

(a) HSRP జారీ అధికారి పేరు
(b) వాహన రిజిస్ట్రేషన్ సంఖ్య
(c) యూనిక్ లేజర్ సంఖ్య - ముందరి ప్లేట్
(d) యూనిక్ లేజర్ సంఖ్య - వెనుక ప్లేట్
(e) 1వ రిజిస్ట్రేషన్ యొక్క తేదీ (DD-MM-YYYY) రూపంలో

*గమనిక:*
*చూపబడిన చిత్రము సూచించుటకు మాత్రమే. వాహనానికి పెట్టబడిన అసలైన లేబిల్ అంతర్గత నిర్మాణము భిన్నంగా ఉండవచ్చు*

*గమనిక:*
- *విండ్షీల్డ్ న్ నుండి మూడవ లైసెన్సు తొలగించాలని ప్రయత్నిస్తే అది లేబుల్కు శాశ్వత నష్టాన్ని కలిగించవచ్చు..*
- *లేబుల్పై ఏదైనా పదునైన వస్తువులను ఉపయోగించటం వలన దానికి నష్టం కలగవచ్చు.*
- *మూడవ లైసెన్స్ ప్లేట్ మార్పిడి సందర్భంలో, అనుమతించబడిన అధికారిని దయచేసి కలవాలి.*
- *మూడవ లైసెన్స్ ప్లేట్ యొక్క ఏదైనా భర్తీ జరిగితే, దయచేసి ఆమోదించబడిన అధికారాన్ని సంప్రదించవచ్చు.*

### మూడవ లైసెన్స్ ప్లేటు - వాహనం లోపల నుండి కనపడేలా




64MM01009

## నిర్దేశాలు

గమనిక:
*నిర్దేశాలు ముందుగా తెలియచేయకుండానే మారతాయి.*

పెట్రోల్: పెట్రోల్ ఇంజన్ మోడల్

బై-ఇంధనం: బై-ఇంధనం (పెట్రోల్ + సిఎన్‌జి) ఇంజిన్ మోడల్
డీజిల్: డీజిల్ ఇంజన్ మోడల్

| **అంశం: కొలతలు** | **ప్రమాణం: మి.మీ.** | |
|---|---|---|
| మొత్తం పొడవు | | 3800 |
| మొత్తం వెడల్పు | | 1562 |
| మొత్తం ఎత్తు | | 1883 |
| ల్ బేస్ | | 2110 |
| ట్రాక్ | ముందు | 1345 |
| | వెనుక | 1330 |

| **అంశం: ద్రవ్యరాశి (బరువు)** | **ప్రమాణం: కి.గ్రా.** | |
|---|---|---|
| కర్బ్ ద్రవ్యరాశి (బరువు) | పెట్రోల్ | 860 |
| | రెండు ఇంధనాలతో పనిచేసేది | 975 |
| | డీజిల్ | 860 |
| మొత్త వాహనం ద్రవ్యరాశి (బరువు) రేటింగ్ | | 1600 |
| అనుమతించబడిన గరిష్ట యాక్సిల్ బరువు | ముందు | 900 |
| | వెనుక | 1020 |

| **అంశం: ఇంజన్** | డీజిల్ | పెట్రోల్ మరియు రెండు ఇంధనాలతో పనిచేసేద¶ |
|---|---|---|
| రకం | E08A (DOHC) | G12B (DOHC) |
| సిలెండర్ల సంఖ్య | 2 | 4 |
| బోర్ | 77.0 మి.మీ. | 71 మి.మీ. |
| స్ట్రోక | 85.1 మి.మీ. | 75.5 మి.మీ. |
| పిస్టన్ డిస్ప్లేసమెంట్ | 793 ఘు.సెం.మీ. | 1196 సెం.మీ.$^3$ |
| కంప్రెషన్ నిష్పత్తి | 15.1 ± 0.4 : 1 | 9.9 : 1 |

| **అంశం: ఎలక్ట్రికలÞ** | | |
|---|---|---|
| స్పార్క్ ప్లగ్ | పెట్రోల్ | BOSCH-FR6DC |
| | రెండు ఇంధనాలతో పనిచేసేది | |
| బ్యాటరీ | | 12V 38B20R |
| ఫ్యూజులు | | “తనిఖీ మరియు నిర్వహణ” విభాగాన్ని చూడండి. |

| అంశం: లైట్లు | | వాటేజ్ | బల్బ్ నెం. |
|---|---|---|---|
| హెడ్లైట్ | | 12V 60/55W | H4 |
| పొజిషన్ లైట్ | | 12V 5W | W5W |
| టర్న్ సిగ్నల్ లైట్ | ముందు | 12V 21W | PY21W |
| | వెనుక | 12V 21W | P21W |
| బ్రేక్/వెనుక లైట్ | | 12V 21/5W | P21/5W |
| రివర్సింగ్ లైట్ | | 12V 21W | P21W |
| లైసెన్స్ ప్లేట్ లైట్ | | 12V 5W | W5W |
| ఇంటీరియర్ లైట్ | | 12V 5W | C5W |

| అంశం: చక్రాలు మరియు టైర్లు | |
|---|---|
| టైరు పరిమాణం, ముందు, వెనుక మరియు అదనపు | 155R13 LT 8PR 89/88S* |
| | 155R13 LT 8PR 90/89Q* |
| రిమ్ పరిమాణం | 13X4J |
| టైరు వత్తిడులు | నిర్దేశించబడిన టైర్ వత్తిడి కోసం, డ్రైవర్ యొక్క డోర్లాక్ దగ్గర ఉన్న టైర్ సమాచార లేబుల్ని చూడండి. |

* మీరు నిర్దేశించబడిన లోడ్ ఇండెక్స్ రేట్ మరియు స్పీడ్ సింబల్ ఉన్న టైరును సిద్ధం చేయలేకపోతే, ఎక్కువ లోడ్ ఇండెక్స్ రేట్ మరియు స్పీడ్ సింబల్ ఉన్న టైరును సిద్ధం చేసుకోండి.


<table>
<tr><th colspan="5">అంశం: సిఫారసు చేయబడిన ఇంధనం లూబ్రికెంట్లు మరియు సామర్థ్యాలు (సుమారుగా)</th></tr>
<tr><td rowspan="4">ఇంధనం<br>ఇంధనం ఇంధనం</td><td colspan="2">పెట్రోల్</td><td rowspan="4">“ఇంధనం సిఫారసు” విభాగాన్ని చూడండి.</td><td>30 లీ.#</td></tr>
<tr><td rowspan="2">రెండు ఇంధనాల తో పనిచేసేది</td><td>పట్రోల్</td><td>5 లీ.#</td></tr>
<tr><td>సి.ఎన్.జి .</td><td>35 లీ. × 2 టాంకులు#</td></tr>
<tr><td colspan="2">డీజిల్</td><td>30 లీ.#</td></tr>
<tr><td rowspan="3">ఇంజన్ ఆయిల్ ఇంజన్<br>ఆయిల్</td><td colspan="2">పట్రోల్</td><td rowspan="2">ఎస్.జి+, ఎస్.హెచ్, ఎస్.జె., ఎస్.ఎల్., ఎస్.ఎం., లేదా ఎస్.ఎన్. స్నిగ్ధత: SAE 5W-30</td><td rowspan="2">5.2 లీ. (ఆయిల్ ఫిల్టర్తో మార్చండి)</td></tr>
<tr><td colspan="2">౦ండు ఇంధనాలతో పనిచేసేది</td></tr>
<tr><td colspan="2">డీజిల్</td><td>సింథటిక్ ఆయిల్, నాణ్యత: ఎ.సి.ఇ.ఎ. ఎ5/బి5 స్నిగ్ధత: SAE 5W-30</td><td>3.4 లీ. (ఆయిల్ ఫిల్టర్తో మార్చండి)</td></tr>
<tr><td colspan="3">ఇంజన్ కూలెంట్</td><td>“తనిఖీ మరియు నిర్వహణ” విభాగాన్ని చూడండి.</td><td>3.5 లీ. (రిజర్వ్టాంక్తో సహా)</td></tr>
<tr><td rowspan="2">సాధారణంగా గేర్లు మార్చే ఆయిల్</td><td colspan="2">పెట్రోల్</td><td rowspan="2">“ఎం.జి.జి.ఒ. 75W-80”</td><td>1.4 లీ.</td></tr>
<tr><td colspan="2">డీజిల్</td><td>1.3 లీ..</td></tr>
<tr><td colspan="3">రియర్ డిఫరెన్షియల్ ఆయిల్</td><td>“టోటల్ ఫినాఎల్ఫ్ ట్రాన్సెల్ఫ్ ఎల్.ఎల్. 85W-140”</td><td>1.6 లీ.</td></tr>
<tr><td colspan="3">బ్రేక్ ఫ్లూయిడ్</td><td>మారుతి అసలైన బ్రేక్ ఫ్లూయిడ్ (ఎం.జి.బి.ఎఫ్.) లేదా డి.ఒ.టి. 3</td><td>“తనిఖీ మరియు నిర్వహణ” విభాగంలోని సూచనల మేరకు తగిన ఆయిల్ స్థాయి వరకు నింపండి.</td></tr>
</table>

# మీరు నింపదగినదిగా సిఫారసు చేయబడిన ఇంధనపు పరిమాణం కన్నా ఇంధనపు ట్యాంకు పరిమాణం కొంచెం పెద్దదిగా ఉంటుంది. ఈ అదనపు ఘనపరిమాణం సురక్షత మరియు శాస్త్రీయ కారణాలరీత్యా ఏర్పాటు చేయబడింది.

# చాడీని నిర్మించటానికి సూచనలు (ఛాసిస్ రకానికి)

కాబ్ - ఛాసిస్ వాహనంపై బాడీని ఈ క్రింద ఇవ్వబడిన సిఫార్సులు మరియు హద్దులకు లోబడి నిర్మించాలి:

(a) **కొలతలు** : తయారీదారుచే సరఫరా చేయబడ్డిన కాబ్ ఛాసిస్సు వాహనంపై నిర్మించే సామానులనుంచే బాడీ / విభాగం ఈ క్రింది పటంలో పేర్కొనబడిన విధంగా కనిష్ట మరియు గరిష్ట పరిమాణాల మధ్య రూపొందించుకోవాలి.





77PM12003

(b) **బరువు మరియు దాని పంపిణీ** సామానులనుంచే బాడీ / విభాగాన్ని నిర్మించేటప్పుడు గరిష్టంగా వాహనం యొక్క మొత్తం కెర్బ్ బరువు 860 కి.గ్రాలు మరియు గరిష్టంగా వాహనం యొక్క మొత్తం బరువు 930 కి.గ్రాలు ఉండేటట్లు చూడాలి. ముందు యాక్సిల్ మరియు వెనుక యాక్సిల్ల కెర్బ్ బరువుల నిష్పత్తి 1.389 కన్నా మించకూడదు
బాడీ తయారీదారు సి.ఎం.వి.ఆర్. 122వ నియమం ప్రకారం, ఖాళీ బాడీ బరువు మరియు మోయగల బరువులను పేర్కొన్న బాడీ తయారీదారుని ప్లేటుని ఏర్పాటుచేయాలి

(c) **బాడీ బయటవైపు** ఏదైనా ఇతర వాహనం గుద్దుకున్న సందర్భంలో బాడీ గుద్దుకున్న లేదా రుద్దుకున్న వ్యక్తికి గాయాలు తగిలే అవకాశాన్ని లేదా గాయాల తీవ్రతని పెంచటానికి కారణమయ్యే పదునైన అంచులు లేదా పదునుగా పొడుచుకొచ్చినట్టుండే భాగాలు సామానులనుంచే బాడీ / విభాగం బయటివైపు లేకుండా నిర్మించాలి. ఇది వాహనం కదిలేటప్పుడు లేదా ఆగినప్పుడు కూడా వర్తిస్తుంది. బయటి అంచులు మరియు పొడుచుకొచ్చినట్టుండే భాగాలు కనీసం 2.5 మి.మీ.ల వ్యాసార్థంతో కూడిన వంపును కలిగిఉండాలని సిఫారసుచేయబడింది. బాడీ సి.ఎం.వి.ఆర్.ని యమం 124 (1) - 11 క్రింద నిర్దిష్టంగా నిర్వచించబడిన ప్రమాణాలమేరకు ఉండాలి.

(d) **లైటింగ్ మరియు సిగ్నలింగ్ పరికరాలు**: కాబ్ ఛాసిస్ దానితోపాటు బిగించబడి ఇవ్వబడిన హెడ్లైట్ మరియు తాత్కాలిక వెనుక కాంబినేషన్ లైట్లు ఇంకా రిజిస్ట్రేషన్ ప్లేట్ లైట్లతో సరఫరా చేయబడుతుంది. హెడ్లైట్ అసెంబ్లీ స్థానంలో ఎటువంటి మార్పులు చేయకూడదు. దిగువ కాంబినేషన్ లైట్లు పేర్కొన్న సిఫారసు చేసిన స్థానం ప్రకారం వెనుక కలయిక దీపాలు, రిజిస్ట్రేషన్ ప్లేట్ లాంప్స్ మరియు పార్కింగ్ సెన్సార్లు (గ్లోవ్ బాక్స్‌లో వాహనంతో పాటు అందించబడతాయి) లోడ్ బాడీ / అప్లికేషన్‌లో అమర్చబడతాయి.




77PM12004

(e) :ఛాసిస్ వాహనంపై బాడీని ఈ క్రింద ఇవ్వబడిన సిఫార్సులు మరియు హద్దులకు లోబడి నిర్మించాలి:.

(f) తయారీదారుచే సరఫరా చేయబడిన కాబ్ ఛాసిస్ని వాహనంపై నిర్మించే సామానులనుంచే బాడీ/విభాగం ఈ క్రింది పటంలో పేర్కొనబడిన విధంగా కనిష్ట మరియు గరిష్ట పరిమాణాల మధ్య రూపొందించుకోవాలి○.


(g) సామానులనుంచే బాడీ / విభాగాన్ని నిర్మించేటప్పుడు గరిష్టంగా వాహనం యొక్క మొత్తం కెర్బ్ బరువు 860కి.గ్రాలు మరియు గరిష్టంగా వాహనం యొక్క మొత్తం బరువు 930 కి.గ్రాలు ఉండేటట్లు చూడాలి. ముందు యాక్సిల్ మరియు వెనుక యాక్సిల్ల కెర్బ్ బరువుల నిష్పత్తి 1.389 కన్నా మించకూడదు

**డిస్‌క్లేమర్** : ఏదైనా ఇతర వాహనం గుద్దుకున్న సందర్భంలో బాడీ గుద్దుకున్న లేదా రుద్దుకున్న వ్యక్తికి గాయాలు తగిలే అవకాశాన్ని లేదా గాయాల తీవ్రతని పెంచటానికి కారణమయ్యే పదునైన అంచులు లైదా పదునుగా పొడుచుకొచ్చినట్టుండే భాగాలు సామానులనుంచే బాడీ / విభాగం బయటివైపు లేకుండా నిర్మించాలి. ఇది వాహనం కదిలేటప్పుడు లేదా ఆగినప్పుడు కూడా వర్తిస్తుంది. బయటి అంచులు మరియు .

| ⚠ జాగ్రత్త |
|---|
| **డెక్ /బాడీని నిర్మించకుండా మీ సూపర్ క్యారీ వాహనం ఉంచకండి.** |

**(లైటింగ్ మరియు సిగ్నలింగ్ పరికరాలు)**
కాబ్ ఛాసిస్ దానితోపాటు బిగించబడి ఇవ్వబడిన హెడ్లైట్ మరియు తాత్కాలిక వెనుక కాంబినేషన్ లైట్లు ఇంకా రిజిస్ట్రేషన్ ప్లేట్ లైట్లతో సరఫరా చేయబడుతుంది. హెడ్లైట్ అసెంబ్లీ స్థానంలో ఎటువంటి మార్పులు చేయకూడదు. వెనుక కాంబినేషన్ లైట్లు మరియు రిజిస్ట్రేషన్ ప్లేట్ లైట్లను సామానులనుంచే బాడీ / విభాగంపై క్రింద పటంలో పేర్కొనబడిన విధంగా నిర్దేశించబడిన స్థానంలో (ఎత్తు మరియు వెడల్పు) బిగించాలి

(a) **రిఫ్లెక్టివ్ టేప్** :బాడీ తయారీదారు ఒక ఎట్టిని రిఫ్లెక్టివ్ టేపును (20 మి.మీ. కన్నా తక్కువ వెడల్పు ఉండకూడదు) వాహనం వెనుకవైపున బాడీ వెడల్పు వెంబడి అతికించాలి మరియు ఇది సి.ఎం.వి.ఆర్. నియమం నెం.104 నిర్దేశితాల ప్రకారం ఉండాలి..





77PM12001

(b) **బరువు మరియు** సామానులనుంచే బాడీ / విభాగాన్ని నిర్మించేటప్పుడు గరిష్టంగా వాహనం యొక్క మొత్తం కెర్బ్ బరువు 860 కి.గ్రాలు మరియు గరిష్టంగా వాహనం యొక్క మొత్తం బరువు 930 కి.గ్రాలు ఉండేటట్లు చూడాలి. ముందు యాక్సిల్ మరియు వెనుక యాక్సిల్ల కెర్బ్ బరువుల నిష్పత్తి 1.389 కన్నా మించకూడదు బాడీ తయారీదారు సి.ఎం.వి.ఆర్. 122వ నియమం ప్రకారం, ఖాళీ బాడీ బరువు మరియు మోయగల బరువులను పేర్కొన్న బాడీ తయారీదారుని ప్లేటుని ఏర్పాటుచేయాలి

(c) **బాడీ బయటవైపు** ఏదైనా ఇతర వాహనం గుద్దుకున్న సందర్భంలో బాడీ గుద్దుకున్న లేదా రుద్దుకున్న వ్యక్తికి గాయాలు తగిలే అవకాశాన్ని లేదా గాయాల తీవ్రతని పెంచటానికి కారణమయ్యే పదునైన అంచులు లేదా పదునుగా పొడుచుకొచ్చినట్టుండే భాగాలు సామానులనుంచే బాడీ / విభాగం బయటివైపు లేకుండా నిర్మించాలి. ఇది వాహనం కదిలేటప్పుడు లేదా ఆగినప్పుడు కూడా వర్తిస్తుంది. బయటి అంచులు మరియు పొడుచుకొచ్చినట్టుండే భాగాలు కనీసం 2.5 మి.మీ.ల వ్యాసార్థంతో కూడిన వంపును కలిగిఉండాలని సిఫారసుచేయబడింది. బాడీ సి.ఎం.వి.ఆర్.ని యమం 124 (1) - 11 క్రింద నిర్దిష్టంగా నిర్వచించబడిన ప్రమాణాలమేరకు ఉండాలి.

(d) **లైటింగ్ మరియు సిగ్నలింగ్ పరికరాలు** కాట్ ఛాసిస్ దానితోపాటు బిగించబడి ఇవ్వబడ్డిన హెడ్లైట్ మరియు తాత్కాలిక వెనుక కాంబినేషన్ లైట్లు ఇంకా రిజిస్ట్రేషన్ ప్లేట్ లైట్లతో సరఫరా చేయబడుతుంది. హెడ్లైట్ అసెంబ్లీ స్థానంలో ఏటువంటి మార్పులు చేయకూడదు. వెనుక కాంబినేషన్ లైట్లు మరియు రిజిస్ట్రేషన్ ప్లేట్ లైట్లను స్థామానులనుంచే బాడీ / విభాగంపై క్రింద పటంలో పేర్కొనబడిన విధంగా నిర్దేశించబడిన స్థానంలో (ఎత్తు మరియు వెడల్పు) బిగించాలి

ఉదాహరణ




77PM12002

(e) బాడీ తయారీదారు బాడీని తయారు చేసేటప్పుడు ఎలక్ట్రికల్ వైరింగ్, ఎలక్ట్రికల్ పరికరాలు, బ్రేక్ అనుసంధానాలు, బ్రేక్ పైపులు, ఇంధనం అనుసంధానాలు, విసర్జిత వ్యవస్థ మరియు ఛాసిస్ భాగాలను మార్చకూడదు.

(f) **ఫాం 22ఏ భాగం II**:సి.ఎం.వి.ఆర్. నియమం 47 నిర్దేశాల ప్రకారం బాడీ తయారీదారు ఫాం 22ఏ భాగం IIని అందచేయాలి.

(g) బాడీ తయారీదారు బాడీని తయారు చేసేటప్పుడు ఎలక్ట్రికల్ వైరింగ్, ఎలక్ట్రికల్ పరికరాలు, బ్రేక్ అనుసంధానాలు, బ్రేక్ పైపులు, ఇంధనం అనుసంధానాలు, విసర్జిత వ్యవస్థ మరియు ఛాసిస్ భాగాలను మార్చకూడదు

**వివరణ**:బాడీ/ విభాగాన్ని రూపొందించేటప్పుడు, వాహన తయారీదారుల సిఫార్సులు మరియు చెల్లుబాటయ్యే నిర్దేశాలకు విరుద్ధంగా ఉండి వర్తించే చట్టాల అతిక్రమణకు వాహన తయారీదారులు బాధ్యత వహించరు

| ⚠ **జాగ్రత్త** |
| --- |
| **డెక్/బాడీని నిర్మించకుండా మీ సూపర్ క్యారీ వాహనం ఉంచకండి** |